ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

5-8-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 186 పేజీలు : 10+4 వెల : 6.50


జ్ఞానవాపి మసీదు సర్వేకు సుప్రీంకోర్టు ఆదేశం 5లో

'సుప్రీం' స్టే ఉత్తర్వులతో రాహుల్ సభలోకి వస్తారా?



## రాహుల్‌కు 'సుప్రీం'లో ఊరట

### పరువు నష్టం కేసులో ట్రయల్‌కోర్టు విధించిన శిక్షపై స్టే

**న్యూఢిల్లీ, ఆగస్టు 4:** 'మోడీ ఇంటి పేరు' కేసులో శిక్షపడిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి సుప్రీం కోర్టులో ఊరట లభించింది. ఈ కేసులో ఆయనకు పడిన రెండేళ్ల శిక్షపై సర్వోన్నత న్యాయస్థానం స్టే విధించింది. ఈ మేరకు మధ్యం తర ఉత్తర్వులు జారీచేసింది. ఈ కేసులో గరిష్ట శిక్ష విధించేందుకు ట్రయల్ జడ్జి ఎటువంటి కారణం చెప్పలేదు. ఈ క్రమంలో దోషిగానిర్ధారించే తీర్పును నిలిపివేయాలి. ఈ తరహా వ్యాఖ్యలు మంచివి కావన్న విషయంలో సందేహమేలేదు. ప్రజాజీవి తంలో ఉన్న వ్యక్తి బహిరంగ ప్రసంగాలు చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని అందరూ ఆశిస్తారు' అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఈ కేసులో తాను నిర్దోషినని, తనకువిధించిన రెండేళ్ల శిక్షపై స్టే విధించా >>2

## ఐటిలో మేటి తెలంగాణ



### దేశంలోని ఐటి ఉద్యోగాలలో 44% తెలంగాణవే

### 27 యేళ్ల అభివృద్ధి ఒక్క సంవత్సరంలో చేసి చూపించాం

### అసెంబ్లీలో మంత్రి కెటిఆర్

**హైదరాబాద్, ఆగస్టు 4 ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఐటి ఎగుమతులు భారీగా పెరుగుతున్నాయని 2022-23 సంవత్సరంలో 31.4శాతం పెరిగాయని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఆరులక్షలకు పైగా ఉద్యోగాలు వచ్చాయని ఐటి శాఖ మంత్రి కె.తారకరామారావు వివరించారు. శుక్రవారం శాసనసభలో ప్రశ్నోత్తరాల సందర్భంగా సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానం ఇచ్చారు. తెలంగాణలో స్టేబుల్ గవర్నమెంట్, ఏబుల్ లీడర్ షిప్ వల్లే ఇంత ఐటి అభివృద్ధి సాధ్యమైందన్నారు. హైదరాబాద్‌లో ఐటిని మేమే అభివృద్ధి చేశామని కొంత మంది చెప్పుకుంటున్నారని, కానీ మేము అలా చెప్పుకోవడం లేదన్నారు. నగరానికి 1987లో మొట్టమొదటి ఐటి పరిశ్రమ వచ్చిందన్నారు. బేగంపేటలో ఇంటర్ గ్రాఫ్ సంస్థ మొదటి ఐటి భవనం అన్నారు. అప్పటి నుంచి 2014 సంవత్సరం వరకు 27 సంవత్సరాలలో ఐటి ఎగుమతులు రూ.56వేల కోట్ల రూపాయలు ఉన్నాయని, కానీ గత యేడాది ఐటి రంగంలో రూ.57,707కోట్ల రూపాయల ఎగుమతులు సాధించామన్నారు. 27 సంవత్సరాలలో జరిగింది, ఈ రోజు ఒక్క సంవత్సరంలో కెసిఆర్ నాయకత్వంలో చేసి చూపించామన్నారు. దక్షత, సమర్థత కలిగిన ప్రభుత్వాలు ఉంటే ఇలాంటి ఫలితాలు వస్తాయన్నారు. దేశంలో ఉన్న ఐటి పురోగతితో >>2



## టైం పడుతుంది.. న్యాయ సలహా కావాలి

### ఆర్టీసి బిల్లును పెండింగ్‌లో ఉంచిన గవర్నర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు4:** తెలంగాణ ఆర్టీసి ఉద్యోగుల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర మంత్రివర్గం ఇటీవల తీసుకొచ్చిన ఆర్టీసి బిల్లును రాజ్‌భవన్ పెండింగ్‌లోనే ఉంచింది. బిల్లు పరిశీలనకు మరికొంత >>2

## అసెంబ్లీని కుదిపేసిన వరద నష్టం

### సభలో పరిహారం ప్రకటించాలని విపక్షాల పట్టు

### శ్రీధర్‌బాబు ప్రసంగిస్తుండగా మంత్రుల ఎదురుదాడి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు4:** ఆకస్మిక వర్షాలు,వరదలు రాష్ట్రాన్ని ముంచెత్తిన అంశంపై తెలంగాణ శాసనసభను కుదిపేసింది. వర్షాలు,వరదలపై ప్రభుత్వ చర్యలపై అసెంబ్లీలో స్వల్పకాలిక చర్చ వాడీవేడిగా సాగింది. తొలుత చర్చను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి ప్రారంభించారు. విపత్తుతో అల్లాడిపోతున్న భూపాలపల్లి జిల్లాను ఆదుకోవాలని కోరారు. జంపన్నవాగు ఉధృతికి వేలాది మంది నిరాశ్రయులయ్యారని ములుగు ఎమ్మెల్యే సీతక్క ప్రస్తావించారు. వరద బాధితులకు తక్షణ సాయంగా ఏం ఇస్తారనే శాసనసభలో >>2









శుక్రవారం న్యూఢిల్లీలో ప్రధాని మోదీతో భేటీ అయిన ఎంపి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

# రాహుల్‌కు 'సుప్రీం'లో ఊరట

≫ లని రాహుల్ గాంధీ, సుప్రీంకోర్టును ఆశ్రయించిన విషయం విదితమే. ఇప్పటికే ఈ మేరకు అఫిడవిట్ దాఖలు చేశారు. ఈక్రమంలోనే జస్టిస్ బిఆర్ గవాయ్, జస్టిస్ పిఎస్ నరసింహా, జస్టిస్ సంజయ్ కుమార్‌లతో కూడిన ధర్మాసనం శుక్రవారం ఈ కేసు విచారణ చేపట్టింది. రాహుల్ తరఫు సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపిస్తూ, పరువు నష్టం దావా వేసిన గుజరాత్‌కు చెందిన బిజెపి ఎమ్మెల్యే పూర్ణేశ్ మోదీ అసలు ఇంటిపేరు 'మోదీ' కాదని ఆయన ఆ ఇంటిపేరును తర్వాత పెట్టుకున్నారని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. రాహుల్ గాంధీ నేరస్థుడు కాదని, బిజెపి కార్యకర్తలు గతంలోనూ ఆయనపై అనేక కేసులు వేసినప్పటికీ, ఏ కేసు లోనూ శిక్షపడలేదని సింఘ్వీ వాదించారు. పార్లమెంటుకు హాజరయ్యేందుకు, ఎన్నికల్లో పోటీ చేసేందుకుగాను రాహుల్ గాంధీ నిర్దోషిగా విడుదలయ్యేందుకు ఇదే చివరి అవకాశమని తెలిపారు. ఇదిలా ఉండగా, కర్ణాటకలో జరిగిన ఓ ఎన్నికల సభలో 'మోదీ ఇంటిపేరు'పై రాహుల్ గాంధీ వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన విషయం విదితమే. దీనిపై పూర్ణేశ్ మోదీ పరువు నష్టం దావా వేశారు. దీంతో సూరత్ కోర్టు రాహుల్‌కు రెండేళ్ల శిక్ష విధించింది. ఫలితంగా ప్రజా ప్రాతినిధ్య చట్టం కింద ఆయనపై అనర్హత వేటు పడింది. దీంతో ఆయన లోక్‌సభ సభ్యత్వాన్ని కోల్పోయారు. ఈ క్రమంలోనే శిక్షపై స్టే విధించాలని కోరుతూ వేసిన పిటిషన్‌ను గుజరాత్ హైకోర్టు కొట్టేయగా, దీన్ని సవాలు చేస్తూ రాహుల్ గాంధీ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ క్రమంలోనే విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు ఆయనకు పడిన రెండేళ్ల శిక్షపై తాజాగా స్టే విధించింది. కాగా అభిషేక్ సింఘ్వీ తన వాదనను వినిపిస్తూ పూర్ణేష్‌మోదీ అసలుపేరు మోదీకాదని, ఆయన మోధ్ వానికా సమాజ్‌కు చెందిన వ్యక్తి అని సింఘ్వీ వాదించారు. రాహుల్ తన ప్రసంగంలో ఏ ఒక్కరిపేరును కూడా స్పష్టంగా ఉదహరించలేదని వాదించారు. 13కోట్లమందిప్రజలు ఉన్నారని, ఈ సమాజానికి చెందినవారికి లేని ఇబ్బంది కేవలం బిజెపి నాయకులు కార్యకర్తలకే వచ్చిందని ఇది ఆశ్చర్యకరమని సింఘ్వీ వాదించారు. 13కేసులు వేసారని ఏ ఒక్కకేసులోకూడా శిక్షలు పడలేదని, వీటన్నిటినీ నేరపూరిత రాజకీయాలకింద వస్తాయని నేరపూరిత సంఘటనలని ఎలా పరిగణిస్తామని అన్నారు. బిజెపి కార్యకర్తలే కేసులు నమోదుచేసారని సింఘ్వీ స్పందించారు. ఒక సొసైటీకి వ్యతిరేకంగా కానీ, రేప్, హత్య, కిడ్నాప్ కూడా కిందకు రాదని, వీటిలోకూడా రెండేళ్ల గరిష్ట శిక్ష ఉంటుందని, ఇపుడు ఈకేసులో రెండేళ్ల జైలు శిక్ష సరియైన నిర్ణయం కాదని వాదించారు. దీనిపై కాంగ్రెస్ శ్రేణుల్లో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. నిజం ఎప్పటికైనా గెలుస్తుందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జునఖర్గే, ఎఐసిసి ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రాలు వ్యాఖ్యానించారు. ఇదిలా ఉంటే అనర్హతవేటు ఇపుడు ఉండదని, సోమవారం నుంచి రాహుల్‌గాంధీ లోక్‌సభకు వచ్చే అవకాశం ఉందని కాంగ్రెస్ శ్రేణులు సంబరాల్లో మునిగిపోయాయి. శిక్షపడిన మరుసటిరోజే రాహుల్‌గాంధీపై అనర్హతవేటు వేసి హటాత్తుగా ఆయనకు అధికారిక నివాసంగా కేటాయించిన బంగ్లాను కూడా ఖాళీచేయించారు. దీనిపై ప్రజల్లోకూడా రాహుల్‌పట్ల అంతులేని సానుభూతి వ్యక్తం అయింది. న్యాయమూర్తులు తమ తీర్పులో ఒక్కరోజు తక్కువ ఉన్నా రాహుల్‌పై అనర్హత వేటు వర్తించదని స్పష్టంచేసారు.

# ఐటిలో మేటి తెలంగాణ

≫ పోలిస్తే మన ఐటి పురోగతి నాలుగు రెట్లు ఉందన్నారు. ఐటి అభివృద్ధిలో బెంగుళూరును వెనక్కి నెట్టి హైదరాబాద్ నంబర్ వన్‌గా ఉంద న్నారు. 2022-23లో ఐటి ఎగుమతులు 31.4 శాతం పెరిగాయన్నారు. ప్రముఖ ఐటి కంపెనీలు హైదరాబాద్‌కు వచ్చాయన్నారు. కొత్త రాష్ట్రం వచ్చిన ఆరు లక్షల ఉద్యోగాలు ఇవ్వడంతో పాటు ద్వితీయ శ్రేణి ప్రాంతాలకు విస్తరిస్తున్నామన్నారు. ఇప్పటికే చాలానగరాల్లో ఐటి కంపెనీలు ప్రారంభం అయ్యాయన్నారు. దేశంలో మొత్తం సృష్టించిన జాబ్స్‌లో 44శాతం తెలంగాణదే అన్నారు. గత యేడాది 33శాతం మనదే ఉందన్నారు. ప్రతి ముగ్గురిలో ఒకరు తెలంగాణలో ఉన్నారన్నారు. అయితే ఈ లెక్కలు తాను చెప్తున్నవి కాదని, ఎస్‌టిపిఐ, నాస్‌కాం చెప్పినవన్నారు. కేంద్ర ప్రభుత్వ రికార్డుల ప్రకారమే తాను మాట్లాడుతున్నా నన్నారు. రాష్ట్రంలో భూముల రేట్లు భారీగా పెరుగుతున్నాయని, ఎకర ధర రూ.100కోట్లు పలికిందన్నారు. ఊరికే డైలాగులు కొడితేనో, బయట ధర్నాలు చేస్తేనో రావన్నారు. రాష్ట్రంలో అద్భుతమైన ప్రగతిని సాధిస్తున్నామన్నారు. దక్షత, దమ్మున్న ముఖ్యమంత్రి ఐది సాధ్యమైందన్నారు. తెలంగాణకు కెసిఆర్ శ్రీరామరక్ష అన్నారు. గురుగ్రామ్ గొప్ప ఐటి సెంటర్ అక్కడున్న వారు నాశనం చేశారన్నారు. అక్కడ పరిశీలించిన మతం పేరు మీద పంచాయితీ పెట్టి గబ్బులేపి అక్కడున్న వారిని పారిపోయే విధంగా దరిద్రపు కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. మణిపూర్‌లో మతాల పేరుతో మంటలు రేపుతున్నారన్నారు. ద్వితీయ శ్రేణి నగరాలకు ఐటిని విస్తరిస్తున్నామని వివరించారు. ఇప్పటికే చాలా ప్రాంతాలలో ఐటి టవర్లను ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఐటీవల పలు ప్రాంతాలలో పర్యటించినప్పుడు చిన్నచిన్న ప్రాంతాలు, ఇంజనీరింగ్ కళాశాలలు లేని ప్రాంతా లలో కూడా ఐటి పరిశ్రమలు ఉన్నాయని, ఇది తనను ఆశ్చర్యానికి గురిచేసిందన్నారు. పట్టణాలు, నగరాలు ఎదగాలంటే పరిశ్రమలను ఆకర్షించాలని, ప్రతి చోట అంతర్జాతీయ ప్రమాణాలను తట్టుకుని ఉండాలన్నారు. హైదరాబాద్ నగర అభివృద్ధి ప్రముఖ నటుడు రజినీకాంత్‌లాంటి వ్యక్తి పొడిగినా ఇక్కడ ఉన్న వాళ్లకు అర్థం కావడం లేదన్నారు. తాను న్యూయార్క్‌లో ఉన్నానా? హైదరాబాద్‌లో ఉన్నానా అన్నారని, సూపర్‌స్టార్ రజనీకాంత్‌కు అభివృద్ధి కనిపిస్తుంది. కొంతమందికి కనిపించడం లేదన్నారు. కొంతమంది కళ్లు తెరవడం లేదని, వాళ్ల కంటివెలుగులో చూపించుకోవాలన్నారు. ఇది ఒక మంచి కార్యక్రమం అన్నారు. ప్రభుత్వం చేపడు తున్న ఈ కార్యక్రమంలో భాగం కావాలన్నారు. పాతబస్తీకి సంబంధించి అక్బరుద్దీన్ ఒవైసీ అడిగిన ప్రశ్నపై మాట్లాడుతూ మలక్‌పేటలో ఐటీ టవర్‌కు సంబంధించిన నిర్మాణం చేపడుతున్నట్లు, దీనికి సంబంధించిన కంపెనీలతో సంప్రదింపులు జరుపుతు న్నామన్నారు. అదేవిధంగా ఈటల రాజేందర్‌పై సెటైర్ వేశారు. రాజేందర్ మంత్రిగా ఉన్నప్పుడు హుజూరాబాద్‌లో ఐటి కంపెనీ ఉండేదని, ఇప్పుడు ఉందో లేదో తెలియదంటున్నారు. దీనిపై ఈటల సమాధానం చెప్పారు. నువ్వు బిజెపిలోకి వెళ్లావు, ఐటి కంపెనీ మూత పడిందని సెటైర్ వేశారు. అన్ని ప్రాంతాలకు ఐటి రంగాన్ని విస్తరిస్తామని, దీనికి ఎమ్మెల్యేలు సహకరించాలన్నారు.

## నేటి సాయంత్రం అంతరిక్షంలో అద్భుతం

### జాబిలి కక్ష్యలోకి ప్రవేశించనున్న చంద్రయాన్-3

**శ్రీహరికోట (తడ), ఆగస్టు 4 ప్రభాతవార్త:** జాబిలిపై పరిశోధనలకు ఇస్రో చేపట్టిన చంద్రయాన్-3 శనివారం రాత్రి 7 గంటలకు అద్భుతాన్ని సృష్టించనుంది. జాబిలి కక్ష్యలో మన చంద్రయాన్-3 ప్రవేశించనుంది. ఇప్పటికే భూమి నుంచి చంద్రుని వైపు మూడింట రెండు వంతుల ప్రయాణం పూర్తి చేసుకున్న చంద్రయాన్ చంద్ర కక్ష్యలో ప్రవేశించి ఐదు సార్లు చంద్రుని చుట్టనుంది. అనంతరం ఈ నెల 23న జాబిల్లిపై చంద్రయాన్-3లోని ల్యాండర్, రోవర్‌లు సాఫ్ట్ ల్యాండింగ్ అవుతాయి. చంద్రుని దక్షిణ ధ్రువంపై మన పరికరాలు క్షేమంగా దిగితే ఇస్రో సరికొత్త చరిత్ర సృష్టించినట్లవుతుంది. బెంగళూరు సమీపంలోని ఇస్ట్రాక్ కేంద్రం నుంచి చంద్రయాన్‌ని క్రమేణా నడిపిస్తున్నారు. ఇప్పటికే ట్రాన్స్‌లూనార్ కక్ష్యలోకి విజయవంతంగా చంద్రయాన్-3 ప్రవేశించింది. జూలై 14న శ్రీహరికోట నుంచి ప్రయోగించిన చంద్రయాన్-3 ఆగస్టు 1న ట్రాన్స్‌లూనార్ కక్ష్యలోకి చేరింది. ఇప్పుడు లూనార్ ఆర్బిట్ ఇంజక్షన్ (ఎల్‌ఓఐ) ఆగస్టు 5న రాత్రి 7 గంటలకు జరుగుతుందని ఇస్రో అధికారికంగా ప్రకటించింది. ఆ సమయం కోసం ప్రపంచ శాస్త్రవేత్తలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.



శుక్రవారం బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బాధ్యతలు చేపట్టిన అనంతరం హైదరాబాద్‌కు తిరిగివచ్చిన బండి సంజయ్

## బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బాధ్యతలు స్వీకరించిన బండి సంజయ్

**హైదరాబాద్, ఆగస్టు 4 ప్రభాతవార్త:** బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శిగా బండి సంజయ్‌కుమార్ బాధ్యతలు స్వీకరించారు. శుక్రవారం ఉదయం ఢిల్లీలో బిజెపి జాతీయ ప్రధాన కార్యాలయంలో తనకు కేటాయించిన చాంబర్‌లో బండి సంజయ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జాతీయ ప్రధానకార్యదర్శిగా బాధ్య తలు నిర్వహించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ తనను నమ్మి జాతీయ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించిన ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేంద్ర మంత్రి అమిత్ షా, జెపి నడ్డాలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో ఏ పని అప్పగించినా బాధ్యతాయుతంగా పనిచేస్తానన్నారు. తెలంగాణలో రామ రాజ్యం, మోదీ రాజ్యం ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు.

## శాసనసభలో కాంగ్రెస్ వాకౌట్

**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** కుండపోత వర్షాలు, వరదలతో నష్టపోయిన వారిని ఆదుకో వడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని నిరసిస్తూ కాంగ్రెస్ సభ్యులు అసెంబ్లీ నుండి వాకౌట్ చేశారు. వరద నష్టాలపై అసెంబ్లీలో శుక్రవారం జరిగిన స్వల్పకాలిక చర్చ జరిగింది. పలువురు సభ్యులు దీనిపై మాట్లాడారు. వీటిపై ప్రభుత్వం తరఫున శాసనసభా వ్యవహారాల మంత్రి ప్రశాంత్‌రెడ్డి సమాధానం చెప్పారు. అయితే ఈ సమాధానం తమకు సంతృప్తి కలిగించ లేదని కాంగ్రెస్ పక్ష నేత భట్టి విక్రమార్క అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రజల జీవితాలను అతలాకుతలం చేశాయని చెప్పారు. ప్రకృతి వైపరీత్యాలతో పాటు, రాష్ట్ర ప్రభుత్వ తప్పిదాలు కూడా ఉండడంతో భారీగా నష్టం సంభవించిందని తెలిపారు. మృతులకు పరిహారం, దెబ్బతిన్న పంటలకు నష్టాన్ని ఇచ్చి బాధితులను ఆదుకోవడంలో విఫలం చెందన్నారు. దీనికి నిరసనగా తమ పార్టీ సభ్యులు వాకౌట్ చేస్తున్నట్లు ప్రకటించి సభ నుండి బయటకు వెళ్లిపోయారు.

## న్యాయ సలహా కావాలి

≫సమయం అవసరమని రాజ్‌భవన్ వర్గాలు తెలి పాయి. ఆర్టీసి బిల్లుపై న్యాయ సలహా తీసుకోవా ల్సిన అవసరం ఉందని రాజ్‌భవన్ పేర్కొంది. ఆర్టీసి ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా మారుస్తూ ప్రభుత్వం తీసుకొచ్చిన బిల్లును ప్రవేశ పెట్టేందుకు గవర్నర్ ఇంకా అనుమతి ఇవ్వని వక్షంలో రాజ్‌భవన్ వివరణ ఇచ్చింది. ఈ మేరకు గవర్నర్ ప్రెస్ సెక్రటరీ ఒక ప్రకటన విడుదల చేశారు. అసెంబ్లీ సమావేశాలు మూడో తేదీనుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో రెండో తేదీ మధ్యాహ్నం మూడున్నర గంటలకు రాజ్‌భవన్‌కు బిల్లు చేరిందని పేర్కొన్నారు. ఆర్టీసీ బిల్లును పరిశీలించి నిర్ణయం తీసుకునేందుకు మరికొంత సమయం పడు తుందని, న్యాయసలహా తీసుకోవాల్సిన అవసరం ఉందని రాజ్‌భవన్ స్పష్టం చేసింది. ఆర్టీసి కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తూ తీసుకొచ్చిన బిల్లు ఆర్థిక బిల్లు కావడంతో గవర్నర్ వద్దకు పంపించారు.

## తెలంగాణలో వైట్‌కోట్ రివల్యూషన్

### ధాన్యం.. డాక్టర్ ఉత్పాదనలో తెలంగాణ నంబర్ 1: మంత్రి హరీష్

**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు నాయకత్వంలో వైట్‌కోట్ రివల్యూషన్ మొదలైందని ప్రస్తుత విద్యాసంవత్సరంలో దేశం మొత్తం 2200 మెడికల్ సీట్లు జాతీయ మెడికల్ కౌన్సిల్ కొత్తగా మంజూరు చేస్తే అందులో 960 సీట్లు తెలంగాణకే లభించాయని ఆర్థిక,వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. శాసనమండలిలో శుక్రవారం ఎమ్మెల్సీలు తక్కెళ్ళపల్లి రవీందర్‌రావు, ఎంఎస్ ప్రభాకర్‌రావు మంకెన కోట్‌రెడ్డి వాగ్రూపమున అడిగిప ప్రశ్నలకు మంత్రి హరీష్ రావు సమాధానం ఇస్తూ తెలంగాణాలో ప్రతి లక్షల జనాభాకు 22 ఎంబిబిఎస్ సీట్లు తెలంగాణలో వున్నాయని చెప్పారు. మన విద్యార్థులు ఇక మెడికల్ చదువుల కోసం పొరుగు రాష్ట్రాలైన కర్నాటక పొరుగుదేశాలై,చైనా, ఫిలిప్పీన్స్, రష్యా, ఉక్రైన్ వెళ్లి ఇబ్బంది పడాల్సిన పనిలేదని అన్నారు.దేశ అవసరాలను తీర్చేందుకు అవసమరైన డాక్టర్లు తెలంగాణే సరఫరా చేస్తుంని ఆత్మవిశ్వాసంను వ్యక్తీకరించారు. ధాన్యం...డాక్టర్స్ ఉత్పా దనలో తెలంగాణ నెంబర్ 1 అని ఆయన అన్నారు.ఆంధ్రప్రదేశ్‌లో 60 యేళ్ల టిడిపి కాంగ్రెస్ పాలనలో తెలంగాణలో ఐదు వైద్యకళాశాలు వుండగా అందులో ఆనాటి ప్రభుత్వం నెలకొల్పిన మెడికల్ కాలేజిలు రెండు మాత్రమేనని ఆయన గుర్తుచేశారు.

1846లో ఉస్మానియా మెడికల్ కాలేజి నిజామ్‌నైజాం ప్రారంభించారని, గాంధీ ఆసుపత్రి బ్రిటీష్ సైన్యం కోసం ఏర్పాటు చేయగా ప్రజాసంఘాల చొరవతో 1954న అది కాలేజిగా అభివృద్ధి చేశారని ఇక వరంగల్ కాకతీయ మెడికల్ కళాశాలను రైతులు వ్యవసాయ మార్కెట్ కమిటీ నిధులతో ఏర్పాటు చేసుకున్నారని దానికి చైర్మన్‌గా యతిరాజారావు గారు కొనసాగినారని ఆయన చెప్పారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కొత్తగా ఏర్పాటు చేసిన రెండు మెడికల్ కళాశాలు కూడా గులాబి కండువా ప్రశ్నించడంతో వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి ఆదిలాబాద్‌లో రిమ్స్(2008),నిజామాబాద్ (2013) లో ప్రభుత్వ కళాశాలను ఏర్పాటు చేశారని హరీష్‌రావు చరిత్రను నెమరేసుకున్నారు. 9 ఏళ్ళలో తెలంగాణలో 29 ప్రభుత్వ కళాశాలు ఏర్పాటు చేసుకున్నామని 21 కళాశాలు నిర్వహణలో వున్నాయని మరోఎనిమిది ప్రభుత్వ కళాశాలు ఏర్పాటు చేసే ప్రక్రియ ప్రారంభమైందని ఆయన వివరించారు. దేశంలోనే 33జిల్లాలకు ముప్పైమూడు ప్రభుత్వ మెడికల్ కళాశాలు ఒక్క తెలంగాణలో వుంటాయని ఆయన ధీమాను వ్యక్తంచేశారు.

ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలో ఎపి విద్యార్థులకు మెడికల్ సీట్లలో 15శాతం రిజర్వు చేయాలనే నియమాన్ని కొత్త కళాశాలకు వర్తించకుండా ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు ఆలోచనలతో పకడ్బందిగా విధివిధానాలను రూపొందించామని దీనితో తెలంగాణ ఆవిర్భావం తరువాత ఏర్పాటైన 29 కొత్త కళాశాలలో 570 సీట్లు కూడా మన తెలంగాణ పిల్లలకు దక్కె విధంగా చేశామని ఆయన తెలిపారు. ప్రస్తుతం తెలంగాణలో 28 ప్రైవేటు మెడికల్ కళాశాలు వుంటే 28 గవర్నమెంట్ కళాశాలు ఉన్నాయని ఆయన తెలిపారు. 8515 ఎంబిబిఎస్ సీట్లు వున్నాయని ఆయన చెప్పారు.

## రాష్ట్ర వ్యాప్తంగా 2 గంటలు బంద్‌కు పిలుపునిచ్చిన ఆర్టీసి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు4:** ప్రభుత్వంలో తెలంగాణ ఆర్టీసిని విలీనం చేసే టిఎస్ ఆర్టీసి బిల్లును గవర్నర్ తమిళిసై పెండింగ్‌లో ఉంచడంపై ఆర్టీసి కార్మికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు శనివారం రాష్ట్ర వ్యాప్తంగా 2 గంటలు బంద్ చేసేందుకు ఆర్టీసి మజ్దూర్ యూనియన్ పిలుపునిచ్చింది. శనివారం ఉదయం 6 నుంచి 8 గంటల వరకు ఆర్టీసి సేవలు నిలిపివేయాలని నిర్ణయించారు. గవర్నర్ ఆర్టీసి బిల్లును ఆమోదించాలని కార్మికులు నిరసన చేపట్టనున్నారు. ఆగస్టు ఉదయం 11 గంటలకు రాజ్‌భవన్ వద్ద ఆర్టీసి కార్మికులు తమ నిరసన తెలియజేయనున్నారు.

# కుదిపేసిన వరద నష్టం

≫ ప్రభుత్వం ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. వరద సాయంపై కాంగ్రెస్ ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ప్రభుత్వాన్ని నిలదీశారు. దీంతో శ్రీధర్‌బాబు మాట్లాడుతుండగా అడుగడుగునా మంత్రులు అడ్డ తగిలారు. విద్యుత్‌పై రేవంత్ కామెంట్స్‌ను ప్రస్తావించారు. వరదలపై సమాధానం చెప్పలేక కెటిఆర్ డైవర్ట్ చేస్తున్నారని శ్రీధర్‌బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్‌పై ప్రత్యేక చర్చ పెడితే తాము చర్చకు సిద్ధమని శ్రీధర్‌బాబు సవాల్ విసిరారు. మధ్యలో భట్టి విక్రమార్క జోక్యం చేసుకుని పిసిసి ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డి రైతులకు 3 గంటల విద్యుత్ చాలన్న మాట అనలేదని వివరణ ఇచ్చారు. తాము వీడియో చూపిస్తామని మంత్రి ప్రశాంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. వెంటనే వరద నష్ట పరిహారం ప్రకటించాలని శ్రీధర్‌బాబు డిమాండ్ చేశారు. చెక్ డ్యామ్‌ల నిర్మాణం శాస్త్రీయంగా లేదని..వరదలకు కూడా ఇది ఒక కారణమని శ్రీధర్‌బాబు సభ దృష్టికి తీసుకొచ్చారు. దీనికి మంత్రి ప్రశాంత్‌రెడ్డి జోక్యం చేసుకుని ఉపద్రవం వచ్చింది కాబట్టి నష్టం జరిగిందని, ప్రభుత్వం మీద శ్రీధర్‌బాబు బురద జల్లొద్దని మంత్రి కోరారు. కాంగ్రెస్ నేతలు చెక్‌డ్యామ్‌లు వద్దన్నట్లు మంత్రులు వాదనలు చేశారు. శ్రీధర్‌బాబు ప్రసంగం పూర్తి కాకుండానే వెంటనే అక్బరుద్దీన్‌కు స్పీకర్ అవకాశం ఇచ్చారు. మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ పిసిసి ప్రెసెడెంట్ రేవంత్‌రెడ్డి 24 గంటల కరెంట్ వద్దు అంటున్నారు. చెక్‌డ్యామ్‌లు వద్దని శ్రీధర్‌బాబు అంటున్నారు. మరో కాంగ్రెస్ నేత ధరణి వద్దు అంటున్నారు. ఇదే కాంగ్రెస్ విధానం, చెక్ డ్యామ్‌ల వల్ల నష్టం అంటారని తాను ఊహించలేదని వ్యాఖ్యానించారు. భట్టి విక్రమార్క జోక్యం చేసుకుని... చెక్ డ్యామ్ వద్దని చెప్పలేదని, శాస్త్రీయంగా నిర్మాణం చేయలేదని వివరణ ఇచ్చారు. సహాయక చర్యలు అద్భుతంగా సాగాయన్న మంత్రి ప్రశాంత్‌రెడ్డి సిఎం ముందు చూపుతో నష్టం తీవ్రత తగ్గించామని వెల్లడించారు. బాధితులందరినీ ఆదుకునే ప్రణాళికలు సాగుతున్నాయని పంట నష్టం నివేదిక రాగానే త్వరలోనే ముంపు రైతులందరికీ పరిహార అందిస్తామని శాసనసభ వేదికగా ప్రకటించారు.

### వారం - వర్జ్యం

5-8-2023 శనివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
అధిక శ్రావణ మాసం, కృష్ణ పక్షం, కార్తె ఆశ్లేష
చవితి మ.02-52; పూర్వాభాద్ర ఉ.10-24
వర్జ్యం 07-26 ల 08-56
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

### వార్తాఫలం

**మేషం:** బంధు, మిత్రులతో మనస్పర్థలు. కళాకారులకు పేరు ప్రతిష్ఠలు లభిస్తాయి.

**వృషభం:** విశేష వస్తువులు సమకూర్చుకుంటారు. ఆరోగ్యం కుదుట పడుతుంది.

**మిథునం:** ప్రతికూలతలున్నా పనులు పూర్తి చేస్తారు. సామాన్య ధన లాభం.

**కర్కాటకం:** మనోధైర్యంతో అన్ని పనులు పూర్తి చేస్తారు. శుభ వార్తలు వింటారు.

**సింహం:** కోర్టు వ్యవహారాలు సానుకూలం. ఉద్యోగం లభిస్తుంది.

**కన్య:** ఉద్యోగులకు ఆర్థికంగా బాగుంటుంది. క్రయ-విక్రయాలు యథాతథంగా ఉంటాయి.

**తుల:** దేశాంతర ప్రయాణం చేస్తారు. కుటుంబంలో మనస్పర్థలకు ఆస్కారం.

**వృశ్చికం:** ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది.

**ధనుస్సు:** ఆరోగ్య సమస్యలుంటాయి. ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు.

**మకరం:** కోర్టు వ్యవహారాలు అనుకూలం. కుటుంబ సమస్యలు తీరుతాయి.

**కుంభం:** దూర ప్రాంత ప్రయాణ సూచన లున్నాయి. ఆరోగ్య సమస్యలుంటాయి.

**మీనం:** వృథా ఖర్చులు అధికం. ఆరోగ్య సలహాలు, సూచనలు పాటించడం మంచిది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:04/08/23

DAY - SINGAM SERIES Dr No:198
1st Prize Rs.100000/- 275184
2nd Prize Rs.7000/- 67018
3rd Prize Rs.3500/-
15613 26538 33776 38636 42051
52786 53161 79434 80311 82050
4th Prize Rs.200/-
0092 0258 1196 3772 5856 6167 6563
6693 7912 7987
5th Prize Rs.100/-
0629 1571 3949 4723 5672 6404 7096
7418 7800 9539
6th Prize Rs.50/-
0031 1840 3214 4098 5355 6758 8646
0062 1868 3412 4194 5515 6983 8910
0337 1951 3451 4198 5524 7058 8967
0342 2015 3463 4278 5549 7135 9020
0344 2026 3528 4295 5615 7213 9134
0466 2222 3538 4412 5690 7367 9156
0513 2301 3539 4436 6055 7399 9483
0565 2467 3598 4649 6071 7810 9497
0650 2501 3663 4771 6089 7860 9771
0821 2695 3683 4836 6158 8010 9808
0835 2752 3751 4908 6286 8068
0937 2897 3919 4946 6407 8407
0977 2902 3939 4952 6597 8428
1433 2942 3971 5106 6640 8595
1787 3037 4069 5266 6652 8602

DAY - KUIL SERIES Dr No:198
1st Prize Rs.100000/- 154342
2nd Prize Rs.7000/- 29490
3rd Prize Rs.3500/-
00552 01166 02118 08504 32566
35000 41420 64814 67070 81341
4th Prize Rs.200/-
1011 1252 3171 7509 7647 8507 8571
8766 9273 9289
5th Prize Rs.100/-
0948 1204 1331 1568 2351 3960 6656
7901 8997 9290
6th Prize Rs.50/-
0133 1256 2518 4561 6369 7664 8963
0239 1330 2750 4673 6489 7779 8973
0281 1367 3363 4864 6637 7799 9012
0295 1522 3382 4968 6687 8047 9349
0355 1557 3394 4973 6855 8085 9355
0683 1577 3611 5062 6893 8204 9881
0771 1696 3681 5083 6956 8308 9931
0868 2002 3937 5404 7074 8347 9981
0882 2053 3958 5540 7100 8375 9989
0934 2184 3961 5602 7507 8540 9991
0942 2216 3977 5662 7557 8629
1005 2346 4038 5702 7621 8705
1158 2399 4168 5900 7637 8848
1201 2486 4316 6255 7652 8928
1222 2501 4517 6284 7663 8956

ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:04/08/23

DAY - ROSA SERIES Dr No:198
1st Prize Rs.100000/- 432697
2nd Prize Rs.7000/- 81597
3rd Prize Rs.3500/-
03733 07999 15257 18100 26571
43361 50700 58475 88130 91072
4th Prize Rs.200/-
0111 0117 0691 2698 3224 3672 6073
8225 8459 9930
5th Prize Rs.100/-
1891 3342 4168 4732 5590 5851 6455
7022 8045 8928
6th Prize Rs.50/-
0057 1207 2655 4123 5834 7814 9119
0135 1261 2691 4225 6154 8098 9218
0206 1423 2742 4303 6285 8140 9248
0505 1495 2981 4358 6385 8294 9259
0517 1642 3114 4420 6502 8328 9302
0574 1910 3120 4652 6557 8363 9308
0589 2091 3220 4921 6614 8441 9491
0622 2145 3401 5135 6628 8483 9566
0728 2282 3611 5308 6868 8510 9656
0901 2388 3625 5321 6877 8588 9935
0915 2453 3696 5324 6952 8751
0934 2455 3717 5471 7237 8981
1051 2462 3874 5715 7339 9014
1052 2478 3919 5780 7773 9024
1082 2538 4121 5833 7780 9064

DAY - DEAR SERIES Dr No:198
1st Prize Rs.100000/- 145615
2nd Prize Rs.7000/- 04057
3rd Prize Rs.3500/-
03584 10323 10485 37517 46465
46601 49779 58435 89417 92460
4th Prize Rs.200/-
0706 0789 3414 3717 4067 5269 6027
6342 8428 9488
5th Prize Rs.100/-
2230 4250 5459 6266 6869 7907 7932
8474 8719 8817
6th Prize Rs.50/-
0050 1228 2352 3962 5802 7256 9083
0059 1344 2588 4017 5811 7553 9316
0071 1357 2658 4020 6120 7715 9318
0120 1389 2847 4255 6174 7724 9465
0143 1412 3083 4304 6442 7763 9481
0182 1542 3158 4536 6556 7992 9607
0202 1664 3168 4587 6673 8019 9674
0207 1753 3229 4595 6679 8210 9717
0449 1770 3292 4669 6770 8353 9854
0512 1817 3336 4976 6944 8562 9885
0623 1833 3409 5172 6957 8646
0749 1879 3549 5480 7020 8811
0881 2110 3570 5516 7031 8815
0899 2158 3826 5574 7141 8869
1114 2312 3829 5609 7231 8998

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:04/08/23

DAY - THANGAM SERIES Dr No:198
1st Prize Rs.100000/- 888587
2nd Prize Rs.7000/- 89074
3rd Prize Rs.3500/-
09007 13135 21384 24260 25246
43877 61892 76351 82991 96191
4th Prize Rs.200/-
2090 2252 4905 5398 5488 6641 8353
8400 8463 9707
5th Prize Rs.100/-
0187 0523 0536 1711 2963 3495 6265
8466 9087 9319
6th Prize Rs.50/-
0019 1503 2819 4439 6556 7980 9002
0122 1563 2865 4655 6611 8073 9080
0182 1709 2995 4661 6664 8293 9098
0238 1717 3044 4736 6806 8305 9328
0594 1758 3368 4774 6854 8324 9425
0740 1874 3399 4775 6860 8375 9443
0785 2019 3688 4999 6880 8421 9476
0913 2367 3734 5110 7209 8526 9614
1020 2384 3784 5606 7340 8564 9842
1044 2475 3881 5616 7424 8596 9944
1130 2500 3910 5690 7476 8709
1132 2503 4026 5716 7543 8786
1201 2647 4229 6111 7574 8846
1430 2656 4278 6175 7904 8975
1484 2691 4416 6376 7909 8982

DAY - VAIRAM SERIES Dr No:57
1st Prize Rs.50000/- 929329
2nd Prize Rs.7000/- 35020
3rd Prize Rs.3500/-
19831 20116 20824 34887 36008
43774 65354 67478 92917 98892
4th Prize Rs.200/-
1001 2410 2986 3409 3559 3950 4478
6187 7746 9349
5th Prize Rs.100/-
3387 3986 4009 4194 4914 6579 7001
7262 8246 9129
6th Prize Rs.50/-
0102 1676 4060 5149 6651 8220 9464
0230 1974 4097 5259 6704 8561 9509
0325 2082 4175 5310 6768 8581 9630
0436 2243 4295 5477 6961 8668 9679
0440 2254 4342 5514 7045 8698 9741
0469 2313 4353 5524 7184 8729 9747
0583 2549 4361 5565 7266 8746 9777
0597 2903 4585 5633 7267 8901 9783
0657 3110 4771 5754 7495 8954 9886
0823 3143 4777 5794 7585 8998 9970
1046 3146 4792 5890 7706 9021
1245 3164 4978 6005 7733 9083
1292 3717 5048 6051 7964 9179
1316 3806 5053 6211 8080 9198
1509 3946 5085 6595 8147 9220

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:04/08/23

DAY - NALLANERAM SERIES Dr No:198
1st Prize Rs.50000/- 863208
2nd Prize Rs.7000/- 51664
3rd Prize Rs.3500/-
00936 17355 25922 28376 36469
43365 61701 84878 91127 93804
4th Prize Rs.200/-
0075 0092 3326 3890 4316 4361 6012
7021 8237 8713
5th Prize Rs.100/-
0190 1145 1886 2640 5815 5903 7309
7656 7800 8251
6th Prize Rs.50/-
0168 1707 3227 4406 5430 7188 8862
0173 1752 3232 4612 5433 7206 9089
0213 1754 3467 4651 5522 7268 9132
0244 1923 3524 4765 5542 7276 9472
0252 2396 3550 5037 5666 7290 9520
0254 2428 3640 5050 5687 7315 9643
0274 2506 3667 5086 5839 7475 9698
0911 2865 3680 5091 6031 7609 9714
1192 2978 3806 5092 6037 7775 9839
1232 3046 3828 5143 6118 7938 9937
1397 3099 3906 5159 6450 8244
1446 3164 3955 5204 6480 8294
1623 3197 4090 5219 6705 8594
1652 3206 4146 5298 6721 8620
1698 3213 4161 5351 6862 8685

DAY - MANI SERIES Dr No:57
1st Prize Rs.50000/- 831879
2nd Prize Rs.7000/- 39919
3rd Prize Rs.3500/-
23070 39202 50914 62585 62638
73535 74528 74982 78190 97553
4th Prize Rs.200/-
0664 1498 2530 2571 5086 5971 6352
8403 8461 8955
5th Prize Rs.100/-
1250 3466 4439 4898 4909 5901 6322
6935 7697 8279
6th Prize Rs.50/-
0075 1769 3534 5437 6384 7558 8887
0140 2199 3536 5450 6582 7877 9108
0258 2237 3837 5578 6607 8220 9122
0326 2331 3849 5579 6709 8322 9430
0344 2606 3855 5598 6876 8372 9599
0368 2610 4074 5618 6893 8384 9657
0374 2767 4186 5688 7024 8432 9810
0392 2792 4219 5806 7140 8469 9822
0513 2821 4424 5813 7238 8506 9949
0639 2874 4481 5831 7382 8508 9973
0737 2947 4626 5904 7426 8564
1362 3048 4864 6137 7429 8592
1432 3163 4902 6154 7455 8595
1449 3260 5205 6276 7498 8625
1620 3509 5224 6321 7516 8680

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:04/08/23

DAY - KUMARAN SERIES Dr No:198
1st Prize Rs.50000/- 227420
2nd Prize Rs.7000/- 45983
3rd Prize Rs.3500/-
16880 29804 39999 48503 50593
61120 61513 71263 75804 81303
4th Prize Rs.200/-
0314 1620 3632 3878 4834 5848 8017
8188 8405 8806
5th Prize Rs.100/-
1676 1773 3183 3963 7221 8301 9585
9704 9903 9939
6th Prize Rs.50/-
0029 1456 3252 4586 5937 7528 9103
0047 1598 3310 4605 5944 7628 9188
0118 1640 3428 4614 5948 7675 9190
0126 1663 3461 4619 5977 7729 9274
0168 1751 3608 4704 6199 7783 9346
0444 1898 3612 4926 6301 7821 9433
0473 1912 3667 4957 6720 8250 9485
0535 1988 3714 4972 6854 8363 9617
0537 1989 3948 4973 6875 8545 9733
0589 2044 3987 4977 6912 8563 9926
0645 2162 4161 5192 6919 8664
0695 2517 4362 5219 7137 8886
0828 2631 4393 5327 7183 8903
0953 2791 4463 5643 7415 8936
1273 2902 4493 5723 7455 9066

DAY - VISHNU SERIES Dr No:198
1st Prize Rs.50000/- 635210
2nd Prize Rs.7000/- 78522
3rd Prize Rs.3500/-
17255 27256 29950 32049 33971
35377 52514 58144 73080 82814
4th Prize Rs.200/-
1208 2766 3813 6313 6327 6541 7167
7707 8889 9641
5th Prize Rs.100/-
0332 1964 2804 2897 4557 4582 4830
5532 5991 6073
6th Prize Rs.50/-
0068 1039 2597 3926 5569 7396 9269
0139 1140 2790 4059 5610 7432 9282
0218 1144 2841 4097 5832 7584 9355
0285 1267 2878 4136 5999 7855 9572
0290 1277 2946 4191 6113 7885 9576
0392 1347 3160 4250 6216 7924 9638
0467 1348 3163 4445 6343 7938 9652
0477 1762 3308 4588 6389 8325 9720
0499 1788 3330 4911 6549 8360 9810
0521 1837 3334 4928 6762 8495 9887
0645 2033 3356 4936 6835 8700
0681 2128 3424 4940 6898 8702
0722 2252 3554 5197 6996 8760
0865 2416 3612 5220 7094 8851
0974 2425 3837 5311 7300 9167

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:04/08/23

SWARNALAXMI SERIES Dr No:198
1st Prize Rs.50000/- 454112
2nd Prize Rs.7000/- 98202
3rd Prize Rs.3500/-
19816 21727 32474 43549 54640
65204 76363 87120 87323 98849
4th Prize Rs.200/-
1986 2050 2105 2698 5168 6159 6502
7833 8655 8758
5th Prize Rs.100/-
0040 2676 3178 5786 6416 6473 6570
8666 9210 9775
6th Prize Rs.50/-
0443 1669 3419 4795 6574 7717 9101
0458 1699 3532 5028 6639 7721 9221
0476 1861 3590 5118 6712 7759 9280
0579 1874 3685 5142 6713 7818 9524
0626 2079 3713 5286 6775 8033 9526
0874 2090 3796 5310 6784 8056 9615
0941 2327 4035 5373 6791 8150 9710
1079 2511 4042 5517 6909 8219 9736
1140 2614 4093 5587 6995 8494 9911
1198 2622 4144 5882 7036 8574 9971
1201 3149 4337 6122 7124 8704
1366 3192 4381 6150 7142 8785
1410 3228 4387 6271 7245 8835
1493 3275 4577 6331 7334 8930
1513 3295 4653 6342 7671 8966

DAY - LION SERIES Dr No:57
1st Prize Rs.50000/- 153837
2nd Prize Rs.7000/- 86441
3rd Prize Rs.3500/-
18708 29683 31194 31930 42608
53340 64445 75407 75567 97623
4th Prize Rs.200/-
0842 1759 1771 2622 2779 3041 4628
7611 8609 9379
5th Prize Rs.100/-
0633 1975 2850 4228 4610 8207 8989
9372 9754 9966
6th Prize Rs.50/-
0282 1258 3403 4304 5893 7936 8860
0313 1301 3405 4447 5926 7949 8906
0328 1377 3441 4454 6239 7958 8971
0354 1474 3485 4457 6261 7966 9022
0357 1505 3687 4504 6340 7990 9319
0502 1528 3846 4745 6474 8032 9336
0564 1574 3926 5123 6616 8147 9510
0686 1722 3963 5154 6719 8260 9565
0761 1858 3969 5208 6847 8406 9701
0853 1860 4004 5265 6876 8447 9726
0967 1981 4041 5307 7066 8604
0995 2018 4091 5364 7142 8632
1065 2118 4134 5365 7339 8719
1207 3143 4179 5594 7477 8796
1226 3192 4181 5813 7742 8823

# వరద బాధితులను ఆదుకోవాలి

## ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొనేందుకు కమిటీని వేయాలి

### అసెంబ్లీలో బిజెపి సభ్యుడు రఘునందన్‌రావు



**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదలతో నష్టపోయిన బాధితులను అన్ని రకాలుగాను ఆదుకోవాలని బిజెపి ఎమ్మెల్యే రఘునందన్‌రావు డిమాండ్ చేశారు. శాసనసభలో వరద నష్టాలపై శుక్రవారం జరిగిన స్వల్పకాలిక చర్చలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ నాలాల ఆక్రమణ, అనధికారిక కట్టడాల కారణంగా పట్టణాలు వరద ముంపునకు గురవుతున్నాయన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలతో రాష్ట్రం మొత్తం మీద 4,500 కోట్ల రూపాయల మేర నష్టం సంభవించగా, తక్షణ సహాయం కింద 500 కోట్ల రూపాయలను విడుదల చేయడం సరికాదని అభ్యంతరం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 47 మంది ప్రాణాలు కోల్పోయారని, వీరికి ఒక్కొక్కరికి 20 లక్షల రూపాయల మేర పరిహారం అందివ్వాలని కోరారు. అలాగే అకాల వరదరల కారణంగా బాధితులకు ఏమీ మిగల లేదని, సర్వం కోల్పోయారని, అటువంటి వారికి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. వివిధ ప్రాజెక్టులు, రిజర్వాయర్ల నుండి వచ్చిన బ్యాక్ వాటర్ వల్ల పంటలు భారీగా దెబ్బతిన్నాయని, వీరికి నష్ట పరిహారం, ప్రత్యామ్నాయం ఏర్పాటు చేయాలన్నారు. పంటలు దెబ్బతిన్న రైతులకు ఎకరానికి 10 వేల రూపాయలు నష్ట పరిహారం ఇవ్వాలని తెలిపారు. అలాగే వరదల కారణంగా ఇళ్లు పూర్తిగా కూలిపోయిన వారికి గృహలక్ష్మి తదితర వాటికింద 5 లక్షల రూపాయల సాయం, పాక్షిక నష్టం జరిగిన గృహాలకు 50 వేల రూపాయల చొప్పున పరిహారం ఇచ్చి వారిని ఆదుకోవాలని సూచించారు. గత ఏడాది అకాల వర్షాల కారణంగా దెబ్బతిన్న పంటలకు ఎకరానికి 10 వేల రూపాయలు నష్టపరిహారంగా ఇస్తామని ప్రకటించినా, ఇప్పటికీ వివిధ ప్రాంతాలకు చెందిన రైతులకు అంద లేదని ఆరోపించారు. కడెం ప్రాజెక్టు విషయంలో కమిటీ చేసిన సిఫార్సులను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో జరిగిన వరద నష్టాలపై ఇప్పటికే కేంద్రం బృందం నివేదిక సమర్పించిందని చెప్పారు. ప్రకృతి వైపరీత్యాలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు డిజస్టార్ మేనేజ్‌మెంట్‌తో కూడిన ఒక కమిటీని ఏర్పాటు చేయాలని సూచించారు. కేంద్రం పంటల బీమా పసల్ బీమా యోజనను అమలు చేస్తుండగా, రాష్ట్రంలో దీన్ని అమలు చేయకపోవడం పట్ల ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. పంటల బీమాను అమలు చేసినట్లయితే రైతులకు ఈ పరిస్థితి దాపురించేది కాదని స్పష్టం చేశారు.

**BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL -II**
1st Floor, Triveni Complex, Abids, At: Hyderabad
**O.A. No. 802 of 2022**
Between
HDFC Bank Ltd., ...Applicant
AND
Shaik Shaabana Bee & Another ...Defendants
**SUMMONS BY WAY OF PAPER PUBLICATION**
To,
1. **Shaik Shaabana Bee,** D/W/o. Ameen Saheb Shaik, R/o. 8-3-231/A/75, Yousuguda, Sri Krishna Nagar, Hyderabad, Telangana - 500045. 2. **M/s. Nextelearning, Rep. by its Proprietor - Shaik Shaabana Bee,** Plot No. 263, 2nd Floor, Vivekananda Nagar, Hyderabad, Telangana - 500072.
Please take the summons in the above **O. A. No. 802/2022** filed by the Applicant for Recovery of money of **Rs. 24,93,448.72/-** against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in **"Vaartha Telugu Daily"** and posted the matter to **31.08.2023.**
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;
i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the Original application;
iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the application, pending hearing and disposal of the application for attachment of properties;
iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets of other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are hereby required to show cause on **31.08.2023 at 10.30 a.m.** at Debts Recovery Tribunal–II, 1st floor, Triveni Complex, Abids, Hyderabad-500001 in person or by an Advocate duly instructed as to why the reliefs prayed for should not be granted.
Take notice that in case of default the Application will be heard and determined in your absence
Given under my hand and seal of this Tribunal on this the **2nd Day of August 2023.**
(By order of the Tribunal)
**Registrar**
**Debts Recovery Tribunal - II**
**Hyderabad.**

# దేశ రైతాంగాన్ని మోసం చేసిన పిఎం ఫసల్ బీమా

- ప్రత్యేక పంటల బీమా పథకం కోసం అధ్యయనం
- శాసనమండలిలో మంత్రి నిరంజన్‌రెడ్డి



**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన దేశం మొత్తం రైతాంగాన్ని మోసం చేసిందని వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి శుక్రవారం శాసనమండలిలో కాంగ్రెస్ ఎంఎల్‌సి జీవన్‌రెడ్డి అడిగిన ప్రశ్నకు సమాధానం ఇస్తూ ఆరోపిం చారు, గుజరాత్, పశ్చిమబెంగాల్ రాజస్థాన్ రాష్ట్రాలు కూడా పిఎం ఫసల్ భీమా నుంచి నిష్క్రమించాయని ఆయన తెలిపారు. నాలు గేళ్ళలో 2415 కోట్ల రూపాయలు మనరైతాంగం ప్రిమియం కడితే క్లైం అయింది మాత్రం 1893కోట్ల మాత్రమేనని ఆయన తెలిపారు. ఇది ఇన్సూరెన్స్ కంపెనీకి 522 కోట్లు లాభం సంపాదించి పెట్టింది కానీ రైతాంగంకు కాదని నిరంజన్‌రెడ్డి నిష్ఠూరాలు పలికారు. అందుకే మూడేళ్ళక్రితం తెలంగాణ ప్రభుత్వం ఫసల్‌బీమా నుంచి నిష్క్రమించిందని గుర్తుచేశారు. ప్రపంచంకు అన్నదానం చేసే రైతాంగంను కేంద్రప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆయన ఆరోపించారు. తెలంగాణ ముఖ్యమంత్రి వైపరిత్యాలు జరిగినపుడు ఎకరాకు ఇన్‌పుట్ సబ్సిడీ కింద ఎకరాకు పదివేల రూపాయలు చెల్లించాలని నిర్ణయించింది. వడగండ్లవానకు తోడు తుఫాను వల్ల నష్టపోయిన రైతాంగంకు ఇది వర్తిస్తుంది. ఇప్పటి వరకు 151.65కోట్లు నిధులు విడుదల చేశారని ఆయన తెలిపారు. పశ్చిమబెంగాల్ అనుసరిస్తున్న భీమా పథకం అధ్యయనం చేస్తున్నామని మంచి పంటల బీమా పథకం తీసుకొని రావడానికి నిపుణులతో చర్చిస్తున్నామని చెప్పారు. 31లక్షల మంది రైతులకు 19వేల కోట్ల రుణాలు 45రోజుల్లో మాఫి అవుతాయని నిరంజన్‌రెడ్డి వివరించారు. ఎంఎల్‌సి టి జీవన్‌రెడ్డి మాట్లాడుతూ పంటల భీమా ఆశించిన ఫలాలు ఇవ్వడంలేదని ఆదిలాబాద్ రైతాంగం అనుభవాలను వివరించి ఏదైనా మార్పులు చేసే అవకాశం వుందా అనిప్రశ్నించారు. రైస్ ఎక్స్‌పోర్టుపై 5శాతం రాయితీ కేంద్రం ఉపసంహరించుకోవడంతో ఎగుమతులు దెబ్బతింటాయని ఆయన చెప్పారు. తెలంగాణ రైతాంగంను వేధించడం కోసమే గతంలో బఫర్ స్టాక్ ఉందని చెప్పి ఇపుడు బియ్యం నిల్వలు లేవని ఎగుమతులు నిలిపివేశారని ఆయన ఆరోపించారు.

# బుద్వేల్‌లో భూముల అమ్మకానికి నోటిఫికేషన్

## ఎకరాకు కనీసం రూ.20 కోట్లు

**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** కోకాపేట భూములకు రికార్డు స్థాయిలో ధరలు వచ్చిన నేపథ్యంలో అదే తరహాలో బుద్వేల్ భూముల అమ్మకానికి ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ మండలం బుద్వేల్‌లో బహుళ ప్రయోజన నిర్మాణాలకు అనుగుతణతంగా మౌలిక వసతులుతో అభివృద్ధి చేసిన 100 ఎకరాల స్థలాన్ని హెచ్‌ఎండిఎ ద్వారా విక్రయించనున్నారు.

బుద్వేల్‌లో మొత్తం 14 ప్లాట్లు అందుబాటులో ఉన్నాయి. ఒక్కో ప్లాటు విస్తీర్ణం 3.47 ఎకరాల నుంచి 14.33 ఎకరాల వరకు ఉంది. ఈ ప్లాట్లను కనీసం రూ.20కోట్ల రూపాయల ధర నిర్ణయించారు.

ఈనెల 6వ తేదిన ప్రీబిడ్ సమావేశం ఉంది. 8వ తేది సాయంత్రం 5గంటల వరకు రిజిస్ట్రేషన్‌కు అవకాశం ఇచ్చారు. ఈనెల 10వ తేదిన ఈ వేలం నిర్వహించనున్నారు. మొత్తం 14 ప్లాట్ల ద్వారా ప్రభుత్వం కనీసం రూ.3000 నుంచి రూ.5000 కోట్ల వరకు ప్రభుత్వం అంచనా వేస్తుంది.

# సిఎం ముందుచూపుతో తప్పిన భారీనష్టం

### బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య

**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి కేసీఆర్ ముందు చూపుతోనే ఇటీవల రాష్ట్రంలో కురిసిన ఎడతెరిపి లేఇన వర్షాలకు భారీ నష్టం జరగకుండా చూడగలిగారని ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. పంట పొలాలు వరద ముంపునకు గురికాగా, ఇసుక మేటలు సైతం వేశాయని, ఈ నేపధ్యంలో రైతులను ఆదుకోవడంలో సీఎం కేసీఆర్ గొప్ప మనసుతో ఆదుకుంటున్నారని తెలిపారు. అసెంబ్లీలో వరదలపై జరిగిన చర్చపై శుక్రవారం మాట్లాడుతూ విపత్కర పరిస్థితుల్లో ప్రతిపక్షాలు ఐక్యంగా ప్రభుత్వంతో కలిసి ఎదుర్కోవాలని కోరారు. వరదల కారణంగా ఆస్తి, పంట నష్టం సంభవిస్తే కేంద్రం రాజకీయలు చేస్తోందని విమర్శించారు. పోలవరం ప్రాజెక్టు ఎత్తు పెంచడం వల్ల బ్యాక్ వాటర్ వచ్చి తెలంగాణలోని వివిధ ప్రాంతాలు ముంపునకు గురవుతున్నాయన్నారు. దీనికి కేంద్రం శాశ్వత నివారణ చర్యలు తీసుకుని కాపాడాల్సిన బాధ్యత కేంద్రంపై ఉందని తెలిపారు. వరదల్లో రాష్ట్ర ప్రభుత్వం చేసిన సహాయక చర్యలు భేష్ అని అన్నారు. కేంద్రం పంటల బీమాను అమలు చేయకపోవడం వల్ల తెలంగాణలోని రైతులకు ఉపయోగం లేకుండా పోయిందని చెప్పారు.

**IN THE COURT OF THE HON'BLE II SENIOR CIVIL JUDGE : CITY CIVIL COURT AT HYDERABAD**
**O.S. NO. 866 OF 2018**
Between :
M/s. ICICI BANK LIMITED having one of its office at ICICI Bank Ltd., Regional Processing Center, Sriram Towers, 3th Floor, Opp. Shadan College, Khairatabad, Hyderabad- 500004. **...Plaintiff**
**AND**
SUDHA EGG CENTRE Represented by Ramineni Simon S/o Shantaiah Ramineni, Age 43 Years, Plot No. 28, EP Munganoor Hayath Nagar, Ranga Reddy-501505 **...Defendant**
**To,**
SUDHA EGG CENTRE Represented by Ramineni, Simon S/o Shantaiah Ramineni, Age 43 Years, Plot No. 28, EP Munganoor Hayath Nagar, Ranga Reddy -501505
Take Notice that the above suit is filed against you for recovery of money. Take notice that the matter is posted on **21-08-2023** for your appearance. You are hereby informed to appear in the Court at 10:30 AM on that day either in person or through your counsel. Failing which the matter would be decided in your absence and will be heard ex-parte.
**(By order of the Court)**
**C. V. Srinath**
**Advocate**
**Office No. 403 & 404, LEGEND COMMERCIAL COMPLEX, BARKATPURA, HYDE-27.**

# 43.69 లక్షల మందికి రూ.11774.9 కోట్ల పెన్షన్ లబ్ధి

- శాసన మండలిలో మంత్రి ఎర్రబెల్లి దయాకరరావు



**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** సామాజిక భద్రతతో జీవితాన్ని గౌరవ ప్రధంగా కొనసాగించడానికి తెలంగాణ ప్రభుత్వం 43,68,784 మందికి పది రకాల పింఛను అందజేస్తున్నదని ఈ ఆర్థిక సంవత్సరం 11774.90కోట్ల రూపాయలు కేటాయిం చామని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకరరావు అన్నారు. శాసన మండలిలో ఎంఎస్ ప్రభాకర్‌రావు, ఎగ్గె మల్లేశం, తక్కళ్లపల్లి రవీందర్‌రావు అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ 2014 అక్టోబర్ 1న ఆసరా పింఛన్ పథకం ప్రారంభించామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణకు చెందిన 28,47,885మందికి మాత్రమే పింఛన్ ద్వారా లబ్ధి కలిగిందని తెలంగాణ ఏర్పాటుతో లబ్ధిదారుల సంఖ్య పెరిగిందని చెప్పారు. 2021లో 37,59,966మందికి సామాజికభద్రత పథకం కింద లబ్ధి కలిగితే ఇపుడు 44 లక్షల మందికి లబ్ధి కలిగిస్తున్నామని చెప్పారు. 2013-14 ఆర్థిక సంవత్సరంలో సామాజిక భద్రతకు 809.64 కోట్లరూపాయలు ఖర్చు జరిగేదని ఆయన గణాంకాలతో వివరించారు. వివిధ రాష్ట్రాలలో తెలంగాణ కంటే తక్కువ పింఛన్ ఇస్తున్నారని ఇటీవల కొన్ని పార్టీలు అంత ఇస్తాం ఇంత ఇస్తామని చెబుతున్నారు కానీ వాళ్ళు పాలించే కర్నాటకలో రూ.600 కనిష్టం గరిష్టం1200 పెన్షన్ ఉందని అన్నారు. ఛత్తీస్‌ఘడ్‌లో 350-650 మాత్రమే పెన్షన్ వుందని తెలిపారు. గుజరాత్‌లో 1000 అస్సామ్‌లో 250-550 రూపాయలు పెన్షన్ ఇస్తున్నారని తెలిపారు. తండాలను గ్రామపంచాయతీలుగా మార్చడంతో గిరిజనులు కూడా రాజకీయ భాగస్వామ్యం పంచుకోవడానికి వీలైందని ఆయన చెప్పారు. 19472 గ్రామపంచాయతీలో పచ్చదనం పరిశుభ్రత వెల్లివిరుస్తుందని దీనితో కేంద్రం ఏ అవార్డు ఇచ్చినా మన తెలంగాణ పల్లెలకు వస్తున్నాయని తెలిపారు. విఠల్‌దండే ,పాడికౌషిక్‌రెడ్డి తక్కళ్ళపల్లి రవీందర్‌రావు ప్రశ్నలకు సమాధానం ఇస్తూ గతంలో కారోబార్‌లు కూడా వుండేది కాదని ఇపుడు వారి నియామకాలు కూడా చేశామని తెలిపారు. గ్రామపంచాయతీల్లో 12769 నర్సరీలు పెంచుతున్నారని వివరించారు. అదేవిధంగా డంపింగ్‌యార్డులు, వైకుంఠ దామాలు పల్లె ప్రకృతి వనాలు అభివృద్ధి చేశామని చెప్పారు.

# ద్విచక్ర వాహనాల దొంగల అరెస్టు

**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** ఇంట్లో పెద్దవారి పర్యవేక్షణ కరువై దొంగలుగా మారిన ముగ్గురి ఉదంతమిది. ఇందులో ఇద్దరు 20 ఏళ్ల యువకులు కాగా మరో కడు మైనర్ బాలుడు. రోడ్డు పక్కన పార్కింగ్ చేసివున్న ద్విచక్ర వాహనాలను దొంగిలిస్తూ వాటిని తమకు తెలిసిన వారికి తక్కువ ధరకు అమ్ముతు అలావచ్చిన సొమ్ముతో జల్సా చేయసాగారు. జంట నగరాలు, శివారు ప్రాంతాలతో పాటు సంగారెడ్డి జిల్లాలో ఈ ముగ్గురు దొంగలు మొత్తం తొమ్మిది ద్విచక్ర వాహనాలను దొంగిలించగా దీనిపై పక్కా సమాచారం అందుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు ముగ్గురి ఆటకట్టించారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి రాధాకిషన్ రావు మీడియాకు వెల్లడించారు. ముషీరాబాద్‌లోని భోలక్‌పూర్‌కు చెందిన మహమ్మద్ సొహైల్ (20), అదే ప్రాంతంలోని బిలాల్ మసీద్ బస్తీకి చెందిన మహమ్మద్ ఫైజ్ ఊరఫ్ ఫూస్ (20)లు స్నేహితులు. వీరికి తోడుగా ఓ మైనర్ బాలుడు వున్నాడు. ఈ ముగ్గురు కొంత కాలంగా జంట నగరాలు, శివారు ప్రాంతాలు, సంగారెడ్డిలో ద్విచక్ర వాహనాల ను దొంగిలించసాగారు. ఇంట్లో పెద్దలు వీరు ఏం చేస్తున్నారనే దానిపై దృష్టి పెట్టక పోవడంతో ముగ్గురు కలిసి ద్విచక్ర వాహనాలను దొంగిలిస్తూ వాటిని అమ్ముతూ వ చ్చిన సొమ్ముతో జల్సా చేయసాగారు.

కాగా వీరి కార్యకలాపాలపై తుకారంగేట్ పోలీసులతో పాటు సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ రాజు నాయక్ నేతృత్వంలోని పోలీసులు నిఘా వుంచి పట్టుకున్నారు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి తొమ్మిది ద్విచక్ర వాహనాలను జప్తు చేశారు. ఈ వాహనాలు తుకారంగేట్, గాంధీనగర్, మ ల్కాజిగిరి, కుషాయిగూడ, లాలాగూడ, సంగారెడ్డి, ఉప్పల్, జవహర్‌నగర్ పరిధుల్లో దొంగిలించబడినవి. కాగా పట్టుబడ్డ నిందితులను, చోరీ సొత్తును తదుపరి విచారణ నిమిత్తం తుకారంగేట్ పోలీసులకు అప్పగించారు.

తెలంగాణ ప్రభుత్వం
**గుండ్ల పోచంపల్లి మునిసిపాలిటీ కార్యాలయం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా**
**mc.gundlapochampally@gmail.com**
క్ర.సం.1, నిట్ నం.**E1/745/NIT/MCG/2023-24,** వివరణ: గుండ్ల పోచంపల్లి మునిసిపాలిటీ (1-పనులు)లో నిర్దీత అభివృద్ధి పనులు చేపట్టుట. అంచనా మొత్తం: (రూ.లక్షలలో) 09.00, మొత్తం పనుల సంఖ్య: 01, 09.00 లక్షలు, బిడ్స్ స్వీకరణకు ప్రారంభ/చివరి తేదీలు, సమయం: డౌన్‌లోడ్ ప్రారంభ తేది: 04.08.2023 సా.5.00 గం, బిడ్స్ స్వీకరణకు చివరి తేదీ, సమయం: 14.08.2023 సా.5.00 గం. తదుపరి వివరాలకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్లాట్‌ఫాం https://tender.telangana.gov.in దర్శించండి. లేదా గుండ్ల పోచంపల్లి మునిసిపల్ కార్యాలయం సంప్రదించండి.
సం/- కమిషనర్, గుండ్ల పోచంపల్లి మునిసిపాలిటీ
**DIPR.No.4991-PP/CL/Advt/1/2023-24, తేది: 04.08.2023**

తెలంగాణ ప్రభుత్వం
**డైరెక్టర్ హెరిటేజ్ విభాగం కార్యాలయం**
**(పూర్వపు ఆర్కియోలజీ మరియు మ్యూజియంల విభాగం)**
**తెలంగాణ ప్రభుత్వం, గన్‌ఫౌండ్రీ, హైదరాబాద్**
ఫైల్ నం.**B1/841/2023,** **టెండర్ ప్రకటన** తేది: **27.07.2023**
క్ర.సం.1, పని పేరు: వరంగల్ జిల్లా వరంగల్ కోట వద్ద ప్రాంతీయ ఆర్కియోలాజికల్ మ్యూజియం స్థాపన. టెండర్‌కు పని యొక్క అంచనా కాంట్రాక్ట్ విలువ: రూ.1,19,26,997/-, బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ ప్రారంభ తేదీ, సమయం: 05.08.2023 మ.01.00 గం, బిడ్ దాఖలు ముగింపు తేదీ, సమయం: 19.08.2023 మ.02.00 గం. తదుపరి వివరాలకు tender.telangana.gov.in దయచేసి దర్శించండి.
సం/- డైరెక్టర్
**DIPR.No.1211-DP/CL/Advt/1/2023-24, తేది: 04.08.2023**

**బజాజ్ ఫిన్‌సర్వ్ / BAJAJ FINSERV**

**బంగారు ఆభరణాల వేలం కోసం దిన పత్రిక ప్రకటన**
**బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్**
**రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్డి, పూణె - 411035**

గోల్డ్ లోన్ పొందే సమయంలో, ఆయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డీఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు, నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలుచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్ జ్యువెలరీ "యథాతథంగా మరియు ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా" వేలం వేయబడుతుందని ఇందుమూలముగా బీఎఫ్ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ప్రకటన గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి (లోన్, జ్యువెలరీ, స్థూల బరువు, ప్రదేశం మరియు వేలం వేసే తేదీ) ప్రక్కన ఉన్న QR కోడ్ స్కాన్ చేయాలి;
(b) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి ("నియమాలు&షరతులు") వెబ్‌లింక్ https://cms-assets.bajajfinserv.in/is/content/bajajfinance/bidder-tcpdf?scl=1&fmt=pdf పై క్లిక్ చేయాలి;
(c) నియమాలు&షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/- ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఈఎఫ్‌టీ/ఆర్‌టీజీఎస్) ద్వారా డిపాజిట్ చేయడానికి;
(d) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి; మరియు
(e) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే ఐడీ కార్డ్/పాన్ (PAN) కార్డ్‌ను తీసుకురావాలి.

వేదికలో మరియు వేలం వేసే తేదీలో ఏవైనా మార్పులు ఉంటే, వేలం వేసే వేదిక వద్ద ప్రదర్శించబడతాయి. మీరు బిడ్ సమర్పించడం పైన చెప్పిన నియమాలను మీరు ఆమోదించినట్లుగా భావించబడుతుంది. ప్రజా వేలం సేల్‌ను రద్దు చేయడం/ఆపు చేయడం చేసినట్లయితే బీఎఫ్ఎల్ రుణగ్రహీత (లు) యొక్క విషయంలో కూడా ప్రైవేట్ సేల్ ద్వారా జ్యువెలరీని విక్రయించే హక్కు బీఎఫ్ఎల్ కు ఉంది. మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీరు మమ్మల్ని ఈ మెయిల్ ఐడీ పై సంప్రదించవచ్చు - gold.auction@bajajfinserv.in

(17-08-23) చౌటుప్పల్; P56MGOL4649465. వరంగల్ జిఎల్; P04IGOL4855239. వరంగల్ జిఎల్ రెండు; PB55GOL4853851, 4845506, 4832611, 4732447, 4679629. యెల్లందు; P20QGOL4794987, 4784934, 4751878, 4726556, 4695291. (18-08-23) ఖమ్మం; P546GOL4854842, 4822140, 4813463, 4803816, 4794841, 4783462, 4771240, 4752554, 4712516, 4703316. ఖమ్మం జిఎల్; PB54GOL4847232, 4788522, 4753070, 4736582, 4704696, 4704748. కోరుట్ల; PV44GOL4849238, 4771278, 4725059, 4702433, 4681038. కొత్తగూడెం; P7B6GOL4857613, 4783356, 4788939, 4767586, 4734858. మహబూబాబాద్ టీఎల్; P89HGOL4816736, 4794683, 4704667, 4688272. మహబూబ్‌నగర్; P551GOL4787271, 4732957. మంచిర్యాల; P544GOL4872556, 4864195, 4823844, 4806135, 4805474, 4794995, 4743770, 4672713, 4645384. మణుగూరు; P21QGOL4875327, 4721883, 4702571, 4688827, 4650012. మెదక్ టిఎల్; P92HGOL4771890, 4770643, 4773299, 4745713, 4744142, 4724536, 4721835, 4722486, 4677474, 4643258. మిర్యాలగూడ; P7B7GOL4873609, 4726293, 4660002, 4641807, 4643206, 4638612. నాగర్‌కర్నూల్; P21DGOL4846152, 4802729, 4793090, 4702687, 4702556, 4695651, 4650326. నల్గొండ; P558GOL4876605, 4832766, 4807543, 4743669. నర్సంపేట; P23DGOL4787932. నిర్మల్; PU60GOL4845148, 4784015, 4775102, 4753805, 4752104, 4649601, 4637734. నిజామాబాద్; P561GOL4873919, 4844194, 4793647, 4723404, 4721837, 4695290, 4697214, 4688436, 4685142, 4676601, 4656884, 4651629, 4644246. నిజామాబాద్ జిఎల్; PB94GOL4847698, 4831156, 4734583, 4696316. పటాన్‌చెరు; PY29GOL4734132, 4643557. పెద్దపల్లె; PZ33GOL4835525, 4756333, 4742475, 4690284, 4638883. రామగుండం; P6W4GOL4875215, 4793771, 4755425, 4743009, 4637963. సదాశివపేట; P91HGOL4806317, 4793599, 4736817, 4676837, 4669047. షాద్‌నగర్; P22DGOL4847864, 4733301, 4688825. సంగారెడ్డి; P4D3GOL4854312, 4847549, 4783621, 4770972, 4734359, 4702552, 4689836, 4648963. సత్తుపల్లి; P94HGOL4873491, 4859198, 4858915, 4845986, 4805353, 4805531, 4783468, 4776037, 4724523, 4685498, 4671706, 4658090, 4642236. శంషాబాద్; PY30GOL4798364, 4774100, 4771462, 4754182, 4686315, 4659040, 4653649. సిద్దిపేట్; PU57GOL4866345, 4864204, 4752531, 4742277. వనపర్తి; PU55GOL4755448, 4704556, 4668138. వరంగల్; P592GOL4865220, 4847576, 4848126, 4847328, 4834542, 4803835, 4797373, 4783247, 4770767, 4734736, 4723185, 4715545. (19-08-23) భూపాలపల్లి; PZ34GOL4831930. గద్వాల్; P4J7GOL4751853, 4723106, 4669745, 4668616, 4641432. గజ్వేల్; P99CGOL4662912. హాలియా; P96UGOL4864209, 4854001, 4847212, 4821986, 4806978, 4805723, 4787652, 4772544, 4677459, 4641199, 4641085. ఇబ్రహీంపట్నం; P19WGOL4865175, 4814101, 4686672. జగిత్యాల; PU61GOL4866764, 4864713, 4727943, 4685260. జనగాం; PZ29GOL4863405, 4770958. కాగజ్‌నగర్; P71MGOL4875037, 4855273, 4855775, 4839326, 4822999, 4804905, 4804043, 4772128, 4751957, 4722934, 4685929, 4672601, 4638359. కామారెడ్డి జిఎల్; P86QGOL4873363, 4853626, 4855888, 4853583, 4847818, 4849839, 4832278, 4823050, 4822654, 4813779, 4802890, 4803505, 4786416, 4775756, 4765127, 4761408, 4763829, 4735114, 4724385, 4712166, 4713467, 4704279, 4703041, 4703470, 4696447, 4690094, 4687989, 4688502, 4681678, 4676442, 4671845, 4651706, 4641429, 4645631, 4642313. కరీంనగర్; P5656GOL4830611, 4724659, 4676620. (22-08-23) ఆదిలాబాద్; PV97GOL4873765, 4864539, 4853836, 4831620, 4805522, 4805046, 4793516, 4793601, 4774249, 4763627, 4733179, 4702845, 4670789. ఆర్మూర్ జిఎల్; PB56GOL4876701, 4863297, 4832720, 4832056, 4835188, 4794545, 4722299, 4712278, 4651652. బాన్సువాడ; P55MGOL4726105. భద్రాచలం; PX73GOL4825560, 4812836, 4815957, 4802949, 4788064, 4765857, 4762632, 4667156, 4643631. భోధన్; P90HGOL4796639, 4772731, 4763877, 4753619, 4753790, 4753885, 4743557, 4743858, 4735584, 4721902, 4716430, 4703300.

**బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్**

**భారత్ డైనమిక్స్ లిమిటెడ్**
(రక్షణ మంత్రిత్వశాఖ యొక్క భారత ప్రభుత్వ సంస్థ)
**CIN :-L24292TG1970GOI001353**
**కార్పొరేట్ కార్యాలయం :** గచ్చిబౌలి, హైదరాబాద్-500032. **నమోదిత కార్యాలయం :** కంచన్‌బాగ్, హైదరాబాద్: 500058
**టెలి :** 040-23456145; **ఫ్యాక్స్ :** 040-23456110; **ఇ-మెయిల్:** investors@bdl-india.in; **వెబ్‌సైట్ :** www.bdl-india.in

**30వ జూన్ 2023తో ముగిసిన త్రైమాసిక కాలానికి ఆడిట్‌కాని ఆర్థిక ఫలితాల స్టాండ్ ఎలోన్ యొక్క సంగ్రహం** (రూ.లక్షలలో)

| క్ర. సం. | ముఖ్య వివరాలు | త్రైమాసిక ముగింపు 30.06.2023 (ఆడిట్‌కానివి) | త్రైమాసిక ముగింపు 31.03.2023 (గమనిక 4 రిఫర్) | త్రైమాసిక ముగింపు 30.06.2023 (ఆడిట్‌కానివి) | వార్షిక ముగింపు కొరకు 31.03.2023 (ఆడిట్‌అయినవి) |
|---|---|---|---|---|---|
| 1. | ఆపరేషన్స్ నుండి మొత్తం రాబడి | 29772.09 | 79825.71 | 69479.94 | 248939.25 |
| 2. | ఆ కాలానికి నికర లాభం/(నష్టం)(పన్ను మినహాయింపు మరియు /లేదా అసాధారణ ఐటమ్‌లు ఎదుటగా) | 5714.11 | 20581.26 | 5333.76 | 48180.35 |
| 3. | ఆ కాలానికి నికర లాభం/ (నష్టం/(పన్ను ముందు మినహాయింపు తర్వాత మరియు /లేదా అసాధారణ ఐటమ్‌ల తరువాత) | 5714.11 | 20581.26 | 5333.76 | 48180.35 |
| 4. | నికర లాభం/ (నష్టం) పన్ను తర్వాత కాలం కొరకు (మినహాయింపు తర్వాత మరియు/లేదా అసాధారణ ఐటమ్‌లు) | 4181.69 | 15275.89 | 3985.76 | 35217.49 |
| 5. | ఆ కాలానికి మొత్తం సమగ్రమైన రాబడి (లాభం/నష్టం ఇమిడి ఉన్నది) ఆ కాలానికి (పన్ను తర్వాత) మరియు ఇతర సమగ్ర రాబడి (పన్ను తర్వాత) | 3797.80 | 15293.36 | 4303.35 | 35397.24 |
| 6. | ఈక్విటీ షేర్ క్యాపిటల్ (ఒక్కొక్క షేర్‌కు రూ.10/- యొక్క ఫేస్ వేల్యూ) | 18328.12 | 18328.12 | 18328.12 | 18328.12 |
| 7. | గత సంవత్సరం యొక్క ఆడిట్ అయిన బ్యాలెన్స్ షీట్‌లో చూపిన విధంగా ఇతర ఈక్విటీ. | - | - | - | 302821.65 |
| 8. | ఒక్కొక్క షేర్ ఆర్జనలు (ఒక్కొక్కటి-రూ.10/-యాన్యువలైజ్డ్ కానివి) కొనసాగుతున్న మరియు నిలిపి వేయబడిన ఆపరేషన్‌ల కొరకు బేసిక్ మరియు డైల్యూటెడ్ (రూ.లలో) | 2.28 | 8.33 | 2.17 | 19.22 |

**గమనికలు:**
1. కంపెనీకి అనుబంధ సంస్థలు/సంఘాలు/ఉమ్మడి వ్యాపారాలు లేవు.
2. 25 మే 2023న నిర్వహించబడిన సమావేశంలో 2022-23 ఆర్థిక సంవత్సరానికి ఈక్విటీషేర్‌కు రూ.1.20 ఫైనల్ డివిడెండ్, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్‌లు సిఫార్సు చేసారు.
3. 04 ఆగస్టు 2023న నిర్వహించబడిన సమావేశంలో, ఆర్థిక ఫలితాల యొక్క పైన పేర్కొనబడిన స్టేట్‌మెంట్, ఆడిట్ కమిటీచే రివ్యూ చేయబడి మరియు బోర్డ్ ఆఫ్ డైరెక్టర్‌ల ఆమోదం పొందింది.
4. 31 మార్చి 2023తో ముగిసే త్రైమాసిక సంఖ్యలు, పూర్తి ఆర్థిక సంవత్సరం 31 మార్చి 2023 యొక్క ఆడిట్ అయిన సంఖ్యలకు మరియు 31 డిసెంబర్ 2022 వరకు ఆడిట్ కాని సంఖ్యలకు మధ్య బ్యాలన్సింగ్ సంఖ్యలయి వుంటాయి.
5. ప్రస్తుత కాలపు సంఖ్యలతో సరిపోల్చు కోవడానికి వీలుగా గత కాలపు సంఖ్యలను ఎక్కడ అవసరమైతే అక్కడ రీగ్రూప్‌లు మరియు రీక్లాసిఫైడ్ చేయబడినవి.
6. పైన పేర్కొన్న ఆర్థిక ఫలితాలు, కంపెనీల (ఇండియన్ ఎకౌంటింగ్ స్టాండర్డ్స్) నిబంధనలు 2015 (సవరించబడినట్లుగా)తో కలిపి చదువబడే కంపెనీల చట్టం 2013 యొక్క సెక్షన్ 133 క్రింద నోటిఫై అయిన ఇండియన్ ఎకౌంటింగ్ స్టాండర్డ్స్ **(Ind AS)** ప్రకారం తయారు చేయబడినవి.
7. సెబి **(SEBI)** (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్ 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్‌ఛేంజ్‌ల వద్ద దాఖలైన ఆడిట్ కాని ఆర్థిక ఫలితాల యొక్క వివరమైన ఫార్మేట్ యొక్క సంగ్రహం పైన పేర్కొనబడింది. 30 జూన్ 2023తో ముగిసే త్రై మాసికంకు ఆడిట్‌కాని ఆర్థిక ఫలితాల యొక్క పూర్తి ఫార్మేట్, స్టాక్ ఎక్స్ఛేంజ్ యొక్క వెబ్‌సైట్ **www.bseindia.com** పైన మరియు **www.nseindia.com** మరియు కంపెనీ వెబ్‌సైట్ **www.bdl-india.in** వద్ద కూడ అందుబాటులో ఉన్నాయి.

భారత్ డైనమిక్స్ లిమిటెడ్ తరపున
సం/-
**Cmde** ఎ.మాధవరావు (రిటైర్డ్.)
చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్
**(DIN: 09808949)**

ప్రదేశం : హైదరాబాద్
తేదీ : 04.08.2023

వార్త


ముందుచూపు మరీ మించకూడదు, అసలే లోపిస్తే తెలివి తక్కువ అవుతుంది.

-సెసిల్

# మద్యాన్ని పారద్రోలే మార్గమే లేదా?

ధర్మాధర్మాలు తెలియవని కాదు. ఒకటి ఒంటబట్టడం లేదు. మరొకటి వదిలి పెట్టడం లేదు అన్నట్లుగా ఉంది మద్యం విషయంలో పాలకులు వ్యవహరిస్తున్న తీరు.మద్యం వల్ల ఎన్ని అనర్థాలు జరుగుతున్నాయో,ఎన్ని లక్షల కుటుంబాలు ఈ మద్యంరక్కసి కోరల్లో చిక్కుకొని చితికి పోతున్నాయో పాలకులకు తెలియందికాదు. కోట్లాదిమంది ఆరోగ్యంపై మద్యం పంజా విసురుతుందనే విషయం తెలియనివారులేరు. అయినా పాలకులు ఈ వ్యాపారాన్ని వదిలిపెట్టలేకపోతున్నారు. మద్యాదాయమే మహాప్రసాదంగా భావించే దురదృష్టపు రోజులు దాపురించాయి. దేశంలో పెరుగుతున్న నేరాలు, ఘోరాలకు మద్యం ప్రధాన కారణాల్లో ఒకటనేది కాదనలేని వాస్తవం. మానవ జాతిని పట్టిపీడిస్తున్న ఈ రక్కసిని పారద్రోలేందుకు గతంలో ఎన్నో ప్రయత్నాలు జరిగాయి. మహాత్ముడు జాతికి అందించిన అమృతసందేశం ఈ మహమ్మారిని కూకటివేళ్లతో పీకివేయాలనేది. కానీ యేడాదియేడాదికి మహాత్ముని వర్ధంతులు, జయంతులు క్రమం తప్పకుండా అట్టహాసంగా చేసుకునే నాయకులు మద్యాన్ని ప్రోత్సహించి పెంచి పోషిస్తున్నారంటే ఏమనుకోవాలి? మద్యం తాగండి, ఆదాయాన్నిపెంచండి అంటూ ప్రభుత్వాలే తాగిస్తున్నాయంటే పరిస్థితి ఎంత దిగజారిందో అర్థం చేసుకోవచ్చు. ఆదాయం కోసం ఇదంతా చేస్తున్నామని చెప్పొచ్చు.సంపాదనకు ఎన్నో మార్గాలున్నాయి. వ్యక్తులు కానీ, సంస్థలు కానీ అందులో ప్రజలచేత ఎన్నికైన ప్రజా ప్రభుత్వాలపై మరెంతో బాధ్యత ఉంటుంది. ఒకపక్క వేలాది కోట్లరూపాయలు ప్రజాసంక్షేమం కోసం వారి అభ్యున్నతికి ప్రధానంగా ఆరోగ్యానికి ఖర్చుపెడుతూ మరొకపక్క మద్యం సేవించి ఆరోగ్యాన్ని పణంగా పెట్టే విధంగా ప్రభుత్వాలే వ్యవహరిస్తే ఎవరిని నిందించాలి? ఇదంతా ఒక ఎత్తైతే మద్యంమత్తులో జరుగుతున్న నేరాలు ఘోరాలు అన్నీఇన్నీకావు. మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు, హత్యలు తదితర నేరాల్లో నిందితుల్లో తొంభైశాతంపైగా మద్యంమత్తులో ఉన్నవారే. ఢిల్లీలో జరిగిన నిర్భయ కేసుకానీ, ఆ తర్వాత దేశవ్యాప్తంగా జరుగుతున్న అనేక అత్యాచారాల కేసుల్లో నిందితులు మత్తులో తూగుతున్నవారే. తాగి వచ్చి చేసే వేధింపులు భరించలేక ఓ ఇల్లాలు భర్తనే మట్టుపెట్టి నేరుగా పోలీసుస్టేషన్ లో లొంగిపోతున్న సంఘటనలు తరచుగా జరుగుతున్నాయి. మొన్న కనీ పెంచిన కుమారుడే మద్యం తాగేందుకు డబ్బులు ఇవ్వాలని తల్లిదండ్రులను పెడుతున్న హింసలు, వేధింపులు తట్టుకోలేక ఆ తల్లి దండ్రులే ఆ యువకుడిని కొట్టిచంపారు. ఇక ప్రమాదాల విషయాలు చెప్పక్కర్లేదు. దేశవ్యాప్తంగా జరుగుతున్న ప్రమాదాల్లో అధికశాతం మద్యం మత్తులో ఉన్న వాహన చోదకుల కారణంగానే జరుగుతున్నాయి. అన్నెంపున్నెం ఎరగని అమాయకులను బలితీసుకుంటున్నారు. లక్షలాది కుటుంబాల్లో చిచ్చుపెడుతున్నారు. నగరాల్లో యువత మద్యంమత్తులో తూగుతూ మితిమీరిన వేగంతో ఎంతమందిని పొట్టనపెట్టుకుంటున్నారో, ఎన్ని కుటుంబాల్లో అగ్ని రగులుస్తున్నారో చెప్పక్కర్లేదు. ఆ కుటుంబాలు దుఃఖసాగరం నుండి యేళ్లతరబడి కోలుకోలేకపోతున్నాయి. ఎవరెన్ని సంతాపాలు తెలిపినా, ఓదార్పు మాటలు చెప్పినా పోయిన ప్రాణాలు తిరిగిరావు. వారి గర్భశోకాన్ని తీర్చలేవు. ఆ మధ్య హైదరాబాద్‌నగరంలో పగలంతా పనితో అలసిపోయిరోడ్డుపక్కనే ఉన్న చిన్న గుడిసెలో నిద్రిస్తున్న యువకుడిని తాగినమత్తులో కారునడిపిపొట్టన పెట్టుకున్నాడు ఒక కిరాతకుడు. భర్తను కోల్పోయిన ఆ ఇల్లాలి దుఃఖాన్ని మాటల్లో తీర్చగలమా? ఇలాంటి సంఘటనలు ఒకటి,రెండు కాదు. దేశవ్యాప్తంగా వేలల్లో జరుగుతున్నాయి. ఆ మధ్య హైదరాబాద్ నడి బొడ్డులో పట్టపగలు అందరు చూస్తుండగా మద్యం మత్తులో జరిగిన ప్రమాదంలో చిన్నారితోసహా ముగ్గురు ప్రాణాలు కోల్పోవడంతో అందరి హృదయాలను కలచి వేసింది. పెద్దఎత్తున చర్చ జరిగింది. భవిష్యత్‌లో ఇటు వంటివి పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటామని పాలకపెద్దలు ప్రకటనలు చేశారు. ఆ తర్వాతకూడా యధావిధిగా జరుగుతున్నాయి. ఔటర్ రింగ్‌రోడ్‌లో కొందరు మద్యంమత్తులో చేస్తున్న మోటా రుసైకిల్, కార్ల విన్యాసాలు ఎందరిని బలితీసుకుంటు న్నాయో ఒక్కసారి మనసుపెట్టి ఆలోచించాలి. ప్రమాదాల్లో శాశ్వతంగా అంగవికలురై కుటుంబ సభ్యులకు భారమై దుర్భర జీవితం సాగిస్తున్న అభాగ్యులు ఎందరో ఉన్నారు. రోడ్లు అభివృద్ధికి సోపానాలు అంటారు. కానీ రోడ్లు అభివృద్ధిచెందే కొద్దీ ప్రమాదాల సంఖ్య కూడా పెరిగిపోతున్నది. అత్యాధునిక, సాంకేతిక పరిజ్ఞానంతో తయారు చేసిన వాహనాలు కూడా ఈ మద్యం తాగి నడపడం వల్ల మృత్యువు కూపాలుగా మారిపోతున్నాయి. ఇన్ని అనర్థాలకు మూలమైన మద్యాన్ని పారద్రోలేందుకు పాలకులకు మనసు ఒప్పుకోకపోవడం దురదృష్టకరం. మద్యపానం నిషేధం విషయంలో ఆచరణలో ఎన్నో కష్టాలున్నాయని పొరుగు రాష్ట్రాల్లో నిషేధించకుండా తెలుగు రాష్ట్రాల్లో నిలిపివేస్తే ఆశించిన ప్రయోజనాలు చేకూరవనేది ఒక వాదన. అది వాస్తవమే కావొచ్చు. అక్కడ నుంచి మద్యంవ్యాపారులు నిషేధించిన రాష్ట్రాలకు తరలించవచ్చు. కానీ ఇది ఎక్కడో ఒక దగ్గర మొదలు కావాలి. మన తెలుగు రాష్ట్రాల్లో ఎందుకు కాకూడదో ఆలోచించాలి. దశలవారీగా మద్యం వినియోగాన్ని తగ్గిస్తామని హామీ ఇచ్చిన నేతలు కొందరు అందుకు విరుద్ధంగా దశలవారీగా మద్యం వ్యాపారాన్ని పెంచుతున్నారు. చీప్‌లిక్కర్ పేరుతో బెల్టుషాపుల ద్వారా గ్రామగ్రామాలకే కాదు శివారుపల్లెలకు కూడా చేరుతున్నాయి. మొత్తం మీద మద్యం రక్కసి అదుపు తప్పుతున్నది. మద్యంతో చితికిపోతున్న కుటుంబాల ఆవేదన పాలకులకు అర్థంకాకపోవడం దురదృష్టకరం.

స్నేహితుడైనప్పటికి అవినీతిపరుడైతే సలహాదారునిగా వినియోగించుకోరాదు.



చాణక్యుడు

కన్పించే శత్రువు శాపంలా అన్పించవచ్చు. కాని నటించే మిత్రుడు శత్రువుకన్నా ప్రమాదకరం.



జాన్‌గే

## ప్రజావాక్కు



### సామాజిక భద్రత కల్పించాలి

సామాజిక భద్రతలో భాగంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక పథకాల కింద దేశంలోని వయోధికులకు వితంతువులకు ఒంటరి మహిళలకు దివ్యాంగులకు, ఇతరులకు వారు ఇతరులపై ఆధారపడకుండా ఉండటానికి సగౌరవంగా జీవనయానం సాగించడం కోసం కొంతమొత్తం ప్రతినెల చెల్లిస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం ఆసరా పథకంకింద ప్రతినెల 2016 రూపాయలు ఏవిధమైన ఆసరాలేని వ్యక్తులకు చెల్లిస్తున్నది. బొగ్గు ఉద్యోగులు దేశీయంగాబొగ్గు డిమాండ్‌ను తీర్చడం, దేశంలోని అన్ని గృహాలను విద్యుదీకరించడానికి దిగుమతిని తగ్గించడం వంటి సవాళ్లను స్వీకరిస్తున్నారు. ఇది ప్రభుత్వం ఆశించిన విధంగా పెరుగుతోంది. బొగ్గు మైనింగ్ చాలా ప్రమాదకరమైన ఉద్యోగం. ఇక్కడ ప్రతిరోజూ మైనింగ్ పరిస్థితి మారుతుంది. జీవితం ఎల్లప్పుడూ ప్రమాదంలో ఉంటుంది. కరవుభత్యంతో కూడుకున్న పెన్షన్ చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలి.

-దండంరాజు రాంచందర్‌రావు, హైదరాబాద్

### గీతకార్మికులను ఆదుకోవాలి

కొన్ని వందల సంవత్సరాల క్రితం ఏర్పడింది కల్లుగీత వృత్తి. దీనినే నమ్ముకొని ఇప్పటికి కొన్ని వేల కుటుంబాలు జీవనం కొనసాగిస్తున్నాయి. నేడు గీతన్నల బతుకులకు భరోసా కరవై వృత్తికి రక్షణలేకపోయింది. నేటి గీతకార్మికుల స్థితిగతులు ఛిద్రమై, అస్తవ్యస్తంగా ఉన్నాయి.గౌడకులవృత్తి అధమపాతాళంలో పడిపోయింది. అనాదిగా వస్తున్న గీతవృత్తిని సవ్యంగా చేసుకునే విధంగా ప్రభుత్వాలు వృత్తిరక్షణ కల్పించాలి. ప్రతి గౌడసొసైటికీ 15ఎకరాల భూమిని కేటాయించి తాటి, ఈత వనాల పెంపకానికి నీటివసతి కల్పించాలి. హైబ్రీడ్ చెట్లు ఉచితంగా పంపిణీ చేయాలి. ప్రమాదవశాత్తు మరణిస్తే పదిలక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి. గీతకార్మికునికి వృత్తిపరంగా ఐదువేల రూపాయల పింఛన్ ఇవ్వాలి.గౌడకార్పోరేషన్‌లు ఏర్పాటు చేసి గౌడ యువతకు చేయూతనివ్వాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### నామమాత్రపు క్రీడా ప్రాంగణాలెందుకు?

తెలంగాణ ప్రభుత్వం ప్రతి గ్రామానికి ఒక క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటుచేసింది. కానీ అదిపూర్తిస్థాయిలో దాని లక్ష్యాన్ని చేరేందుకు చాలా దూరంలో ఉంది. క్రీడా ప్రాం గణం అనేబోర్డు ఉన్నకమాన్లు మాత్రమేమనకు ప్రతి గ్రామం లో కనిపిస్తాయి. కానీ ఆ బోర్డు వెనుక గుట్టలు బండలు చెట్లు ఇటువంటి వాటి ముందు బోర్డు పెట్టడం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదు.

-ముక్కపల్లి సాగర్, సిద్దిపేటజిల్లా

### అధ్వాన్నంగా మధ్యాహ్నభోజనం పథకం

ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన మధ్యాహ్నభోజన పథకం అధ్వాన్నంగా సాగుతోందన్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి.సరిగ్గా ఉడకని గుడ్లు, నీళ్లపాలు, పురుగుల అన్నం, కల్తీపప్పు,నూనెలతో వంటకాలు చేస్తుండడం వలన విద్యార్థులు అనారోగ్యానికి గురవుతున్న ఘటనలు అనేకం. విద్యార్థులందరూ చదువుకోవడంతోపాటు పోషకాహారలోపాన్ని నివారించడం దీని లక్ష్యం.కాని ప్రభుత్వం నిర్లక్ష్యంతో లక్ష్యాలు నీరుగారుతున్నాయి.పథకం మొక్కుబడిగా సరిపడా డబ్బులు రాకపోవడం, పెంచిన వేతనాలు చెల్లించకపోవడంతో వంట కార్మికులు నిరసనలు వ్యక్తంచేస్తుండడంతోపాటు విధినిర్వహణలో నిర్లక్ష్యపూరిత వైఖరి అవలంబిస్తున్నారు. ప్రభుత్వం తక్షణం కల్పించుకొని ఈ పథకం సజావుగా సాగేలా తగు చర్యలు తీసుకోవాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### చర్చలు లేని సభలెందుకు?

ప్రజల పన్నులతో నడిచే సభలో సభ్యులు సమయాన్ని వృధా చేయడం పన్నులు తప్పుదారి పట్టడం లేదా? దేశంలో సమస్యలు ఎప్పుడూ ఉంటాయి.వాటికి అంతులేదు.వాటిని సమగ్రంగా చర్చించి సరైన పరిష్కారం తీసుకురావడం పార్లమెంట్ విద్యుక్త ధర్మం. రాజకీయాలకు అతీతంగా ప్రజల శ్రేయస్సు కోసం, దేశ అభివృద్ధికోసం ప్రతి సభ్యుడు చిత్తశుద్ధిగా సేవలు అందించినప్పుడే ప్రజాస్వామ్యదేవాలయం, పార్లమెంటు పావనమవుతుంది. మణిపూర్ హింస కావచ్చు. లేదా ఇతర రాష్ట్రాల అల్లర్లుకావచ్చు. మరి ఏ సమస్యలైనా కావచ్చు. సమస్యలకు పరిష్కార దిశగా అడుగులు వేయాలి. ప్రతి సభ్యుడు, ప్రతి రాజకీయ పార్టీ,మాజీ రాజ్య సభ అధ్యక్షులు వెంకయ్యనాయుడు గారు ఎప్పుడూ చెప్పేవారు సమస్యలపై చర్చ, వాదనలు, నిర్ణయాలు తీసుకోవడం ప్రతి సభ్యుని బాధ్యత అని. కేవలం ఎదుటి పార్టీని అస్పృహించుకొని, అసహనంతో పార్లమెంటు అమూల్య సమయాన్ని వృధా చేయడం, ప్రజల డబ్బును పనిలేకుండా తీసుకోవడం సభ్యులకు భావ్యంకాదు.

-డాక్టర్ జయప్రకాశ్‌రెడ్డి, నల్గొండ

### భయం ఎందుకు?

పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో లోపాలు, వైఫల్యాలపై పత్రికల్లో అనేక కథనాలు వస్తున్నాయి.అదేంలేదు అంతా సవ్యంగానే ఉందంటూ ప్రాజెక్టు అధికారులు వివరణ ఇస్తున్నారు.మరి వాస్తవాలు తెలుసుకోవడానికి ప్రధాన ప్రతిపక్షం ప్రాజెక్టును సందర్శించడానికి వస్తే పోలీసుల చేత వారిపై దౌర్జన్యం చేయించి పోలీసు స్టేషన్‌కు తరలించడం అవసరమా?ఇదేం పారదర్శకత?.

-జి. శ్రీహరి, పోతునూరు, ఏలూరుజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# పులులకు కొరవడుతున్న రక్షణ!

*స్వాతంత్య్రం వచ్చే నాటికి దేశంలో నలభైవేలకుపైగా ఉన్న పులుల సంఖ్య 1972 ప్రాంతానికి మూడువేల పులులకు తగ్గిపోయింది. అప్పటికే పులుల్లో కొన్ని జాతులు అంతరించిపోయాయి. ఈపరిస్థితి ఇలాగే కొనసాగితే అసలు పులుల జాతే ఆనవాలు లేకుండా అంతరించిపోతుందని ఆందోళనలు వ్యక్తం కావడంతో ఆనాటి ప్రధాని ఇందిరాగాంధీ వన్యప్రాణుల సంరక్షణ చట్టాన్ని 1972 సంవత్సరంలో ప్రవేశపెట్టారు. వేటాడటం నిషేధించడంతోపాటు పులుల పెంపుదలకు కొన్ని ప్రత్యేక పథకాలు చేపట్టారు.*

దామెర్ల సాయిబాబా

దేశంలో వన్యప్రాణుల సంరక్షణకు యేటా వేలాది కోట్ల రూపాయలు ప్రజాధనం వెచ్చిస్తున్నా కొందరు అధికారుల అవినీతి, నిర్లక్ష్యం, వీటన్నింటిని మించి రాజకీయజోక్యంతో నిరుపయోగమవుతున్నాయి. అరణ్యాలను స్మగ్లర్లు, వేటగాళ్లకు వదిలి కొందరు అధికారులు జనారణ్యాలకే పరిమితం కావడంతో కాకులు దూరని కీకారణ్యాలుగా పేరొందిన ఎన్నో అడవులు మైదానాలుగా మారిపోతున్నాయి. ఈ అడవులనే స్థావరాలుగా చేసుకొని వాటి ఆధారంగానే జీవనం సాగిస్తున్న పెద్దపులులు, చిరుతపులులు, దుప్పులు, జింకలు, కనుజులు, అడవి పందులు, ఇలా ఒక్కటేమిటి సమస్త వన్యప్రాణులు వేటగాళ్లబారి నుండి తప్పించుకోలేక కాల గర్భంలో కలసిపోతున్నాయి. అన్నింటికంటే ముఖ్యంగా వన్య ప్రాణుల్లోకెల్లా పెద్దపులి ఆకర్షణీయమైన జంతువు. పులి ధైర్యా నికి, శక్తికి ప్రతీకగా చెపుతారు. ప్రపంచవ్యాప్తంగా పులులలో ఉన్న తొమ్మిది ఉపజాతుల్లో కాస్పియన్, జావా, బాలి జాతులు ఇప్పటికే కనుమరుగైనాయి. బెంగాల్, సైబీరియా, సుమత్రా పులు లు గుర్తింపు స్థాయిలో ఉన్నట్లు చెపుతున్నారు. ఒకప్పుడుతూర్పు, దక్షిణ ఆగ్నేయాసియా ప్రాంతమంతా విస్తరించి ఉన్న పులులు నేడు భారత్, రష్యా, నేపాల్, చైనా, బంగ్లాదేశ్, భూటాన్, మలేసియా, మయన్మార్, థాయిలాండ్, ఇండో నేషియా, కంబో డియా, లావోస్, వియాత్నంలకే పరిమితమైయ్యాయి. 20వశతా బ్దం ఆరంభంలో ప్రపంచవ్యాప్తంగా లక్షకు పైగా ఉన్న పులుల సంఖ్య ప్రస్తుతం నాలుగువేలకు పడిపోయింది. పరిస్థితి ఇలాగే కొనసాగితే పులులు పూర్తిగా అంతరించే ప్రమాదం ఉందని, ఉన్న జాతులను గుర్తించి 2022 నాటికి రెట్టింపు చేయాలని 2010 రష్యాలో జరిగిన ప్రపంచ వ్యాఘ్ర సదస్సులో నిర్ణయించారు. భారతదేశంలో కూడా పులుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. అదికూడా కేంద్రప్రభుత్వం పులుల సంరక్షణ, పెంపుదల కోసం టైగర్ ప్రాజెక్టులు పెట్టి వేలాది కోట్ల రూపాయలు వెచ్చించి ప్రోత్సహిస్తుంటూనే ఈ పరిస్థితి ఉంది. అన్నింటికంటే చీతా సంతతి దాదాపు అంతరించే పరిస్థితికి చేరుకున్నది. దేశంలో 1952లో చివరిగా చీతా కన్పించిందని ఆ తర్వాత ఎక్కడా దాని జాడలేకపోవడంతో అంతరించిన జాతిగా కేంద్రం ప్రకటించింది. ఇటీవల భారత్‌లో చీతా జాతిని అభివృద్ధి చేసేందుకు ప్రాజెక్టు చీతాలో భాగంగా ఆఫ్రికా నుంచి ఇరవై చీతాలను మధ్యప్రదేశ్‌లోని కునో నేషనల్ పార్కుకు కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చింది. సమీబియా నుంచి ఎనిమిది చీతాలు, దక్షిణాఫ్రికా నుంచి పన్నెండు చీతాలను రెండు దఫాలుగా కేంద్రం భారత్‌కు వచ్చాయి. ఈ యేడాది మార్చి 27లో అందులో ఒక చీతా అనారోగ్యకారణాలతో మరణించగా, మరొక చీతా ఏప్రిల్ 13న, మే9న మరొకచీతా ఇలా వరుసగా మొన్న బుధవారం మరొక చీతా మరణించింది. ఇలా తొమ్మిది చీతాలు మృత్యువాతపడ్డాయి. ఈ మరణాలకు రకరకాల కారణాలున్నాయని చెప్తున్నా స్పష్టంగా పేర్కొనలేకపో తున్నారు. వాస్తవంగా చూస్తే మన దేశంలోనే అధికపులులు నివసించేవి. భారతే వాటికి అనుకూలమైన ప్రదేశంగా చెపుతారు. కానీ ఇక్కడ వాటికి భద్రత కరువైంది. అడవుల్లో ఉన్న పులుల వధ నిరాటంకంగా జరుగుతున్నట్లు సమాచారం. అంతర్జాతీ యంగా పులుల శరీర భాగాలకు గిరాకీ బాగా పెరిగిపోవడంతో వీటిని ఒకవ్యూహం ప్రకారం మట్టుపెడుతున్నారు. చర్మం, గోళ్లు,రక్తం, కనుగుడ్లు, ఎముకలు, తదితర పదిహేను పులి శరీరభాగా లకు విదేశాల్లో మంచి డిమాండ్ ఉంది. వీటిని మందుల తయారీలో వాడుతున్నట్లు చెప్తున్నారు. మరొక పక్క మూఢనమ్మకాలు. పులి చర్మం మీద కూర్చొని పూజలు చేయడం మంచిదని, అలాగే పులిగోర్లు మెడలో ధరిస్తే భూతప్రేతాలు జోలికి రావనే అపోహలు పులుల వధను ప్రోత్సహిస్తున్నాయి. ఒకప్పుడు ఆహారంకోసం ఆ తర్వాత సరదాగా ప్రారంభమైన వన్యప్రాణుల వేట ఇప్పుడు వ్యాపారంగా మారిపోయింది. ఆదిమానవుడి జీవనం వేటతోనే ఆరంభమైనట్లు చరిత్ర చెబుతున్నది. కేవలం తమ ఆకలి తీర్చుకో వడానికి ఆనాటి ఆదిమానవుడు వేటాడేవాడని చరిత్ర ఆధారాలు వెల్లడిస్తున్నాయి. రాజులకాలంలో వేటను సరదాగానో, తమ ప్రతిష్టకోసం కొనసాగించారు.పులులను వేటాడి చంపితే ఎంతో గౌరవప్రతిష్టలు లభించినట్లు భావించేవారు. విల్లంబులతో నాటుపద్ధతులతో మాటువేసి పులిని వేటాడటం సామాన్య విషయం కాదు. ఇందులో ఎంతో రిస్క్ కూడా ఉంటుంది. అడుగులను బట్టి గుర్తించి, మంచినీటి స్థావరాల


**ఒక్క మాట**

వద్దరోజుల కొద్దీ మాటువేసి మట్టుపెట్టేవారు. ఇందులో కొందరు ప్రాణాలు పోగొట్టుకున్న సంఘటనలు కూడా ఉన్నాయి. 1526 నుండి 1857 వరకు వేట జరిగినట్లు ఆధారాలున్నాయి. ఆ తర్వాత మనదేశానికి వచ్చిన బ్రిటిష్‌వారి కాలంలో తుపాకులు రావడంతో వేట మరింత సుల భతరం అయింది. స్వాతంత్య్రం వచ్చిన తర్వాత వేటకు అడ్డూఅదుపు లేకుండాపోయింది. సంస్థానాధీశులు, దేశ్‌ముఖ్‌లు, జాగీ ర్దారులు పెద్దపెద్ద భూస్వాములు తాము ఎన్ని పులులను వేటాడింది గర్వంగా ప్రకటించుకునేవారు. వాటితలలను వాకిలిముందు పెట్టుకునేవారు. వాటి చర్మాలతో సోఫాసెట్లు చేయించుకునే వారు. అనేక మంది తాము సాగించిన వేటలో మృతిచెందిన పులుల దేహాలతో ఫొటోలు తీయించి ప్రదర్శించేవారు. ఇప్పటికీ కొందరు పెద్దల ఇళ్లలో ఫొటోలు దర్శనమిస్తాయి. ఈ 'షోకు' పెరిగిపోవడంతో వాటికి డిమాండ్ పెరిగి అమ్మకాలు కూడా ఆరంభమయ్యాయి. దీంతో విచ్చలవిడిగా వేట కొనసాగింది. స్వాతంత్య్రం వచ్చేనాటికి దేశంలో నలభైవేలకుపైగా ఉన్న పులుల సంఖ్య 1972 ప్రాంతానికి మూడువేల పులులకు తగ్గిపోయింది. అప్పటికే పులుల్లో కొన్నిజాతులు అంతరించిపోయాయి. ఈ పరిస్థితి ఇలాగేకొనసాగితే అసలు పులుల జాతే ఆనవాలు లేకుండా అంతరించిపోతుందని ఆందోళనలు వ్యక్తం కావడంతో ఆనాటి ప్రధాని ఇందిరాగాంధీ వన్యప్రాణుల సంరక్షణ చట్టాన్ని 1972 సంవత్సరంలో ప్రవేశపెట్టారు. వేటాడటం నిషేధించడం తోపాటు పులుల పెంపుదలకు కొన్ని ప్రత్యేక పథకాలు చేపట్టారు. అందులో భాగంగానే 1973లో దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో 23 టైగర్ ప్రాజెక్టులను ప్రారంభించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో శ్రీశైలంవద్ద ఒక ప్రాజెక్టు ప్రారంభమయింది. ఆ ప్రాజెక్టులపై కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నారు. ఇప్పటివరకు ఆ ప్రాజెక్టులపై కొన్నివేల కోట్లు ఖర్చుపెట్టినా, పెడుతున్నా ఆశించిన ఫలితాలు చేకూరడం లేదు.వాస్తవానికి ప్రతి పులిజంట మూడేళ్లకు నాలుగు పులులను ఉత్పత్తి చేస్తుంది. అందులోసగం బతికినా ఈపాటికి వేలసంఖ్యలో సంతతిపెరగాల్సి ఉంది. కానీ పరిస్థితి అలాలేదు. దానికి వేటతోపాటు, అడవుల నరికివేత కూడా పులులకు ప్రాణసంకటంగా మారింది. పులికి వారానికి ఒక జంతువుకావాలి. అంటే యేడాదికి యాభై నుండి అరవై జంతువులు అవసరం అవుతాయి. అంటే పులి తిరిగే ఆ ప్రాంతంలో కనీసం ఐదారువందల జంతువులు ఉండాలి. ఆ జంతువులు తిని తిరగడానికి అడవులు అవ సరం. అంతేకాదు పులి తన టెరిటరిలోకి వేరేపులిని అడుగు పెట్టనీయదు. అడవులు అంతరించిపోతుండడంతో జింకలు, దుప్పులు లాంటి గిట్టలున్న జంతువులే పులికి ఆహారానికి అవసరమయ్యే వన్యప్రాణుల సంఖ్య కూడా తగ్గిపోతున్నది.అందుకే అవి అప్పుడప్పుడు జనారణ్యంలోకి వచ్చేస్తున్నాయి.దీనికితోడు వేట అదుపుఆజ్ఞ లేకుండాపోయింది. తుపాకులు కూడా వాడాల్సిన అవసరం కూడా తగ్గిపోయింది. పులికి ఆకలి అయినప్పుడు మాత్రమే వేటాడుతుంది. వేటాడిన జంతువును దశలవారీగా తింటుంది. దీన్నిగుర్తించి ఎండ్రిన్ లాంటి విషపదార్థాలను కలిపి పులిని మట్టుపెడుతున్నారు. మరికొందరు మేకనో, గొర్రెనో ఎరగా చేసి దాని కడుపుచుట్టూ ఎండ్రిన్ ఉన్న ప్లాస్టిక్‌సంచులను కట్టి అడవుల్లో నీటివనరులు ఉన్న ప్రాంతాల్లో కట్టివేస్తున్నారు. నీరు తాగడానికో లేక ఎరగా కట్టివేసిన జంతువు అరుపులు విని వచ్చిన పులి దానిపై దాడిచేసి ఎండ్రిన్ వాతపడి మరణిస్తుంది. కరెంటుషాక్ ద్వారాకూడా పులులను హతమార్చుతున్నారు. దేశవ్యాప్తంగా 2012-2019 మధ్య ఎనిమిది ఏండ్లలో 750 పులులు మరణించినట్లు జాతీయ పులుల సంరక్షణ సంస్థ గతంలో ప్రకటించింది.వీటిలో ప్రకృతి విపత్తులకారణంగా 369, అక్రమ వేటకు 168, అసహజ మర ణాలతో 42బలయ్యాయని ఆ సంస్థ ప్రకటించింది. ఆ ఎనిమిది ఏండ్లలో అత్యధికంగా మధ్యప్రదేశ్‌లో 173 పులులు, మహారాష్ట్రలో 125,కర్ణాటకలో 111,ఆంధ్రప్రదేశ్‌లో 7,తెలంగాణలో 5 మృత్యువాతపడ్డాయి. హైదరాబాద్ నడిబొడ్డులో నెహ్రూ జులాజికల్ పార్కులో పటిష్టమైన భద్రత మధ్యఉన్న పులిని చంపి తోలు, ఇతర విడిభాగాలు తీసుకుపోయారంటే ఎంతకు తెగిస్తున్నారో అర్థంచేసుకోవచ్చు. పాలక పెద్దలు ఇప్పటికైనా కళ్లు తెరవాలి. వన్యప్రాణుల అంతర్థానానికి కారణాలు తెలియనివికావు. అవసరం అనుకుంటే చట్టాన్ని సవరించి మరింత కట్టుదిట్టంగా అమలు చేయాలి. అడవులను పర్య వేక్షించాల్సిన అధికారుల కార్యాలయాలు నగరాలకు పరిమితం చేయకుండా ఆయా ప్రాంతాలకు తరలించాలి.ఇతర దేశాలనుండి పులులను తీసుకురావడం ఆహ్వానించదగినదే. కానీమనదేశంలో ఉన్నపులులకు భద్రత కల్పించి వాటి ప్రాణాలను కాపాడాల్సిన గురుతర బాధ్యత పాలకపెద్దలపై ఉంది. ●

# ఆధునిక బానిసత్వంగా మానవ అక్రమ రవాణా

అంకం నరేష్

పేదరికం, నిరక్షరాస్యత వంటి కారణాలు పేదలను అక్రమ రవాణా ఉచ్చులోకి నెడుతున్నాయి. దుర్గామాత అవతారాలుగా కొలిచే ఆడబిడ్డలు సంతలో సరుకుల అక్రమ రవాణాకు బలవుతున్నారు. దేశంలో 80 శాతం అక్రమ రవాణా వ్యభిచారం చుట్టూ నడుస్తుంది. మిగిలిన 20 శాతం వెట్టిచాకిరి, భిక్షాటన, వివాహాలు మొదలైన వాటి కోసం జరుగుతున్నాయని అధ్యయనాలు చాటుతున్నాయి. కఠిన జైలు శిక్షలు, భారీ జరిమానాలు మానవ అక్రమ రవాణాను ఆపలేకపోతున్నాయి. దేశంలో ప్రతి గంటకి 8మంది చిన్నారులు తప్పిపోతున్నారు. నలుగురు లైంగిక వేధింపులకు గురవుతున్నారు. ఇద్దరు అత్యాచారం బారినపడుతున్నారు. దేశంలో బాలికల, మహిళల, అక్రమ రవాణా పెడ ధోరణికి కళ్లెం పడడం లేదు. ఫలితంగా మహిళా సామాజిక భద్రత ఎండమావిగా మారింది. దేశవ్యాప్తంగా ఆడ, మగ పిల్లలు, పెద్దలు అని తేడా లేకుండా అక్రమరవాణా మూడుపువ్వులు ఆరుకాయలుగా కొనసాగుతున్నది. మహిళలను వ్యభిచార రొంపిలోకి పిల్లల్ని వెట్టిచాకిరిలోకి దించుతున్నారు. జాతీయ నేర గణాంక సంస్థ లెక్కల ప్రకారం దేశంలో 2019-21 మధ్యకాలంలో 6111అక్రమ రవాణా కేసులు నమోదు చేయబడ్డాయి. 2021 ఏడాదిలో దేశంలో 2189 కేసులు నమోదు చేయబడ్డాయి. వీటిలో 87 శాతం కేసులకు మాత్రమే చార్జిషీట్ దాఖలు చేయబడ్డాయి.మానవ అక్రమ రవాణాలో తెలంగాణ మొదటి స్థానాన్ని ఆక్రమించింది. ఆ తర్వాత మహారాష్ట్ర, కేరళ,అసోం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో మానవ అక్రమ రవాణా కేసులు ఎక్కువగా నమోదు అవుతున్నాయి. మన రాష్ట్రంలో 2021 యేడాదిలో 347 కేసులు నమోదు చేశారు. 98 శాతం కేసులలో చార్జిషీట్ నమోదు చేశారు. దేశంలో నేషనల్ క్రైమ్‌రికార్డ్స్ ప్రకారం 2021 సంవత్సరంలో



90113 బాలికలు 375058 మంది మహిళలు తప్పిపోయారు. తెలంగాణ రాష్ట్రంలో అదే యేడాదిలో 3214 మంది బాలికలు 9035 మంది మహిళల మిస్సింగ్ కేసులు నమోదయ్యాయి. సెక్స్‌వర్కర్లు, బాలకార్మిక వ్యవస్థ, భిక్షాటన, ఇటుక బట్టీలు వస్త్ర పరిశ్రమ బీడీ పరిశ్రమల్లో వెట్టిచాకిరి, అవయవాల అమ్మకం, డ్రగ్స్ రవాణా కోసం ఈ అక్రమ రవాణా మరింత పెరుగుతున్నది.సమాజం అభివృద్ధి చెందుతున్నా మానవఅక్రమ రవాణా సమస్య సమిసిపోవడం లేదు సరికదా ఎక్కువ అవుతున్నది.ఈ సమస్యను పరిష్కరించడానికి భారత ప్రభుత్వం అనేక చట్టాలను విధానాలను అమలులోకి తెచ్చింది. ఆర్టికల్ 23(1) ప్రకారం భారత రాజ్యాంగం మనుషులు లేదా వ్యక్తుల అక్రమ రవాణా నిషేధించబడింది. అక్రమ రవాణా ముప్పుని ఎదుర్కోవడానికి సమగ్ర చర్యలు తీసుకోవడానికి క్రిమినల్ లా సవరణ చట్టం-2013 అలాగే లైంగిక నేరాల నుండి పిల్లల రక్షణ చట్టం పోస్కో 2012, బాల కార్మికవ్యవస్థ నిర్మూలనకు నూతన బాల కార్మిక సవరణ చట్టం2016, విద్యాహక్కు చట్టం 2009, బాలల న్యాయ చట్టం 2015 మొదలైన చట్టాలను అమల్లోకి తెచ్చిన మానవ అక్రమ రవాణా మిస్సింగ్ కేసులు తగ్గడంలేదు. జిల్లాస్థాయిలో మహిళల హెల్ప్‌డెస్క్, యాంటి ట్రాఫికింగ్ సెల్ అత్యవసర పరిస్థితులకు టోల్‌ఫ్రీ నెంబర్ 112,స్మార్ట్ పోలిసింగ్ వ్యవస్థల ఏర్పాటువలన కొంతమేర అక్రమరవాణా తగ్గినా సమస్య జటిలత పోలేదు. అక్రమ రవాణా ఉచ్చు నుండి అమాయక చిన్నారులను, మహిళలను రక్షించడం కీలకమైన అంశం.ఆదిశగా గుణాత్మక మార్పురావాలి.దీనిని అరికట్టే విధానంపై కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు పౌరులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి ప్రాథమిక విషయాలపట్ల అవగాహనకల్పించాలి. విద్య,వైద్యం,ఉపాధి అవకాశాలు అట్టడుగువర్గాలకు సంపూర్ణంగా అందేలా చేయాలి. స్వచ్ఛందసంస్థలు క్రియాశీలపాత్ర పోషించాలి.వ్యవస్థీకృతసంస్కరణలుచేపట్టి బాలికలపట్ల మహిళలపట్ల సామాజిక దృక్పథాన్ని సానుకూలంగా మార్చినప్పుడే ఆశించిన ఫలితాలు వస్తాయి.●

# హద్దులు దాటుతున్న రాజకీయ విమర్శలు!



మునిగంటి శతృఘ్నచారి

మనకు స్వాతంత్య్రం లభించిన 1947 నుండి మన దేశంలో కేంద్రంలోనూ, రాష్ట్రాల్లోనూ పరిపాలించే రాజకీయ పార్టీలు మారుతూ వచ్చాయి. కాని మొదటి యాభై సంవత్సరాలు కాంగ్రెస్ అధికారంలో ఉంటూ వచ్చింది. ప్రతిపక్షపార్టీలకు ఉభయ కమ్యూనిస్టు పార్టీలు ఉన్నా అవి నామమాత్రంగానే ఉండేవి. ఆ తరువాత జనసంఘ్ అదే భారతీయ జనతాపార్టీగా మారి బలమైన ప్రతిపక్షంగా మారింది. అటల్‌బిహారి వాజ్‌పేయి ప్రతిపక్ష నాయకుడిగా దాదాపు 25 సంవత్సరాలు ఉన్నారు. ప్రధానిని కాని, అధికార పార్టీని కాని ఆయన విమర్శించేటప్పుడు అవి ఎంతో హుందాగా, భావయుక్తంగా, ఆచరణయోగ్యంగా, ఆలోచింప చేసేవిగా ఉండేవి. అంతేకాకుండా చలోక్తులతో కూడి ఉండేవి. అధికార పార్టీ సభ్యులు సైతం ఆనందంగా ఆస్వాదించేవారు. వాజ్‌పేయి విమర్శలకు, ఘాటుగా ప్రతివిమర్శలు చేయాలని కాంగ్రెస్ నాయకుడొకరు పూనుకుంటే ఇందిరాగాంధీ వారించింది. వాజ్‌పేయి విమర్శలు మనకు, మనదేశానికి మేలు చేస్తాయని చెప్పి వారించింది. ఆయన విమర్శలే కాకుండా ప్రశంసించిన సందర్భాలు కూడా ఉన్నాయి. 1971లో పాకిస్థాన్‌పై గెలిచినప్పుడు ఆ తరువాత 14 బ్యాంకులను జాతీయం చేసినప్పుడు ఇందిరాగాంధీని కాంగ్రెస్ పార్టీని మెచ్చుకున్నారు. ఇది అప్పటి విమర్శల తీరు తెన్నులు. మరి ఇప్పుడు రాజకీయ నాయకుల విమర్శలు, తిట్లు బూతులుగా మారాయెందుకు? భాషా సంయుక్త ప్రాతిపదికన రాష్ట్రాలు ఏర్పడ్డప్పుడు మొదటగా ఆంధ్రప్రదేశ్ ఏర్పడింది. అంటే 1956 నుండి 1982 వరకు కాంగ్రెస్ పరిపాలించింది. ప్రతిపక్ష పార్టీలు బలంగా లేకపోవడం చేత కాంగ్రెస్ విమర్శలకు గురికాలేదు. ఇక 1983 నుండి రెండు రాష్ట్రాలు విడిపోయేవరకు అనగా 2014 వరకు కాంగ్రెస్ పరిపాలిస్తే తెలుగుదేశం ప్రతిపక్షంలో ఉండేది. తెలుగుదేశం అధికారంలో ఉంటే కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉండేది. విమర్శలు ఉండేవి. కాని తిట్లు, బూతులు ఉండేవికావు. ఎన్టీరామారావు పార్టీని స్థాపించినప్పుడు కాంగ్రెస్‌వారు వ్యక్తిగత విమర్శలు చేసేవాళ్లు. 'ముఖానికి రంగు పూసుకునే వాడికి రాజకీయాలెందుకు' అని.ఆ విమర్శలు కాంగ్రెస్ వాళ్లకే నష్టం చేశాయి అని చెప్పవచ్చు. ప్రస్తుత రాజకీయ నాయకుల విమర్శలు విషయమై ముందుగా ఆంధ్రప్రదేశ్‌కు వద్దాం. నలుగురైదుగురు నాయకులున్నారు. అందులో ముగ్గురు మంత్రు



లు కూడా ఉన్నారు. ఆ మంత్రుల శాఖలు ఏమిటో ఎవరికి తెలియదు. కాని ప్రతిపక్షం వారిని బూతులతో తిట్టడంలో ఆరితేరినవారు. ఇక ఓ మహిళా మంత్రి అయితే తమ ముఖ్యమంత్రిని అన్న అని సంబోధిస్తుంటారు. ప్రతిపక్షంలో ఉన్న ఎంత పెద్దవారినైనా సరే ఏకవచనంతో విమర్శిస్తుంటుంది. ఇది ఆమె ప్రత్యేకత. మరి తన అనుచరులు ప్రతిపక్షం వారిని తిడుతుంటే ముఖ్యమంత్రి హుందాగా, చిరుమందహాసం ప్రదర్శిస్తుంటారు. ప్రతిపక్షం వాళ్లు ఏమాత్రం తీసిపోరు. వాళ్లు కూడా తిట్లు, బూతులు వాడటం సర్వసాధారణమైంది. ఇక తెలంగాణ విషయానికి వస్తే కొంత వ్యత్యాసం ఉంది. సామాన్య కార్యకర్త నుండి ముఖ్యమంత్రి వరకు అందరూ తిట్లలో సిద్ధహస్తులే. అధికార పార్టీకి దీటుగా, ఘాటుగా కాంగ్రెస్ నాయకులు, బిజెపి నాయకులు కూడా తిట్లలో ఆరితేరినవారే. సభలు, సమావేశాలు మొదలవగానే అధికారపార్టీ అయితే ప్రతిపక్షాలపైన, ప్రతిపక్షాలైతే అధికార పార్టీ నాయకులపై తిట్లపరంపర యధేచ్ఛగా కొనసాగుతుంటుంది. ఒకప్పుడు మంచినీళ్ల బావి దగ్గర మహిళలు తిట్టుకునేవారు. కానీ బూతులు మాట్లాడేవారు కాదు. టీవీలలో, పత్రికలలో రాజకీయ నాయకుల తిట్లు, బూతులు విని పిల్లలు కూడా నేర్చుకుంటారని కొంత మంది జాగ్రత్తపడుతున్నారు. ఇంతకుముందు ముఖ్య మంత్రులు తమ సహచరమంత్రులు, ఎమ్మెల్యేలు ఏవిధంగా ప్రజలకు సేవ చేస్తున్నారు అనేది ఎప్పటికప్పుడు తెలుసుకునేవారు. అటువంటి వారికి విలువ,ప్రాధాన్యం ఇచ్చేవారు.కాని ప్రస్తుతం పరిస్థితులు మారాయి.తనను కాని, అధికార పక్షాన్ని కాని విమర్శించే వారిని ఘాటుగా ప్రతి విమర్శించేవారిని, తిట్లు, బూతులు ప్రయోగించేవారిని ఎక్కువగా ఇష్టపడుతున్నారు. అందువల్ల తమ మంత్రులపై ఈగ,దోమలు వాలినా కూడా అప్రమత్తమై దండయాత్ర చేసేమంత్రులు, ఎమ్మెల్యేలు ఎప్పటికప్పుడు సిద్ధంగా ఉంటున్నారు. ప్రజాసేవ అనేది తెరమరుగయింది. ఈ విమర్శలు, తిట్లు, బూతులు పోవాలంటే ఏంచేయాలి. కార్పొరేట్‌లు అయినా, ఎమ్మెల్యేలు అయినా, ఎంపిలైనా పోటీ చేసేటప్పుడు నామినేషన్ పత్రాలపైన ఓ పేరాను కలపాలి. 'నా పదవీ కాలంలో ఎప్పుడైనా, ఎక్కడైనా సభలలో కాని, సమావేశాలలో కానీ తిట్లను బూతులను వాడను అని' అయినా కూడా అటువంటి అసహ్యమైన పదప్రయోగాలు వాడితే గౌరవ న్యాయమూర్తులు సుమోటో కేసు కింద కేసు బుక్ చేయాలి. ఒకటి, రెండు సార్లు చూసి మూడవసారి వారిని పదవి నుంచి తొలగించాలి. ఈ మధ్య మన ప్రజాస్వామ్య దేవాలయం వంటిదైన అసెంబ్లీలో కూడా పనికిరాని భాషను వాడుతున్నారు. అందుకే వీటన్నింటిపై కఠిన నిర్ణయాలు తీసుకుంటే తప్ప ఈ తిట్లను బూతులను అంతమొందించలేం. అప్పుడే మన ప్రజాస్వామ్యానికి ఓ గౌరవం ఉంటుంది. ●

(రచయిత: కార్యదర్శి, రాష్ట్ర బి.సి సంఘం)

# జ్ఞానవాపి మసీదులో సర్వేకు సుప్రీం ఆదేశం



**న్యూఢిల్లీ,ఆగస్టు 4:** కాశీవిశ్వనాథ ఆలయ సమీపంలోని జ్ఞానవాపి మసీదులో శాస్త్రీసర్వేకు సుప్రీం కీలక ఆదేశాలు జారీచేసింది. శాస్త్రీయ సర్వేను నిలిపివేయాలన్న మసీదుకమిటీ అభ్యర్థనను సర్వోన్నత న్యాయస్థానం నిరాకరించింది. అయితే సర్వేను నాన్ ఇన్వేసివ్ టెక్నిక్‌లో కొనసాగించాలని పురావస్తుశాఖ అధికారులను ఆదే శించింది. 17వ శతాబ్దినాటివ ఎసీదులో వజూఖానా మినహా మిలిగినప్రాంతం అంతా సర్వేజరిపి హిందూఆలయం స్థానంలో ఈ కట్టడాన్ని ఇర్మించారా లేదా అనే అంశాలను నిర్ధారించాలని వారణాసి జిల్లా ఇటీవల తీర్పు వులెవరించింది. ఈ తీర్పును అలహాబాద్‌హైకోర్టుక ూడా సమర్థిం చింది. మసీదుప్రాంగణంలో సర్వేకొనసాగించేందుకు అనుమతినిచ్చింది. దీనితో శుక్రవారం ఉదయం ఎఎస్‌ఐ అధికారులు సర్వే చేపట్టారు. అయితే ఈతీర్పును సవాల్‌చేస్తూ అంజుమన్ ఇంతెజామియా మసీదు కమిటీ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ పిటిషన్‌పై న్యాయస్థానం నేడు విచారణచేపట్టింది. ఈ సందర్భంగా మసీదు కమిటీ వాదనలు వినిపిస్తూ ప్రార్థనా ప్రదేశాల చట్టాలను ఉల్లంఘిస్తూ ఎఎస్‌ఐ 500 ఏళ్లనాటి చరిత్రను తిరగదోడాలని చూస్తోందని, ఇలాచేస్తే గత గాయాలను మళ్లీ చేసినట్లేనని వాదించింది. పురావస్తుశాఖ, ఉత్తరప్రదేశ్‌ప్రభుత్వం తరపున సొలిసిటర్‌జనరల్ వాదనలు వినిపించారు.

సర్వేసమయంలో మసీదు ప్రాంగణంలో ఎలాంటి తవ్వకాలు చేపట్టడంలేదని నిర్మాణాలను ధ్వంసం చేయబోమని హామీ ఇచ్చారు. ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై స్టే ఇచ్చేందుకు నిరాకరించింది. జ్ఞానవాపి మసీదులో శాస్త్రీయ సర్వేను కొనసాగించవచ్చని తెలిపింది. అయితే అదంతా ఎలాంటి విధ్వంసకర పద్దతిలో కొనసాగించకూడదని ఎలాంటి నష్టం లేని పద్దతిలోజరగాలని ఆదేశించింది. మసీదునిర్మాణాన్ని ధ్వంసంచేసేలా సర్వేలో ఎలాంటిపరికరాలను ఉపయోగించకూడదని స్పష్టంచేసింది.



## మెక్సికోలో ఘోర ప్రమాదం
## లోయలోకి దూసుకెళ్లిన బస్సు
## 18 మంది మృతి, 20 మందికి గాయాలు

మెక్సికో, ఆగస్టు 4: దక్షిణ మెక్సికోలో ప్యాసింజర్లతో హైవేపై వెళ్తోన్న ఎలైట్ బస్సు లోయలోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో 18 మంది మృతి చెందగా అందులో ఆరుగురు భారతీయులున్నారు. గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించామని తెలిపారు మెక్సికో అధికారులు. బస్సులో ప్రయాణిస్తున్న వారిలో వేర్వేరు దేశాలకు చెందిన వారితో పాటు కొంతమంది అమెరికా సరిహద్దు ప్రాంతానికి చెందిన వారు కూడా ఉన్నారని తెలిపారు అధికారులు. మెక్సిలో అధికారులు తెలిపిన వివరాల ప్రకారం సరిహద్దులోని తెపిక్ ప్రాంతంలో బారాంకా బ్లాంకా హైవేపై టిజువానా ఉత్తర సరిహద్దు వద్ద వేగంగా వెళ్తున్న బస్సు అదే స్పీడులో టర్నింగ్ తిరగడంతో ఒక్కసారిగా అదుపుతప్పి లోయలో పడిపోయిందని, అందులో డామినిక్ రిపబ్లిక్, భారత్, ఆఫ్రికా దేశాలకు చెందిన 42 మంది ప్రయాణిస్తున్నారని అన్నారు. వీరిలో 18 మంది అక్కడికక్కడే మృతి చెందగా, 20 మందిని మాత్రం చికిత్స నిమిత్తం దగ్గర్లోని ఆసుపత్రికి తరలించామని, వారిలో ఒక మహిళ పరిస్థితి విషమంగా ఉందని తెలిపారు నయారిట్ అధికారులు. నయారిట్ భద్రతా, పౌర రక్షణ కార్యదర్శి జార్జ్ బెనిటో రోడ్రిగ్జ్ మాట్లాడుతూ బస్సు లోయలో సుమారు 40 మీటర్ల లోతుకు వెళ్లిపోవడంతో సహాయక చర్యలు కష్టతరంగానే సాగాయన్నారు. ఎలైట్ బస్సు కంపెనీ వారి నుంచి కానీ, మెక్సికో మైగ్రేషన్ వారి నుంచి కానీ సంఘటనపై ఇంతవరకు ఎటువంటి స్పందన రాలేదని అన్నారు.

## సైలెంట్‌గా ఉండకపోతే మీ ఇంటికి ఇడి వస్తుంది!
### విపక్షనేతలపై లోక్‌సభలో కేంద్రమంత్రిమీనాక్షిలేఖి ఫైర్



**న్యూఢిల్లీ, ఆగస్టు 4:** పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో లోక్‌సభ సాక్షిగా కేంద్రమంత్రి మీనాక్షి లేఃచేసిన వ్యాఖ్యలు తీవ్ర వివాదాస్పదం అయ్యాయి. సభలోప్రతిపక్షాలకు చెందిన సభ్యులునిశ్శబ్దంగా ఉండాలని, లేకపోతే వారి ఇళ్లకు ఇడి అధికారులు వస్తారని బహిరంగ హెచ్చరికలు చేసారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పునకు విరుద్ధంగా కేంద్రం ఢిల్లీ సేవలపై ఆర్డినెన్స్ ను తెచ్చింది. ఈ ఆర్డినెన్స్ ను చట్టంగా మార్చేందుకు జాతీయ రాజధానిప్రాంత సవరణబిల్లు 2023నున ఢిల్లీ అధికారుల నియంత్రణబిల్లుపేరుతో లోక్‌సభలో కేంద్రంప్రవేశపెట్టింది. బిజెపి ప్రభుత్వానికి లోక్‌సభలో సంపూర్ణమెజార్టీ ఉండటంతో సులువుగా ఆమోదం లభించింది. అత్యంత వివాదాస్పద బిల్లుపై ప్రతిపక్షాలు లోక్‌సభలో తీవ్రనిరసనలు చేసాయి. వపక్షాల ఆందోళనలమధ్య సుదీర్ఘచర్చజరిపిన తర్వాత లోక్‌సభలో ఆమోదం పొందింది. అయితే బిల్లుపై చర్చ సందర్భంగా కేంద్ర మంత్రి మీనాక్షిలేః ప్రతిపక్షాలను ఉద్దేశిస్తూ సంచలన వ్యాఖ్యలుచేసారు. విపక్ష సభ్యులు సైలంట్‌గా ఉండకపోతే వారి ఇంటికి ఈడీ అధికారులు వస్తారని ఆమె బెదిరించడం ఇపుడు తీవ్ర వివాదాస్పదం అయింది. మంత్రి వ్యాఖ్యలపై విపక్ష సభ్యులు తీవ్రస్థాయిలో విమర్శలుచేసారు. కేంద్ర దర్యాప్తు సంస్థలను మోడీ సర్కారు తమ రాజకీయ లబ్దికోసం ఉపయోగించుకుంటున్నదని తాము తరచూ చెపుతున్న విషయం ప్రస్తుతం మీనాక్షి లేః వ్యాఖ్యలతో నిజమయ్యాయని ఆక్షేపించారు. ఆవేశంలో మీనాక్షిలేః విపక్షాలను బెదిరించేప్రయత్నంచేసారని ప్రతిపక్షాల ఆరోపణలకు ఆమె వ్యాఖ్యలే సాక్ష్యమని ఎన్సీపీ తెలిపింది. కేంద్ర మంత్రిచేసినవి హెచ్చరికలా లేక బెదిరింపులా అని ఇండియన్ యూత్‌కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ బివి స్పదించారు. పార్లమెంటు సాక్షిగా ప్రతిపక్షాలను ఒక కేంద్రమంత్రి బెదిరించడంశోచనీయమని టిఎంసి దుయ్యబట్టింది. ఢిల్లీ ఆర్డినెన్స్ బిల్లును సమర్థించిన మీనాక్షిలేః ఢిల్లీ సిఎం అరవింద్‌కేజ్రీవాల్‌పై పరోక్ష విమర్శలుచేసారుఏ. కేజ్రీవాల్ ఒక పావుశాతం ముఖ్యమంత్రి అని ఎద్దేవాచేసారు. ఢిల్లీలో శాంతిభద్రతలకు సంబంధించిన విషయాల్లో కేంద్రప్రభుత్వానికి సగం అధికారం ఉంటుందని సుప్రీంకోర్టు ఇప్పటికే స్పష్టంచేసిందని అందువల్ల కేజ్రీవాల్‌ను 1/4వంతు ముఖ్యంమంత్రి అని తీవ్రస్థాయిలో దుయ్యబట్టారు.



## విపక్ష కూటమి 'ఇండియా' పేరుపై
# ఢిల్లీ హైకోర్టు కేంద్రం, 26 పార్టీలకు నోటీసులు

**న్యూఢిల్లీ, ఆగస్టు 4:** దేశంలోని విపక్షాల కూటమికి ఇండియా అన్న పేరును వినియోగించడంపై ఢిల్లీ హైకోర్టు కేంద్రాన్ని వివరణకోరింది. అలాగే ఎన్నికల సంఘం, 26 రాజకీయ పార్టీలకు నోటీసులు జారీచేసింది. ఇండియా పేరును విపక్ష కూటమికి వినియోగించడంపై ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలయింది. దీనిపై ఢిల్లీ హైకోర్టు మొత్తం విపక్షాలతోపాటు ఎన్నికల సంఘం, కేంద్ర ప్రభుత్వం వివరణ ఇవ్వాలని కోరింది. చీఫ్‌జస్టిస్ సతీష్ చంద్రశర్మ, జస్టిస్ అమిత్ మహాజన్‌లు పిటిషన్‌ను విచారణకు స్వీకరించి కేంద్రం ఇతర పార్టీలన్నింటికీ నోటీసులు జారీచేసారు. ఎఐటిఎంసి, డిఎంకె, ఆప్, కాంగ్రెస్ పార్టీలు కూడా ఈ కూటమిలో ఉన్నాయి. గిరీష్ భరద్వాజ్ పిటిషనర్ తరపున వాదనలు వినిపిస్తూ ఇండియా పేరును వినియోగిస్తూ దేశంలోని రాజకీయ పార్టీలు భారత్‌పేరును దుర్వినియోగంచేసాయని ఆయన పిటిషన్‌లోపేర్కొన్నారు. అయితే బెంచ్‌పై న్యాయమూర్తులు ఈ పిటిషన్‌ను విచారించాల్సిన అవసరం ఉందని,అదనపు సొలిసిటర్‌జనరల్ చేతన్‌శర్మక ూడా నోటీసు తీసుకున్నట్లు గుర్తించింది. రెండు కేంద్ర మంత్రిత్వశాఖలకు జారీచేసిన నోటీసులను స్వీకరించింది. తదుపరి విచారణను అక్టోబరు 31వ తేదీకి వాయిదావేసింది. ఇండియా పేరును వినియోగించకుండా ప్రతిపక్ష రాజకీయ పార్టీలను కట్టడిచేయాలని పిటిషనం ోకోరారు. మొత్తం 26 పార్టీల్లో 16 రాజకీయ పార్టీలనాయకులు బీహార్‌లోని పాట్నాలో సమావేశం అయ్యారని, వచ్చే సార్వత్రిక ఎన్నికలకోసం ఎలాంటిపేరులేకుండానే పోటీకి దిగారని వివరించారు. ఆ తర్వాత మళ్లీ బెంగళూరులో సమావేశం అయి అలయన్స్‌కు పేరును నిర్ణయించారని, కన్వీనర్‌ను కూడా నిర్ణయించుకునేందుకు భేటీ అయ్యారని ఈ భేటీలో అలయన్స్‌కు పేరును ఇండియాగా నిర్ధారించారని ఇది తీవ్ర అభ్యంతరకరమని పేర్కొన్నారు. సమావేశం తర్వాత బెంగాల్ సిఎం మమతా బెనర్జీ మాట్లాడుతూ ఎన్‌డిఎ, బిజెపి ఇండియాను సవాల్‌చేయగలవా అని ప్రశ్నించారని, ఇండియా విజయం సాధిస్తుందని, బిజెపి ఓటమి తప్పదని చెప్పారని గుర్తుచేసారు. కాంగ్రెస్‌నేత రాహుల్‌కూడా ఈ యుద్ధం ఎన్‌డిఎ ఇండియాలమధ్యనే ఉందని, నరేంద్రమోడీ ఇండియా మధ్యనే జరుగుతుందని కూడా చెప్పారని పిటిషనర్ ప్రస్తావించారు. రాహుల్‌గాంధీ సూచించిన ఇండియా పేరువల్ల సామాన్యుల్లో గందరగోళం నెలకొంటుందని, రానున్నసార్వత్రిక ఎన్నికల్లోకూడా ఈ పేరువల్ల పౌరులకు అయోమయం కలుగుతుందని వాదించారు. కాగా తాము జులై 19వ తేదీనే ఎన్నికల సంఘానికి పిటిషన్‌ను పంపించామని,

కొత్తగా ఏర్పాటయిన అలయన్స్ పేరుపై చర్యలు తీసుకోవాలనికోరామని చెప్పారు. విపక్ష పార్టీలు తమకూటమికి ఇండియా పేరును వాడుకోవడంవల్ల రాజకీయ విద్వేషం రగిలిపోతుందని, దీనివల్లరాజకీయ హింస పెరిగిపోతుందని ఆందోళన వ్యక్తంచేసారు. అలయన్స్‌కు ఇండియా పేరును నిషేధించాలని, ఎన్నికలసంఘం చట్టాలపరిధిలో గుర్తులు,పేర్లు, తొలగింపు, అనైతిక విధానంలో వినియోగం నిరోధం చట్టం కింద చర్యలు తీసుకోవాలని పిటిషనర్‌కోరారు.

## దేశంలో కరోనా తాజా కేసులు - 54

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఆగస్టు4:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 54 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49, 95,856కు చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,62,406 మంది కోలుకోగా 1532 మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31, 918కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,70,207కి చేరగా,80,21,553మంది వరకు కోలుకున్నారు.1 ,48,556 మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,07,123కి చేరింది.అందులో 68,34,159మంది కోలుకున్నారు. 71,946మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,88,705కి చేరింది.అందులో 40,48, 333మంది కోలుకున్నారు. 40,357మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 36,10,628కి చేరింది.అందులో 35,72,542 మంది కోలుకున్నారు. 38,081మంది మరణించారు.

## సుప్రీం స్టే ఉత్తర్వులతో రాహుల్ సభలోకి వస్తారా?

**న్యూఢిల్లీ, ఆగస్టు 4:** మోడీ ఇంటిపేరుపై వ్యాఖ్యలుచేసిన కేసులో కాంగ్రెస్ నాయకుడు రాహుల్‌గాంధీకి సుప్రీంకోర్టులో ఊరట లభించడంతో ఇపుడు ఆయన లోక్‌సభ సమావేశాలకు హాజరయ్యే వీలుందా లేక రాబోయే ఎన్నికల్లో పోటీచేసే అవకాశం ఉంటుందా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. తాను ఏ తప్పూ చేయలేదని తనకు విధించిన రెండేళ్ల శిక్షపై స్టే విధించాలనికోరుతూ రాహుల్‌గాంధీ వేసిన పిటిషన్‌పై జస్టిస్ బిఆర్‌గవాయ్, జస్టిస్ పిఎస్‌నరసింహ,జస్టిస్ సంజయ్‌కుమార్‌లతో కూడిన ధర్మాసనం విచారణచేపట్టింద.ఇ రాహుల్ వ్యాఖ్యలు అంతగా రుచించవని ప్రజాజీవితంలో ఉన్నవారు మరింత జాగ్రత్తగా ఆలోచించి మాట్లాడాలని హితవుపలికింది.



సూరత్‌కోర్టుకచ్చితంగా రెండేళ్లపాటే శిక్ష విధించడానికి కారణాలు తెలియదని, ఆమూలంగానే రాహుల్‌పై అనర్హతవేటు పడిందని తెలిపింది. ఒక్కరోజు తక్కువ శి వేసినా అనర్హతవేటునుంచి ఆయన బయటపడేవారుకదా అని సుప్రీం ధర్మాసనం వెల్లడించింది. సూరత్‌కోర్టు తీర్పు నేపథ్యంలో లోక్‌సభ సచివాలయం ఆయనపై అనర్హత వేటువేసింద.ఇ ప్రజాప్రాతినిధ్య చట్టంప్రకారం రెండేళ్లు అంతకంటే ఎక్కువ జైలుశిక్షపడిన వ్యక్తి తీర్పు వెలువడిన తేదీనుంచి రాజ్యాంగపదవుల్లో ఉండటానికి అర్హత కోల్పోతారు. జైలుశిక్ష కాలంతోపాటు మరో ఆరేళ్లపాటు ఎన్నికల్లో పోటీచేసేందుకు కూడా అనర్హులు అవుతారు. ఈ నేపథ్యంలోనే రాహుల్ గుజరాత్ హైకోర్టులో పిటిషన్‌వేస్తే ఉన్నత న్యాయస్థానం తిరస్కరించింది. దీనితో రాహుల్‌కు సుప్రీంకోర్టులో స్వాంతన లభించింది. శిక్షపై సుప్రీంకోర్టుస్టే విధించిన నేపథ్యంలోరాహుల్ తిరిగి ఎంపిగా కొనసాగే అవకాశం ఉంది. అయితే మధ్యంతర ఉత్తర్వులనుపరిగణనలోనికి తీసుకుంటున్నట్లు లోక్‌సభ సచివాలయం తెలపాల్సి ఉంటుంది. రాహుల్‌పైవిధించినఅనర్హతవేటును ఎత్తివేస్తున్నట్లు మళ్లీ నోటిఫికేషన్ జారీచేయాలి. మరోవైపు సుప్రీంకోర్టు తాజా ఉత్తర్వులతోకేసు విచారణ పూర్తి అయినట్లుకాదు. శిక్షను రద్దుచేయాలంటూ సూరత్‌కోర్టులో రాహుల్ వేసిన పిటిషన్‌పై విచారణ పెండింగ్‌లో ఉంది. పూర్తిస్థాయిలో విచారణజరిగి రాహుల్ నిర్దోషిగా విడుదలయినా లేదంటే రాహుల్‌శిక్షకాలాన్ని రెండేళ్లకంటే తక్కువచేసినారానున్న ఎన్నికల్లోరాహుల్‌గాంధీ పోటీచేయవచ్చు. ఆగస్టు 11వరకూ పార్లమెంటు వర్షాకాల సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో లోక్‌సభ సచివాలయం నిర్ణయంపైనే ఇపుడు కాంగ్రెస్ శ్రేణులు ఎదురుచూస్తున్నాయి.

లోక్‌సభాపక్ష నాయకుడు ఆధిర్‌రంజన్‌చౌదరి తాను స్పీకర్‌ను కలిసి తీర్పు వివరాలను వివరించానని, అయితే తీర్పు కాపీ వెలువడిన తర్వాత లోక్‌సభ సచివాలయం పరిశీలించి చర్యలు తీసుకుంటుందని స్పీకర్ హామీ ఇచ్చారని ఆధిర్‌రంజన్ వెల్లడించారు. రాహుల్‌ను లోక్‌సభలోకి తీసుకువస్తామని ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే కూడా ప్రకటించారు.

## కాంగ్రెస్ సీనియర్‌నేత జగ్‌దీష్ టైట్లర్‌కు ముందస్తు బెయిల్

**న్యూఢిల్లీ, ఆగస్టు 4:** కాంగ్రెస్ సీనియర్‌నాయకుడు జగదీష్‌టైట్లర్‌కు 1984నాటి సిక్కు దాడులకేసులో ఊరట లభించింది. ఢిల్లీలోని రౌస్ అవెన్యూకోర్టు ఆయనకు ముందస్తుబెయిల్‌మంజూరుచేసింది. ప్రత్యేక న్యాయమూర్తి వికాస్‌ధుల్ బెయిల్ మంజూరుకు ముందు కొన్ని షరతులు విధించారు. సాక్ష్యాలను తారుమారుచేయకూడదని, దేశాన్ని విడిచి వెళ్లకూడదని, అనుమతులు లేకుండా పర్యటనలు చేయకూడదని షరతులు విధించింది. పుల్‌బంగాస్ ప్రాంతంలోని గురుద్వారాను ధ్వంసంచేసి దగ్ధంచేసిన కేసులో 1984 నవంబరు ఒకటవ తేదీ ముగ్గురు సిక్కులు చనిపోయారు. ప్రధానిగా ఉన్న శ్రీమతి ఇందిరాగాంధీని హత్యచేసిన తర్వాత మరుసటిరోజే ఢిల్లీలో చెలరేగిన అల్లర్లలో ఈ హత్యలు జరిగాయి.



స్వర్గీయ ఇందిరను ఆమె అంగరక్షకులుగా ఉన్న సిక్కు బాడీగార్డులే హత్యచేయడంతో సిక్కులపై భారీ ఎత్తున దాడులు విధ్వంసాలు జరిగాయి. ఈకేసులో ఆనాటి సిబిఐ దర్యాప్తు అనంతరం ఆయన్ను నిందితుడిగాచేర్చారు. అప్పటినుంచి విచారణజరుగుతున్న ఈకేసులో రౌస్ అవెన్యూకోర్టు లక్షరూపాయలు పూచీకత్తుపై ఆయనకు ముందస్తు బెయిల్ మంజూరుచేసింది. సిబిఐ ఆయన్ను అరెస్టుచేయకుండా ఛార్జిషీట్ దాఖలుచేసిందని, ఢిల్లీపోలీసులు లేదా సిబిఐ కాని టైట్లర్‌ను అరెస్టుచేయలేదని న్యాయమూర్తి గుర్తించారు. సిబిఐ కూడా ఆయనపై ఎలాంటి చర్యలను సిఫారసుచేయలేదని, మొదటి అనుబంధ ఛార్జిషీటులో కూడా ఇదే ప్రస్తావించినట్లున్యాయమూర్తి వెల్లడించారు. 2009మార్చిలోను, రెండో ఛార్జిషిట్ 2014 డిసెంబరులోను దాఖలుచేసింది. 40 ఏళ్ల గ్యాప్ తర్వాత ఇద్దరు ప్రత్యక్ష సాక్షులు తమ ప్రకటనలుచేసారని న్యాయమూర్తి పేర్కొంటూ టైట్లర్ దర్యాప్తునకు పూర్తిగా సహకరించారని పేర్కొన్నారు. జస్టిస్ నానావతి కమిషన్ నివేదిక ప్రకారం కేంద్ర ప్రభుత్వం సిబిఐని దర్యాప్తుకు ఆదేశించింది. టైట్లర్ వివిధ నాయకులపై నమోదయిన కేసులపైనా సమగ్ర విచారణచేయాలని ఆదేశించింది. 2005 నవంబరులో సిబిఐ మళ్లీకేసును నమోదుచేసింది. అయితే టైట్లర్‌పై ఎలాంటి చర్యలకు సిఫారసుచేయలేదు. ఈ ఏడాది మేనెలలోనే అనుబంధ ఛార్జిషీటును కూడా దాఖలుచేసింది.

## ఉత్తరాఖండ్‌లో విరిగిపడిన కొండచరియలు
## 19 మంది గల్లంతు

**డెహ్రాడూన్, ఆగస్టు 4:** ఉత్తరాఖండ్‌లో కురుస్తున్న వర్షాలతో అకాల వరదలు తలెత్తడంతో కొద్ది రోజులుగా పలు ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడుతున్నాయి. శుక్రవారం కేదార్‌నాథ్ యాత్రకు వెళ్లే గౌరీకుండ్ ప్రాంతంలో వరదల కారణంగా కొండచరియలు విరిగిపడడంతో ఇళ్లు, దుకాణాలు ధ్వంసం కాగా, పలువురు గల్లంతైనట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనలో సుమారు 19 మంది ఆచూకీ గల్లంతైనట్లు అంచనా వేస్తున్నారు. ఎన్డీఆర్‌ఎఫ్, ఎస్‌డిఆర్‌ఎఫ్ బృందాలు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. అయితే కొండచరియల కొంద ఎవరూ లేరని గుర్తించిన అధికారులు, గల్లంతైన 19 మంది వరదల్లో కొట్టుకుపోయింటారని అనుమానిస్తున్నారు. వారి కోసం సహాయక బృందాలు గాలింపు ముమ్మరం చేసినట్లు తెలిపారు. గల్లంతైన వారిలో నేపాల్‌కు చెందిన యాత్రికులు కూడా ఉన్నట్లు సమాచారం. కొండచరియలు విరిగి పడుతుండడంతో గురువారం ఉదయం నుంచి గంగోత్రి జాతీయ రహదారితోపాటు, నంద్‌ప్రయాగ్ ప్రాంతంలో బద్రినాథ్ జాతీయ రహదారిని అధికారులు మూసేశారు. వరద ఉద్ధృతి తగ్గుముఖం పట్టిన తర్వాత ఈ దారి గుండా ప్రయాణికులకు అనుమతిస్తామని తెలిపారు. అయితే ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో భారీగా వస్తున్న వరద సహాయక చర్యలకు ఆటంకం కలిగిస్తుందని అధికారులు వెల్లడించారు.

## రంగంలోకి బుల్డోజర్లు - నిందితుల ఇళ్ల కూల్చివేత

**ఛండీగఢ్, ఆగస్టు 4:** హర్యానాలోని నూహ్ జిల్లాలో అల్లర్లకు కారణమైన నిందితులపై ప్రభుత్వం చర్యలు చేపట్టింది. లా ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు నూహ్ జిల్లాలోని తావుడులో అక్రమంగా నిర్మించిన 250 గుడిసెలను తొలగించారు. అక్రమంగా వలసవచ్చిన వీరు అల్లర్లలో పాల్గొన్నట్లు అధికారులు చెబుతున్నారు. బంగ్లాదేశ్ నుంచి గత నాలుగేళ్లలె వలస వచ్చిన వారు ఇక్కడ స్థలాలను కబ్జాచేసి ఈ పూరి గుడిసెలు నిర్మించినట్లు హర్యానా పట్టణాభివృద్ధి శాఖ చెబుతోంది. భారీ ఎత్తున పోలీసు దళాలు శుక్రవారం ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నాయి. రాళ్లదాడులు, దుకాణాల లూటీల్లో వీరు పాల్గొన్నారని పోలీసులు చెబుతున్నారు. ఇందుకు సంబంధించిన సిసిటివి దృశ్యాలను పోలీసులు సేకరించారు. ఈ మేరకు వారు దాడుల చేస్తున్న ఫోటోలు, విడియోలను విడుదల చేశారు. ఇదే విధమైన ఆపరేషన్‌ను నల్హార్ గ్రామంలో కూడా పోలీసులు చేపట్టారు. ఈ గ్రామంలో భారీ సంఖ్యలో వాహనాలను దహనం చేసిన విషయం విదితమే. నూహ్ అల్లర్ల వెనక ఉన్న 50 మంది కుట్రదారులను పోలీసులు గుర్తించారు. దీనిపై నూహఖ్ ఎస్పీ వరుణ్ సింగ్లా మాట్లాడుతూ స్థానిక శాఖల అధికారులు కూల్చివేతలను చేపట్టారు. మేము వారికి భద్రత కల్పిస్తున్నాం' అని పేర్కొన్నారు. ఎడిజిపి మమతా సింగ్ వద్ద ఒఎస్‌డిగా పనిచేస్తున్న నరేందర్ మాట్లాడుతూ,' శాంతిభద్రతలకు సమస్యాత్మకంగా మారిన అక్రమ కట్టడాలను కూల్చేస్తున్నాం' అని వెల్లడించారు. దేశానికి వ్యతిరేకంగా నినాదాలు చేసిన వారిపై స్థానిక అధికారులు 45 ఎఫ్‌ఐఆర్‌లు నమోదు చేశారు. అల్లర్లు జరిగిన వర్గాల్లో అమర్చిన సిసిటివిల్లో నమోదైన దృశ్యాలను సైబర్ పోలీసుల బృందం సేకరిస్తోంది. ఓ వర్గం ఆధ్మాత్మిక యాత్ర చేపట్టిన సమయంలో సెలవులో ఉన్న నూహ్ జిల్లా ఎస్పీ వరుణ్ సింగ్లాపై ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అతడిని భివాని ప్రాంతానికి బదిలీ చేసింది. అతడి స్థానంలో ఎడిజిపి వద్ద ఒఎస్‌డిగా పనిచేస్తున్న నరేంద్ర బిజ్రానియాను నూహ్ ఎస్పీగా నియమించింది. నూహ్‌లో యాత్ర సమయంలో వరుణ్ సెలవులో ఉండగా, పాల్వాల్ ఎస్పీ లోకేందర్ సింగ్‌కు అదనపు బాధ్యతలు అప్పజెప్పారు. యాత్ర సమయంలో ఇక్కడ జరిగిన దాడులు, ఆ తర్వాత మత విద్వేషాలుగా మారి ఇతర ప్రాంతాలకు కూడా పాకిన



విషయం విదితమే. ఇదిలా ఉండగా, నూహ్ జిల్లా ఎస్పీ వరుణ్ సింగ్లా అల్లర్లు చెలరేగే ముందు రోజే సెలవులపై వెళ్లారు. దీంతో ఘర్షణలు మొదలైన సోమవారం నుంచి నూహ్ తాత్కాలిక ఎస్పీగా ఐపిఎస్ అధికారి నరేంద్ర బిజర్నియా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఆయన గతంలో 2020 ఫిబ్రవరి నుంచి 2021 అక్టోబర్ వరకు నూహ్ జిల్లాలో పోలీస్ బలగాలకు అధిపతిగా ఉన్నారు. తాజాగా వరుణ్ సింగ్లా 160 కిలోమీటర్ల దూరంలోని బివానీ జిల్లాకు ఎస్పీగా ట్రాన్స్‌ఫర్ అయ్యారు. సింగ్లా స్థానంతలో నూహ్ శాశ్వత ఎస్పీగా శుక్రవారం నరేంద్ర నియమితులయ్యారు. ఈ మేరకు హర్యానా ప్రభుత్వ ఉన్నతాధికారి ఒకరు మాట్లాడుతూ మత ఘర్షణలకు కారణమైన వారిని విడిచిపెట్టబోమని, రాష్ట్రంలో పరిస్థితి వేగంగా సాధారణ స్థితికి వస్తోందని పేర్కొన్నారు.

## ఇథియోపియాలో మిలీషియా తిరుగుబాటు
## అత్యవసర పరిస్థితి విధించిన ప్రభుత్వం

**అడ్డీస్ అబాబా, ఆగస్టు 4:** ఆఫ్రికా ఖండంలోని ఇథియోపియా దేశ ప్రభుత్వం అత్యవసరపరిస్థితి విధించింది. ఇథియోపియాలోని అమ్‌హారాలో మిలిటరీ ప్యానో మిలీషియా సభ్యులకు మధ్య కొంతకాలంగా ఘర్షణలు కొనసాగుతున్నాయి. ఈ వారం మొదట్లో ప్రారంభం అయిన ఈ ఘర్షణలు ఉధృతం కావడంతో అక్కడ భద్రతా సంక్షోభం ఏర్పడింది. పరిస్థితి చేయిదాటిపోతోందని భావించిన అమ్‌హారా ప్రాంతీయ ప్రభుత్వం ఫెడరల్ అధికారులను అదనపు సాయం కోరింది. ఈ నేపథ్యంలో ఎమర్జెన్సీ విధిస్తున్నట్లు ఇథియోపియా ప్రధానమంత్రి అబీ అహ్మద్ కార్యాలయం ప్రకటించింది. ఉత్తర్వులు కేవలం అమ్‌హారా నగరానికి మాత్రమేపరిమితం చేసారా లేక మొత్తం దేశానికి వర్తింపచేస్తున్నారా అన్నది కూడా స్పష్టం కాలేదు. జరుగుతున్న దారుణాలను సాధారణ న్యాయవ్యవస్థప్రకారం నియంత్రించడం కష్టంగా మారింది. అందుకే అత్యవసర పరిస్థితిని ప్రకటించాల్సి వచ్చిందని ఆప్రకటనలో వెల్లడించారు. అత్యవసరస్థితి అమలుకు రావడంతో ఎక్కువమందిప్రజలు గుమికూడటానికి వీల్లేదు. పోలీసులు వారంటు లేకుండానే ఎవరినైనా అరెస్టుచేయొచ్చు. కర్ఫ్యూలు విధించే అవకాశం ఉంది. పొరుగున ఉన్న టిగ్రే ప్రాంతంలో రెండేళ్లపాటు అంతర్యుద్ధం కొనసాగిన సమయంలో ప్యానో మిలిటరీకి అటే ఇఎన్‌డిఎఫ్‌కి కీలక మిత్రుడిగా వ్యవహరించింది. ఆ అంతర్యుద్ధం గతేడాది నవంబరులో ముగిసిపోయింది. ఇటీవల ప్రాంతీయ పారా మిలిటరీ సమూహాలను బలహీనపరిచేందుకు ఫెడరల్ అధికారులు ప్రయత్నంచేసిన కారణంగా వారి మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. ఇఎన్‌డిఎఫ్ బలగాలు మిలీషియా సభ్యులమధ్య గోండార్‌లోని విశ్వవిద్యాలయం సమీపంలో గురువారం తీవ్రమైన పోరాటంజరిగిందని స్థానికులు చెప్పారు.ఇఎన్‌డిఎఫ్ బలగాలు యూనివర్సిటీని తమ అధీనంలోకి తెచ్చుకుంది. తర్వాత కొద్దిసేపటికే ప్యానో తీవ్రంగా ప్రతిఘటించింది. అనంతరం నగరం మొత్తాన్ని ఆక్రమించే ప్రయత్నాలుచేసినా అవిఫలించలేదు. మిలిటరీ విశ్వవిద్యాలయ పరిసరాలనుంచి వెనక్కిమళ్లిందని ఓ అధికారి వెల్లడించారు. తాజా పరిణామాలపై ఓ అజ్ఞాత మిలీషియా సభ్యుడు మాట్లాడుతూ అమ్‌హరా రాజధాని బహిర్‌దార్‌ను మిలీషియా సభ్యులు చుట్టుముట్టడానికి ప్రయత్నిస్తున్నారని చెప్పాడు. రాజధాని నగరానికి 30 కిలోమీటర్లదూరంలోని మేరావిని తాము స్వాధీనంచేసుకున్నామన్నాడు. అయితే ఎంతవరకూ వాస్తవం అనేది నిర్ధారణ కావాల్సి ఉంది. ప్రస్తుతం ఘర్షణలు చెలరేగుతున్న ప్రాంతాల్లో మొబైల్ ఇంటర్నెట్ సేవలు స్తంభించిపోయాయి. అధికారులు విమానయాన సర్వీసులను రద్దుచేసారు.



## సెషన్స్‌కోర్టులో న్యాయపోరాటం చేస్తా
## స్టే ఉత్తర్వులు స్వాగతిస్తున్నా: పూర్ణేష్‌మోడీ



**న్యూఢిల్లీ, ఆగస్టు 4:** రాహుల్‌గాంధీపై క్రిమినల్‌పరువునష్టంకేసు దాఖలుచేసిన గుజరాత్ ఎమ్మెల్యే పూర్ణేష్‌మోడీ మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని పేర్కొన్నారు. రాహుల్‌గాంధీకి రెండేళ్ల జైలుశిక్ష పడిన కేసులో స్టే రావడం స్వాగతిస్తున్నట్లు తెలిపారు. ఈ తీర్పును స్వాగతిస్తున్నామని, సెషన్స్ కోర్టు న్యాయపోరాటం చేస్తామని అన్నారు. సుప్రీంకోర్టులో రాహుల్‌గాంధీ దాఖలుచేసిన అప్పీలును డిస్మిస్‌చేయాలని వాదించారు. మోడీ ఇంటిపేరుతో ఉన్నవారందరినీ రాహుల్ అవమానించారని, ప్రత్యేకించి గుజరాత్‌లోనిమోధ్‌వానిక్ కులానికి చెందినవారిని కించపరిచారన్నారు. ఈకేసు దాఖలుచేసిన విధానం, క్రమపద్ధతిని వివరిస్తూ దిగువకోర్టుల్లో తమకు సానుకూలమైన ఉత్తర్వులు లభించాయన్నారు. సూరత్‌లోని దిగువకోర్టులో పిటిషన్ దాఖలుచేసామని, కోర్టు ఆయనకు రెండేళ్లజైలుశిక్ష విధించిందని అన్ని వాదనలు విన్నతర్వాతనే 2023లో శిక్ష వేసిందన్నారు. రాహుల్ సూరత్ సెషన్స్ కోర్టులో స్టే పిటిషన్‌దాఖలుచేసారని, అయితే కోర్టు తిరస్కరించిందని, ఆనాటి తీర్పు తమకు అనుకూలంగా ఉందన్నారు. ఆ తర్వాత రాహుల్ హైకోర్టుకువెళ్లారని, అక్కడ కూడా స్టేకు తిరస్కరించిందని, అప్పుడు కూడా తమకు సానుకూలంగా వచ్చిందన్నారు. అత్యంత అరుదైన కేసుల కేటగిరీకిందకు రాహుల్‌కేసు రాదని పూర్ణేష్‌మోడీ వాదించారు.

సుప్రీం న్యాయమూర్తులు జస్టిస్ బిఆర్‌గవాయి, సంజయ్‌కుమార్,పిఎస్‌నరసింహాలతోకూడిన న్యాయస్థానం ప్రముఖులపై చేసే విమర్శలు జాగ్రత్తగా ఉండాలని, ప్రత్యేకించి ప్రజాజీవితంలో ఉన్నవారు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

## పవార్,థాకరే ఆధ్వర్యంలో'ఇండియా' మూడోసమావేశం

**న్యూఢిల్లీ, ఆగస్టు 4: దేశంలోని** 26 రాజకీయ విపక్షాలు అన్నీ ఇప్పటివరకూ రెండుసార్లు జరిగిన భేటీ అనంతర ంమూడోసారి ముంబయిలో సమావేశం అవుతున్నట్లు కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. ఈ సమావేశాన్ని ఉద్ధవ్‌థాకరే శివసేన, ఎన్సీపీ అధినేత శరద్‌పవార్‌లు నిర్వహిస్తారని కూటమి నేతలు వెల్లడించారు. ఈనెల 31, సెప్టెంబరు ఒకటి తేదీల్లోముంబయిలోజరుగుతుందని ప్రకటించారు. అంతకుముందు ఈ సమావేశాన్ని ఈనెల 25,26 తేదీల్లోనిర్వహించాలని నిర్ణయించారు. అయితే కూటమిలోని ఎక్కువమంది నాయకులు వారికి ఇతరత్రా ముఖ్యమైన పనులున్నందున ఆరోజు వీలుపడదని స్పసష్టం చేయడంతో సమావేశం తేదీలను మార్చారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో బిజెపిని కట్టడిచేసేందుకుగాను ప్రతిపక్షాలన్నీ ఏకతాటిపైకి వచ్చి ఇండియా కూటమిగా ఏర్పడిన సంగతి తెలిసిందే. వచ్చే ఏడాది జరిగే ఎన్నికలకు ముందు ఈ కూటమి కనీసం ఐదారుసార్లు సమావేశాలు జరుపుకుంటుందని కూటమి నేతలు కొందరు వెల్లడించారు. ఇండియా కూటమి సభ్యులు అధికారంలో లేనిరాష్ట్రంలో మొట్టమొదటిసారి ఎన్సీపీ, శివసేనథాకరే వర్గాలు ఈ భేటీ నిర్వహిస్తుండటంతో ఈ మూడో భేటీకి సర్వత్రా ప్రాముఖ్యత నెలకొంది. అంతకుముందు అనేక తేదీలను గుర్తించి చర్చలు జరిపినప్పటికీ వివిధ పార్టీల్లోనినాయకులు ముందస్తుగా ఏర్పాటుచేసుకున్న కార్యక్రమాల కారణంగా ఆగస్టు 31, సెప్టెంబరు ఒకటవ తేదీకి సమావేశం కావాలని నిర్ణయించారు. 26 ప్రతిపక్ష పార్టీల్లో కాంగ్రెస్, టిఎంసి, డిఎంకె, ఆప్, జెడియు, ఆర్జేడీ, జెఎంఎం, ఎన్సీపీ పవార్, శివసేనయుబిటి, ఎస్పీ,ఎస్సీ, పిడిపి, సిపిఎం, సిపిఐ, ఆర్ఎల్‌డీ, ఎండిఎంకె, కొగునాడు మక్కల్ దేశీయ కట్చి, విసికె, ఆర్ఎస్‌పి, సిపిఐఎంఎల్, ఫార్వర్డ్ బ్లాక్, ఐయుఎంఎల్, కేరళ కాంగ్రెస్‌జోసెఫ్ వర్గం, కేరళ కాంగ్రెస్ మణి వర్గం, అప్నాదళ్ కమేరావాడి, మణితనేయ మక్కల్ కట్చి వంటి పార్టీలున్నాయి.



# వరద బాధితులను అన్నివిధాలా ఆదుకుంటాం

- పక్కా సమాచారం అందాక సిఎం నిర్ణయం
- పోలవరం బ్యాక్ వాటర్‌పై ఎపితో కలిసి పరిష్కారానికి కృషి
- రాష్ట్రం పట్ల కేంద్రం వివక్ష
- వరద నష్టాలపై మంత్రి ప్రశాంతరెడ్డి



**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతావార్త:** ప్రకృతి వైపరీత్యాలు, వరదల కారణంగా తెలంగాణలో ఇటీవల జరిగిన నష్టాలకు సంబంధించి బాధితులను అన్ని రకాలుగానూ ఆదుకుంటామని శాసనసభా వ్యవహారాల మంత్రి వి ప్రశాంతరెడ్డి స్పష్టం చేశారు. వరదలపై పూర్తిగా పక్కాగా సమాచారం రావాల్సి ఉందని, అది అందిన తదుపరి ముఖ్యమంత్రి కేసీఆర్ తగు నిర్ణయం తీసుకుంటారని స్పష్టం చేశారు. శాసనసభలో వరద నష్టాలపై శుక్రవారం జరిగిన స్వల్పకాలిక చర్చలో సభ్యులు ప్రశ్నలకు ప్రభుత్వం తరపున మంత్రి సమాధానమిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు బ్యాక్‌వాటర్ వల్ల తెలం గాణకు జరుగుతున్న నష్టంపై పక్క రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌తో సమన్వయం చేసుకుని సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఇటీవల కురిసిన కుండపోత వర్షాలతో వరదలు పోటెత్తాయని, అయితే సీఎం కేసీఆర్ సమయస్ఫూర్తితో, చతురతతో సకాలంతో స్పందించి అందరినీ అప్రమత్తం చేయడంతో ఆస్తి నష్టం, ప్రాణ నష్టం భారీగా తగ్గిందన్నారు. వరదల కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా 150 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించామన్నారు. ఈ విధంగా 770 నివాసాల నుండి ప్రజలను వరద ముంపు నుండి కాపాడామని చెప్పారు. రాష్ట్రంలోని 139 గ్రామాల్లో వరదల నష్టం ఎక్కువగా జరిగిందని తెలిపారు. 419 ఇళ్లు పూర్తిగా కూలిపోయాయని, మరో 7,500 ఇళ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయని వెల్లడించారు. కూలిన ఇళ్లకు గృహలక్ష్మి పథకంతో కలిపి 3 లక్షల రూపాయల వరకూ ఇస్తామన్నారు. అలాగే పాక్షిక నష్టం జరిగిన వాటికి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అదేవిధంగా వరదలో మృతి చెందిన వారికి 5 లక్షల రూపాయల వరకూ పరిహారం ఇస్తామని తెలియచేశారు. వర్షాల కారణంగా జరిగిన పంట నష్టంపై వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారన్నారు. వరద నష్టంపై అంచనాలు వేయకుండా ప్రతిపక్ష సభ్యులు ఎలా వాటికి లెక్కకడతారని ప్రశ్నించారు. అన్ని శాఖల నుండి నివేదికలు వచ్చిన తర్వాత పంట నష్ట పరిహారంపై నిర్ణయం తీసుకుంటామని తెలియచేశారు. మిషన్ కాకతీయ వల్ల వరద ప్రమాద తీవ్రత తగ్గిందని పేర్కొన్నారు. గతంలో ఏటా వేల సంఖ్యలో చెరువులకు గండ్లు పడేవని, అయితే మిషన కాకతీయ వద్ద చెరువుల వ్యవస్థ బలపడిందని వెల్లడించారు. గత మూడేళ్లుగా గ్రేటర్ హైదరాబాద్‌లో వరదల వల్ల రోడ్లు దెబ్బతిన్నాయని, అయితే రాష్ట్ర ప్రభుత్వ వ్యూహాత్మక రోడ్ల అభివృద్ధి వల్ల నష్టం తగ్గిందని చెప్పారు. అంతేకాకుండా నాలాల అభివృద్ధి వల్ల జీహెచ్ఎంసీలో నూ నష్టం తగ్గించగలిగామన్నారు.

**కేంద్ర సాయంపై ఎదురుచూడలేదు**

వరదలు, వడగండ్ల వానలు తదిర ప్రకృతి వైపరీత్యాలతో రాష్ట్రంలో జరిగిన నష్టాలకు సంబంధించి కేంద్ర ఆర్థిక సహాయంపై ఎప్పుడూ ఎదురు చూడ లేదని తెలిపారు. కేంద్రం సాయం చేసినా, చేయకపోయినా రాష్ట్ర ప్రభుత్వం బాధితులకు పరిహారం ఇచ్చామని వెల్లడించారు. కేంద్రం ఎన్ఆర్‌డిపి నుండి ఒక్క రూపాయి కూడా రాష్ట్రానికి ఇవ్వ లేదన్నారు. 2018 నుండి 2022 వరకూ ప్రకృతి వైపరీత్యాలు జరిగిన వివిధ రాష్ట్రాలకు 44,290 కోట్ల రూపాయలు ఇస్తే, ఇందులో తెలంగాణ పట్ల వివక్షత చూపి రూపాయి కూడా ఇవ్వకుండా సున్నా చేసిందని ఆరోపించారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో కేంద్రం సహాయం చేయకపోయినా 1,450 కోట్ల రూపాయల మేర రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీని ఇచ్చినట్లు వివరించారు. రాష్ట్రాల పట్ల కేంద్రం వివక్షత చూపుతోందని విమర్శించారు. కేంద్రం అమలు చేస్తున్న పసల్ బీమా వల్ల రైతులకు ఉపయోగం ఏదీ లేదని వ్యాఖ్యానించారు. మూడు గంటలు ఇస్తామని కాంగ్రెస్, మోటార్లకు మీటర్లు పెడతామని బిజెపిలు చెబుతున్నాయని, ఇవి తెలంగాణ ప్రజలకు ఏం న్యాయం చేస్తాయని నిలదీశారు.

## ప్రారంభమైన మెడికల్ కౌన్సెలింగ్ ప్రక్రియ

### ఆదివారం వరకు కన్వీనర్ కోటా సీట్లకు వెబ్‌ఆప్షన్ల అవకాశం

**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతావార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు మెడికల్ కాలేజీల్లో 2023-24 విద్యా సంవత్సరం ఎంబీబీఎస్, బీడీఎస్ కోర్సుల్లో ప్రవేశాల కోసం కాళోజీ హెల్త్ యూనివర్సిటీ నోటిఫికేషన్‌ను జారీ చేసిన సంగతి తెలిసిందే. అందులో భాగంగా ఆదివారం వరకు కన్వీనర్ కోటా సీట్లకు అర్హులైన వారు వెబ్ ఆప్షన్లను ఇవ్వడానికి అవకాశం కల్పించారు. ఆదివారం సాయంత్రం 6 గంటల వరకు వెబ్‌ఆప్షన్లకు అవకాశం కల్పించారు. తుది మెరిట్ జాబితాలోని అర్హులైన విద్యార్థులకు కళాశాలల వారీగా ఆప్షన్లను నమోదు చేసుకోవాలని యూనివర్సిటీ అధికారులు పేర్కొన్నారు. మెరిట్ జాబితా, మెడికల్ కాలేజీల వారీగా సీట్ల వివరాలను కాళోజీ హెల్త్ యూనివర్సిటీ అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపరిచినట్టు ప్రకటించింది. రాష్ట్రంలోని కన్వీనర్ కోటా సీట్లతోపాటు యాజమాన్య కోటా సీట్లకు కూడా దరఖాస్తులకు నోటిఫికేషన్‌ను జారీ చేసింది. ఇందుకు సంబంధించి దరఖాస్తులను ఈ నెల 12వ తేది వరకు అప్‌లోడ్ చేయడానికి అవకాశం కల్పించారు. నీట్-2023లో అర్హత సాధించిన వారు యాజమాన్య కోటా సీట్లకు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులనీ యూనివర్సిటీ ప్రకటించింది. దరఖాస్తుల అనంతరం మెరిట్ జాబితాను ప్రకటిస్తారు. కన్వీనర్ కోటా ఫీజును పెంచకుండా యథావిధిగా కొనసాగించనున్నారు. గత బ్లాక్ పిరియడ్‌లో ఉన్న రూ. 12,000 ఫీజునే రానున్న బ్లాక్ పిరియడ్ 2023-24 నుంచి 2025-26 వరకు కొనసాగుతుందని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రైవేటు మెడికల్ కాలేజీల్లో కూడా కన్వీనర్ కోటాలో సీటు పొందిన వారు కూడా ఇదే ఫీజును చెల్లించాల్సి ఉంటుంది. ప్రైవేటు, మైనారిటీ, నాన్‌మైనారిటీ, ఈఎస్‌ఐ కాలేజీలోలన ఏ కేటగిరికి చెందిన కన్వీనర్ కోటా సీట్ల ఫీజును గతంలో రూ. 60,000 ఉండగా.. రానున్న మూడేళ్లపాటు కూడా ఫీజును పెంచకుండా యథాతథంగా కొనసాగించనున్నారు.

## హైదరాబాద్ ఓల్డ్ సిటీలో విద్యుత్ సరఫరా మెరుగు

### శాసనమండలిలో మంత్రి జగదీశ్‌రెడ్డి



**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతావార్త:** హైదరాబాద్ ఓల్డ్ సిటీలో 1404.58 కోట్ల రూపాయలతో నిరంత రాయంగా విద్యుత్ సరఫరా చేస్తున్నామని ఇందనశాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి సమాధానం తెలిపారు. మీర్జా రియాజల్ హసన్, మిర్జా రహామత్ బేగ్ అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానం ఇస్తూ పాత నగరంలో ఏలాంటి అనధికార విద్యుత్ కోతలు లేవని ఆయన తెలిపారు. టిఎస్‌పిడిసిఎల్ 447.29 కోట్ల రూపాయలతో మౌళిక వసుతులు కల్పి స్తున్నదని తెలిపారు. ట్రాన్స్‌కో 957.29 కోట్లతో మౌళిక వసతులు అభివృద్ధి చేస్తున్నదని తెలిపారు. ఏదైనా మరమ్మతుల కోసం విద్యుత్ సరఫరా నిలిపి వేస్తారు కానీ కోతలు లేవని అన్నారు. అండర్‌గ్రౌండ్ కేబుల్ పై విధాన పరమైన నిర్ణయం తీసుకోవాలని ప్రస్తుతం ఆ విధమైన ఆలోచన లేదని ఎంఎల్‌సిలు అడిగిన ప్రశ్నకు జగదీశ్వర్ తెలిపారు.

## డబుల్‌బెడ్ ఇంటిపట్టా కోసం హాల్‌చల్

### ప్రధాన రహదారిపై పెట్రోల్ బాటిల్‌తో ఒకరి ఆత్మహత్యాయత్నం

**పుల్కల్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** డబుల్‌బెడ్ ఇంటి కోసం ఓ వ్యక్తి పెట్రోల్ బాటిల్‌తో ప్రధాన రహదారిపై హాల్‌చల్ చేస్తూ ఆర్టీసి బస్సు ఢీకొనడంతో అతడి కాలు నుజ్జునుజ్జయిన ఘటన పుల్కల్‌లో శుక్రవారం జరిగింది. ఎస్ఐ విజయ్‌కుమార్ కథనం ప్రకారం... సంగారెడ్డి జిల్లా అందోల్ నియోజక వర్గంలోని మండల కేంద్రమైన పుల్కల్‌కు చెందిన బట్టి చిరంజీవిరాజుకు డబుల్‌బెడ్ ఇల్లు మంజూరయింది. ఇల్లు మంజూరు అయినా ఇంటి పట్టా సర్టిఫి కెట్‌ను ఇవ్వడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు జాప్యం చేస్తున్నారని నిరసిస్తూ శుక్రవారం మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై పెట్రోల్ బాటిల్ పట్టుకుని రోడ్డుపై అటూ ఇటు వెళుతున్న వాహనాలను అడ్డుకుంటూ హాల్‌చల్ చేస్తున్నాడు. అదే తరుణంలో అటుగా వస్తున్న ఆర్టీసి బస్సుకు అడ్డుగా వెళ్లడంతో చిరంజీవి కాలిపై నుంచి బస్సు పోయిందన్నారు. క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం జిల్లా కేంద్రమైన సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ విజయ్‌కుమార్ పేర్కొన్నారు. పుల్కల్‌కు 48 డబుల్‌బెడ్ ఇండ్లు నిర్మించి డ్రా పద్ధతిలో లబ్ధిదారులను ఎంపిక చేశారు. క్షతగాత్రుడి భార్య బట్టి మమత పేరిట డి-1 సెక్షన్‌లో ఇంటిని కేటాయించారు. లబ్ధిదారులందరూ ఆ ఇండ్లలోనే నివాసం ఉంటున్నారు. ఇంటి సర్టిఫికెట్లను మంత్రి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందించేందుకు ఆలస్యం చేస్తున్నట్లుగా తెలుస్తోంది. ఈ విషయాన్ని తహసీల్దార్ రాజయ్య దృష్టికి 'ప్రభాతవార్త' తీసుకుపోగా బట్టి మమత కూడా కుటుంబసభ్యులతో డబుల్‌బెడ్ ఇంట్లోనే నివాసం ఉంటున్నారని, ఇంటి సర్టిఫికెట్ ఇంకా జారీ చేయలేదన్నారు.

## రాష్ట్రంలో గురుకుల విద్యార్థులకు కార్పొరేట్ విద్య

- ఎనిమిదేళ్లలో 731 గురుకులాలు
- రూ.13,528 కోట్లు వ్యయం చేశాం
- మంత్రి కొప్పుల ఈశ్వర్



**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతావార్త:** పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నామని అంతేకాకుండా కార్పొరేట్ స్థాయిలో విద్యను అందిస్తున్న రాష్ట్రం తెలంగాణ అని మంత్రి కొప్పుల ఈశ్వర్ తెలిపారు. శాసనసభలో ప్రశ్నోత్తరాల కార్యక్రమంలో సభ్యులు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో గడిచిన 8 సంవత్సరాలలో 731 గురుకుల పాఠశాలలు, కళాశాలలను ఏర్పాటు చేశామన్నారు. గురుకులాల నిర్వహణకు రూ.13,528కోట్ల రూపాయలను ఖర్చుచేశామన్నారు. గురుకుల విద్యా సంస్థలు సాధించినటువంటి విజయాలు దేశానికి గర్వకారణం అన్నారు. ఏ ప్రాంతమైతే విద్యావ్యవస్థలో ఉన్నతంగా ముందుకు వెళ్తుందో ఆ ప్రాంతం అన్ని రంగాలలో అభివృద్ధి సాధిస్తుందని సిఎం నమ్మారన్నారు. ఈక్రమంలోనే ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ విద్యార్థులకు గురుకులాలు స్థాపించారన్నారు. విద్యకు దూరంగా ఉన్న వీరందరిని నాణ్యమైన విద్యను అందిస్తున్నామన్నారు. రాష్ట్రంలో గురుకులాలకు ప్రాధాన్యత పెరిగిందన్నారు. 1971లో నల్గొండ జిల్లాలో సర్వేల్‌లో గురుకుల పాఠశాలలను స్థాపించారన్నారు. ఆ గురుకులంలో చదువుకున్న వారు ఉన్నత స్థానాలకు ఎదిగారన్నారు. గత ప్రభుత్వాలు గురుకులాలు స్థాపించినప్పటికీ వాటిని అభివృద్ధి చేయలేదన్నారు. పట్టించుకోలేదన్నారు. అందుకే ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరువాత గురుకులాకు కెసిఆర్ అత్యంత ప్రాధాన్యత ఇచ్చారన్నారు. 731 గురుకులాలను ప్రారంభించి, సకల సౌకర్యాలు కల్పించారన్నారు. పాతవి, కొత్తవి మొత్తం 1022 గురుకుల పాఠశాలలను అద్భుతంగా నిర్వహిస్తున్నామన్నారు. పేద విద్యార్థులను దృష్టిలో ఉంచుకుని వాటిని అప్‌గ్రేడ్ చేస్తున్నామన్నారు. డిగ్రీస్థాయిలో గురుకులాలను స్థాపించడం జరిగిందన్నారు. ప్రత్యేక కోర్సులను డిగ్రీ కళాశాలల ద్వారా అందిస్తున్నామన్నారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. గురుకులాల్లో చదివిని విద్యార్థులు ఉన్నత ఉద్యోగాలు సాధించి, మంచి జీవితాన్ని గడుపుతున్నారన్నారు. సభ్యులు అక్బరుద్దిన్ ఓవైసి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యార్థులు, వర్గాల వారీగా అందరికి గురుకులాలు ఉన్నాయని, కానీ మైనార్టీలకు డిగ్రీ విద్యను అందించేందుకు కళాశాల లేదని, ఈ విషయంలో మంత్రి చొరవ తీసుకోవాలన్నారు.

**ఆరోగ్య లక్ష్మి పథకంతో 1.93 కోట్ల మందికి లబ్ధి**

**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతావార్త:** రాష్ట్రంలో అంగన్‌వాడీ సెంటర్‌ల ద్వారా ఆరోగ్యలక్ష్మి పథకం అద్భుతంగా అమలవుతుందని రాష్ట్ర ఎస్సీ అభివృద్ధి శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ స్పష్టం చేశారు. శుక్రవారం శాసనసభ ప్రశ్నోత్తరాల కార్యక్రమంలో భాగంగా సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. ఆరోగ్యలక్ష్మి పథకం ద్వారా రాష్ట్రంలో కోటి 93లక్షల 60వేల 944 మంది లబ్ధిపొందుతున్నారన్నారు. వీరిలో 20,67,055 మంది గర్భిణీ స్త్రీలు ఉన్నారని, 19,26,388 మంది పాలిచ్చే తల్లులు ఉన్నారన్నారు. ఏడు నెలల నుంచి మూడు సంవత్సరాల మధ్య ఉన్న పిల్లలు 97,44,438 ఉండా, మూడు సంవత్సరాల నుంచి ఆరు సంవత్సరాల మధ్య ఉన్న వారు 54,59,211 మంది ఉన్నారన్నారు. తక్కువ బరువు ఉన్న పిల్లలు 1,77,852 మంది ఈ పథకం ద్వారా లబ్ధిపొందుతున్నారన్నారు. జనవరి 2015 నుంచి జూన్ 30, 2023 వరకు 16 వందల 33కోట్ల 26లక్షల రూపాయలు ఖర్చు చేసినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఆరోగ్యలక్ష్మి గొప్పగా అమలవుతుందన్నారు. మాతాశిశు మరణాలను తగ్గించడమే లక్ష్యంగా ఈ పథకాన్ని ప్రవేశపెట్టామన్నారు. గర్భిణీలు, పిల్లలకు ఐరన్, ఫోలిక్ యాసిడ్స్ మెడిసిన్స్ అందించి రక్తహీనతను నివారిస్తున్నామన్నారు. అంగన్‌వాడీల ద్వారా ఈ పథకం అమలు చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు.

## నేడు ఎంసెట్ కౌన్సెలింగ్ తుదివిడత సర్టిఫికెట్ వెరిఫికేషన్

### ఆదివారం వరకు వెబ్‌ఆప్షన్లకు అవకాశం

**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతావార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో 2023-24 విద్యా సంవత్సరంలో ఇంజనీరింగ్ మొదటి సంవత్సరంలో అడ్మిషన్ల కోసం చేపట్టిన కౌన్సెలింగ్ తుది విడత శుక్రవారం ప్రారంభమైంది. నేడు(శనివారం) సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను చేపట్టనున్నారు. ఇప్పటికే దరాఖాస్తు చేసుకున్న విద్యార్థులు తమకు కావల్సిన కాలేజీలను ఎంపిక చేసుకోవడానికి నేటి నుంచి ఆదివారం వరకు వెబ్ ఆప్షన్లను ఇవ్వడానికి అవకాశం కల్పించారు. వెబ్ ఆప్షన్లు ఇచ్చిన వారికి ఈ నెల 9న సీట్ల కేటాయింపు చేపట్టనున్నారు. ఇదే ఎంసెట్-2023కి సంబంధించిన తుది విడత కౌన్సెలింగ్. ఇప్పటికే రెండు విడతల్లో కౌన్సెలింగ్ ముగియగా.. ఇది తుది విడత కౌన్సెలింగ్ అని అధికారులు ప్రకటించారు.

## ఫలక్‌నుమాలో టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన జూదగాళ్లు

**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలో జూదాన్ని సర్కారు నిషేధించినా అనేకచోట్ల చాటుమాటున ఇ ది ఇంకా కొనసాగుతూనే వుంది. పాతబస్తీలోని ఫలక్‌ను మాలో ఓ ఇంట్లో జూదం ఆడుతున్నట్లు సమాచారం అందుకున్న దక్షిణ మండల టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడిచేయగా మొత్తం తొమ్మిది మంది పేకాటరాయుళ్లు పేకాట ఆడుతూ పట్టుబడ్డారు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి 17,840 రూపాయలరు, 104 పేక ముక్కలను జప్తు చేశారు. పట్టుబడ్డ నిందితులను తదుపరి విచారణ నిమిత్తం ఫలక్‌నుమా పోలీసులకు అప్పగించారు. టాస్క్‌ఫోర్స్ అదనపు డిసిపి నరసింహారావు నేతృత్వంలో ఇన్‌స్పెక్టర్ రమేష్ నాయక్ ఆధ్వర్యంలో ఈ దాడులు జరిగాయి.

## ఉస్మానియాలో బాలుడికి కాలేయ మార్పిడి విజయవంతం

**హైదరాబాద్ (గోషామహల్), ఆగస్టు 4, ప్రభాతవార్త:** అవయ దానంపై ప్రజలకు అనేక అపోహలు ఉన్నాయని, అవి సరికావని, జీవన్మృతుల్లో ఒకరి నుంచి సేకరించిన 9 అవయవాల ద్వారా ఇతరులకు ప్రాణదానం చేయవచ్చునని ఉస్మానియా ఆసుపత్రి సూపరింటెండెంట్ ప్రొఫెసర్ డాక్టర్ బి.నాగేందర్ వెల్లడించారు. ఆసుపత్రిలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో ఆరేళ్ల బాలుడికి సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజీ విభాగం వైద్యులు చేసిన కాలేయ మార్పిడి శస్త్రచికిత్స వివరాలను వెల్లడించారు. కుల్కచర్ల మండలం, చెల్లాపూర్ గ్రామానికి చెందిన చెన్నయ్య, యశోద దంపతుల కుమారుడు సాయి ప్రణీత్(6) రెండేళ్లుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నాడు. స్థానిక వైద్యుల సూచనల మేరకు నిలోఫర్ ఆసుపత్రికి వెళ్లగా రోగనిర్ధారణ పరీక్షలు చేసిన తర్వాత అక్కడి వైద్యుల సూచన మేరకు నెల రోజుల క్రితం ఉస్మానియా ఆసుపత్రి వైద్యులను సంప్రదించారు. సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ విభాగం అధిపతి డాక్టర్ సిహెచ్.మధుసూదన్ నేతృత్వంలోని వైద్యుల బృందం బాలుడికి కాలేయం దెబ్బతిన్నట్లు గుర్తించి, కాలేయ మార్పిడి అవసరమని నిర్ధారించారు. కుమారుడికి కోసం కాలేయం ఇచ్చేందుకు తండ్రి ముందుకు రావడంతో అతడి నుంచి 250 గ్రాముల కాలేయాన్ని సేకరించారు. సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజీ, నిలోఫర్ వైద్యులు, నెఫ్రాలజీ, అనస్తీషియా తదితర విభాగాల సమన్వయంతో దాదాపు 20 గంటలపాటు శ్రమించి బాలుడికి కాలేయ మార్పిడి శస్త్రచికిత్సను విజయవంతంగా పూర్తి చేసినట్లు బి.నాగేందర్ తెలిపారు. తండ్రి, కొడుకు కోలుకోవడంతో వారిని డిశ్చార్జి చేశారు. నగరంలో ఎక్కడా చిన్న పిల్లలకు కాలేయ మార్పిడి చేసే సౌలభ్యం లేదని, ఉస్మానియా ఆసుపత్రిలోని అత్యాధునిక పరికరాలు, నిష్ణాతులైన వైద్యుల సమన్వయంతోనే ఇది సాధ్యమయిందన్నారు. కాలేయ మార్పిడి శస్త్ర చికిత్సలకు సాధారంగా 20 యూనిట్ల రక్తం అవసరమవుతుందని, కాని ఈ బాలుడికి ఎక్కువ రక్తం అవసరం లేకుండా పోయిందని, విజయ వంతంగా కాలేయ మార్పిడి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు మధుసూదన్, పాండు నాయక్, పావని, మనీషాసహాయ్, ఆర్ఎంఒలు డాక్టర్లు శేషాద్రి, సాయిశోభా, ఎండి.రఫీ, విజయ్, భాస్కర్, నర్సింగ్ సూపరింటెం డెంట్ సుజాత రాథోడ్‌లతోపాటు అవయవదాతలు పాల్గొన్నారు. మరోసారి తమకు సాటి లేరని ఉస్మానియా ఆసుపత్రి వైద్యులు నిరూపించుకున్నారు.



కోలుకున్న బాలుడు, అతడి తండ్రితో ఆసుపత్రి వైద్య బృందం

## సంఘటిత, అసంఘటితరంగ కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

### ప్రొఫెసర్ హరగోపాల్




కార్మిక సమస్యలు పరిష్కరించాలంటూ చేపట్టిన కార్మిక గర్జన ర్యాలీ

**హైదరాబాద్ (ధర్నాచౌక్), ఆగస్టు 4, ప్రభాతవార్త:** సంఘటిత, అసంఘటిత రంగాలలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సామాజిక వేత్త ప్రొఫెసర్ హరగోపాల్ డిమాండ్ చేశారు. శుక్రవారం భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టియూ) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో వివిధ రంగాలలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలంటూ కార్మిక గర్జన పేరుతో మహాధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు ముఖ్య అతిథిగా హాజరై హరగోపాల్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్పోరేట్‌లకు అనుకూలంగా వ్యవహరిస్తూ కార్మికరంగాన్ని దెబ్బతీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారంలోకి రాకముందు కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేస్తానని చెప్పి, అధికారంలోకి వచ్చిన కేసీఆర్ ఆ ఊసే ఎత్తటం లేదని ఆరోపించారు. 2016లో సుప్రీం కోర్టు సమాన పనికి సమాన వేతనాలు ఇవ్వాలని తీర్పు ఇచ్చినప్పటికీ అమలుకు నోచుకోలేదని అన్నారు. రెండు సంవత్సరాల క్రితం ఫైనల్ నోటిఫికేషన్ ఇచ్చిన 5 జీవోలకు నేటికీ గెజిట్ ముద్రించలేదని గుర్తు చేశారు. కార్మికులకు వ్యతిరేకంగా కేంద్రం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్స్‌ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఐఎఫ్‌టియూ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వి.కృష్ణ, కే.సూర్యంలు మాట్లాడుతూ కనీసవేతనాల 5 జీవోలను గెజిట్ చేయాలని, కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని, అసంఘటిత కార్మికులకు కనీస పెన్షన్, బీడీ కార్మికులకు జీవన భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. మహాధర్నాలో సీపీఐ ఎంఎల్ ప్రజా పంథా కార్యదర్శి పి.రంగారావు, ఐఎఫ్‌టియూ ఉపాధ్యక్షురాలు ఎస్.ఎల్.పద్మ, భవన నిర్మాణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం.హన్మేష్, తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎం.నరేందర్ వివిధ కార్మిక సంఘాల నేతలు, వివిధ జిల్లాల నుండి తరలి వచ్చిన కార్మికులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## హరితహారంతో పర్యావరణ ప్రియంగా తెలంగాణ

- పెరిగిన 7.7 శాతం పచ్చదనం
- సాగు యోగ్యంగా 67 వేల ఎకరాల గిరిజన భూములు
- దేవాదాయ భూముల్లో 40శాతం ఆక్రమణ
- 6,541 గుళ్లకు ధూపదీప నైవేద్యం కింద రూ. 10,000లకు పెంపు
- అటవీ పర్యావరణ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి



**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త :** హరితహారంతో పర్యావరణ ప్రియంగా తెలంగాణ రూపొందినదని 2015-16లో ఈ కార్యక్రమం ప్రారంభించిన నాటి నుంచి రూ.11,095 కోట్లు వ్యయంతో 283.82కోట్ల మొక్కలు నాటినామని అటవీ పర్యావరణ శాస్త్ర సాంకేతిక విజ్ఞాన మరియు దేవాదాయశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి శాసనమండలిలో ఎమ్మెల్సీలు పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, దేశపతి శ్రీనివాస్, రవీందర్‌రావు అడిగిన ప్రశ్నంకు సమాధానం తెలిపారు. ఇండియా స్టేట్‌ఆఫ్ ఫారెస్ట్ రిపోర్ట్స్ శాటిలైట్ రిమోట్ సెన్సింగ్ డేటా వినియోగించి భారత అటవీ సర్వే చేసిన ద్వైవార్షిక మదింపు నివేదిక ముద్రించిన సమాచారం ప్రకారం 2015 నుంచి 2021 వరకు తెలంగాణలో 7.70శాతం పచ్చదనం పెరిగిందని శాస్త్రీయంగా వెల్లడైనదని ఆయన తెలిపారు. సిఎం గిరి వికాస పథకం కింద రూ.126 కోట్లు వ్యయం చేసి 23082 గిరిజనులకు సంబంధించిన 66,664.28 ఎకరాల భూమిని సాగుయోగ్యంగా చేశామని ఇంద్రకరణ్ రెడ్డి వెల్లడించారు.

రాష్ట్రంలో గిరిజనుల జీవనోపాధికి అటవీ ఉత్పత్తులు కూడా ప్రభుత్వం సేకరించి 4205 కుటుంబాలకు రూ.38.44 కోట్లు వారికి చెల్లించామని తెలిపారు. నిర్మల్‌లో 120 మందికి తేనే తీసేవారికి జీవనోపాధి కల్పించామని ఆయన చెప్పారు. 1161 గిరిజనులకు లబ్ధి చేకూర్చే రూ.29.60 కోట్ల రూపాలతో 173 ఎం ఎస్ ఎం ఇ యూనిట్లు మంజూరు చేశామని ఆయన వివరించారు.ఇందులో రూ. 17.76 కోట్లు ట్రైకార్ సబ్సిడీ ఇచ్చింది. రూ. 8.88కోట్లు బ్యాంకు రుణం కల్పించింది. జెఎల్ జి పథకం కింద రూ 2.96 కోట్లు తొడ్పాటు కలిగించారు. ఎమ్మెల్సీ ఎగ్గె మల్లేశం అడిగిన ప్రశ్నకు ఇంద్రకరణ్ రెడ్డి సమాధానం ఇస్తూ దేవాదాయశాఖకు 82వేల ఎకరాల భూములు ఉండేవని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందే దేవాదాయ భూముల్లో 40శాతం మేరకు ఆక్రమణకు గురయ్యాయని ఆయన తెలిపారు,దేవాదాయశాఖకు అయితే తెలంగాణ ఏర్పాటు అయ్యాక అందులో 20,000 ఎకరాల భూమి స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. 6541 దేవాలయాలకు ధూపదీపనైవేద్యం కోసం ముఖ్యమంత్రి ఇటీవల అర్చకులకు 10వేల రూపాయలు పెంచారని మంత్రి తెలిపారు.

బీరప్ప దేవాలయాలు 46 అభివృద్ధికి ప్రభుత్వం నిధులు విడుదల చేసిందని ఇందులో 19 దేవాలయాలు 7.96 కోట్లతో నిర్మాణాలు పూర్తైయినవని ఆయన తెలిపారు. 11దేవాలయాల పనులు పురోగతిలో వున్నాయని వాటికి 2.49 కోట్లు వ్యయం చేశామని చెప్పారు. గజ్వేల్‌లో అటవీ పునర్జీవ పథకం చూసి దేశం మొత్తం ఆశ్చర్యం చెందినదని ఆయన తెలిపారు. 36 రకాల పండ్ల మొక్కలను కూడా రహదారులకు ఇరువైపులా మరియు అడువుల్లో పెంచాలని తద్వారా కోతులను వూళ్ళలోకి రాకుండా నివవారణ చేయాలనే సంకల్పం వుందని ఆయన తెలిపారు.

**వెదురుకు ప్రాధాన్యత ఇవ్వండి**

**కాంగ్రెస్ శాసనమండలి పార్టీ నేత జీవన్‌రెడ్డి**

హరితహారంలో వెదరు విస్తీర్ణం పెంచడంకు ప్రాధాన్యత ఇవ్వాలని దీనితో మెదర కులస్తులకు జీవనోపాధి పెంపొందిచే వీలు వుంటుందని కాంగ్రెస్ శాసన మండలి నాయకుడు టి జీవన్‌రెడ్డి అన్నారు. పచ్చదనం పర్యావరణ హితంగా వుండాలని కోతుల బెడదతో వ్యవసాయం కుంటుపడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అడవుల్లో, రోడ్డుకు ఇరువైపుల సీతాఫలాలు, మామిడి, చింత, రేగు, పనస, జామ అల్లనేరడి, తునికి, వంటి పండ్ల మొక్కలు పెట్టాలని ఆయన సూచించారు. ముదిరాజ్, బెస్త ఇతర కులస్తులకు ఈ పండ్ల చెట్లతో ఉపాధి కలుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రస్తుతం హరితహారంలో నాటే మొక్కలు నీడను కానీ ఫలాలు కానీ ఇవ్వని పెడుతున్నారని ముఖ్యంగా కోనాకార్పస్ మొక్కల వల్ల శ్వాసకోశ ఇబ్బందులు తలెత్తే అవకాశం వుందని అన్నారు. కోనాకార్పస్ చెట్లను తొలగించి వాట స్థానంలో కానుగ చెట్లను నాటాలని ఆయన కోరారు. కోతులు చంపాలంటే ధైర్యం రాదు కనీసం వాటికి పునరుత్పత్తిని తగ్గించేలా చేయండి అని జీవన్‌రెడ్డి కోరారు. నిర్మల్‌లో ఒక్కటే స్టెర్‌లైజ్ కేంద్రం వుందని ఇది అన్ని కోతులకు చేయడం సాధ్యం కాదని వాటిని విస్తరించాలని కోరారు.

## విఆర్ఏల సర్దుబాటుకు 14,954 పోస్టుల మంజూరు

ఆర్థిక శాఖ మంజూరు.. ఉత్తర్వులు జారీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 4:** తెలంగాణలో గ్రామ రెవెన్యూ సహాయకుల(విఆర్ఏ)ల సర్దుబాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా పోస్టులు మంజూరు చేసింది. ప్రభుత్వ విభాగాల్లోని వివిధ శాఖల్లో విఆర్ఏల సర్దుబాటు కోసం 14,954 పోస్టులను మంజూరు చేసింది. రెవెన్యూ శాఖలో 2,451 జూనియర్ అసిస్టెంట్, 2113 రికార్డ్ అసిస్టెంట్, 679 సబార్డినేట్ పోస్టులు మంజూరు చేసింది. మిషన్ భగీరథ శాఖలో 3,372 హెల్పర్ పోస్టులు, నీటిపారుదల శాఖలో 5,063 లష్కర్, హెల్పర్ పోస్టులు, మున్సిపల్ శాఖలో 1266 వార్డు ఆఫీసర్ పోస్టులు కేటాయించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. విఆర్ఏల విద్యార్హతలు, సామర్థ్యాల మేరకు వారిని వివిధ శాఖల్లో సర్దుబాటు చేయాలని సిఎం కెసిఆర్ అధికారులను ఆదేశించిన విషయం తెలిసిందే. విఆర్ఏల సేవలు విస్తృతంగా వినియోగించుకోవాలని, వారి అభిప్రాయాల మేరకు చర్యలు తీసుకోవాలని నిర్ణయం తీసుకున్నారు. విఆర్ఏల సర్దుబాటుపై మంత్రి కెటిఆర్ నేతృత్వంలో మంత్రివర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేశారు. ఉపసంఘం విఆర్ఏలతో చర్చించి, వారి అభిప్రాయాలు తీసుకుంది. చర్చల అనంతరం ఉపసంఘం సూచనల ప్రకారం విఆర్ఏలను సర్దుబాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం పోస్టులు మంజూరు చేసింది.

## ఘనంగా ప్రకటిస్తోంది కానీ.. అమలు చేయట్లేదు

కంటింజెంట్ సిబ్బందికి కనీసం రూ.10వేలు చెల్లించాలి

ప్రైవేటు స్కూళ్లలో ఫీజులను నియంత్రించాలి

అసెంబ్లీలో బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 4:** తెలంగాణ వర్షాకాల అసెంబ్లీ సమావేశాల్లో హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ విద్యా,వైద్యా రంగాల విషయంలో పలు అంశాలను శాసనసభలో లేవనెత్తారు. వైద్యశాఖకు కేటాయించిన బడ్జెట్‌ను పూర్తిగా ఖర్చు చేయాలని ఆయన సూచించారు. విద్యా సంస్థల్లో ఇన్‌ఛార్జిలను కాకుండా పూర్తి స్థాయి అధికారులను నియమించాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఔషధాలు, వసతులను పెంచాలని అన్నారు. ఏఎన్ఎంలు అందరికీ సమాన వేతనం ఇవ్వాలని చెప్పారు. వైద్య విద్యార్థులకు స్టయిఫండ్ పెంచాలని తెలిపారు. కంటింజెంట్ సిబ్బందికి కనీసం రూ.10వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. వైద్యశాఖకు కేటాయించిన బడ్జెట్‌ను పూర్తిగా ఖర్చు చేయాలని అన్నారు. అప్‌గ్రేడ్ చేసిన ఆసుపత్రులకు వైద్య సిబ్బందిని కేటాయించలేదని ఆరోపించారు. వాటికి అదనంగా రూపాయి కూడా రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వలేదని విమర్శించారు. ప్రభుత్వం బడ్జెట్ ఇస్తామని ఘనంగా ప్రకటిస్తోంది కానీ... అమలు చేయటం లేదని ఆరోపించారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాల పరిస్థితి దారుణంగా ఉందని... అటెండర్లు లేని దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికీ దాదాపు 30లక్షల మంది పిల్లలు ప్రైవేటు స్కూళ్లలో చదువుతున్నారని గుర్తు చేశారు. ప్రభుత్వానికి ప్రైవేటు స్కూళ్లల్లో ఫీజులను నియంత్రించాల్సిన అవసరం ఉందని తెలిపారు. కేజీబీవీల్లో బోధన, బోధనేతర సిబ్బందిని క్రమబద్ధీకరించాలని కోరారు. సదరు పాఠశాల సిబ్బందిని చాలా రాష్ట్రాల్లో క్రమబద్దీకరించారని వెల్లడించారు. పొరుగు రాష్ట్రాల్లో కేజీబీవీ సిబ్బందికి రూ.30వేలకు పైగా వేతనం ఇస్తున్నారని అన్నారు. ఇప్పటికే ప్రభుత్వ విశ్వవిద్యాలయాలు నిర్వీర్యం అవుతున్నాయని విచారం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రముఖ విద్యా సంస్థ ఉస్మానియా వర్సిటీ 19 ర్యాంకులు కోల్పోయిందని గుర్తు చేశారు. పేద విద్యార్థులు ఉంటున్న ప్రభుత్వ వర్సిటీల్లో కొత్త హాస్టళ్లు నిర్మించాలని చెప్పారు. జూనియర్ కాలేజీల్లో కాంట్రాక్టు లెక్చరర్లను ప్రతి సంవత్సరం రెన్యువల్ చేయాలని తెలిపారు. జూనియర్ లెక్చరరన్లకు 12 నెలలకు వేతనం చెల్లించాలని సభలో పేర్కొన్నారు. దీంతో పాటు అన్ని శాఖల్లో ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి వేతనాలు ప్రతి నెలా చెల్లించాలని చెప్పారు.

## దేశంలోనే గురుకులాల ఏర్పాటులో తెలంగాణ అగ్రగామి: మంత్రి సత్యవతి రాథోడ్



**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాత వార్త:** తెలంగాణలో గురుకులాలు ఏర్పాటు చేస్తున్నారు కాని దానికి తగిన మౌళిక వసతులు కల్పించడంలో ప్రభుత్వం చిత్తశుద్ధి చూపడంలేదని బిజెపి మద్దతుదారైన ఎవిఎన్ రెడ్డి ప్రశ్నను సంధించగా గిరిజన సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్ స్పందిస్తూ దేశంలోనే గురుకులాల ఏర్పాటులో తెలంగాణ అగ్రగామి అని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం 97 గురుకులాలను ఇప్పటి వరకు ఏర్పాటు చేసిందని తెలిపారు. తెలంగాణలో మొత్తంగా 188 గురుకులాలు ఉన్నాయని తెలిపారు. గురుకులాల ద్వారా 8300 బోధన సిబ్బందిని నియామకం చేశామని వివరించారు. టిఎస్ పిఎస్ తో 345మందిని నియమించామని చెప్పారు. 2023 సంవత్సరంలో 522 కోట్లు గిరిజ గురుకులాల విద్యకు కేటాయించామని తెలిపారు. సర్వేల్ గురుకుల వలే ప్రస్తుత గురుకులాలు లేవని దీనితో అక్కడ విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని ఆయన తెలిపారు. సత్యవతి రాథోడ్ గిరిజన గురుకులాలలో కెజి టు పిజి విద్య మొదలైందని అన్నారు.

## వివేకా హత్య కేసులో కీలక పరిణామం

శివశంకర్ రెడ్డి బెయిల్‌కు దరఖాస్తు చేసుకోవచ్చు : సుప్రీం

**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల్లో సంచలనం రేపిన మాజీ మంత్రి వివేకానంద రెడ్డి హత్య కేసులో శుక్రవారం నాడు మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ఏ5 నిందితుడుగా వున్న శివశంకర్ రెడ్డి బెయిల్ దాఖలు చేసుకునేందుకు సుప్రీం కోర్టు అనుమతినిచ్చింది. శివశంకర్ రెడ్డి బెయిల్ దాఖలు కు ట్రయల్ కోర్టులో ఎలాంటి అడ్డంకులు లేవని న్యాయస్థానం స్పష్టం చేసింది. వివేకానంద రెడ్డి హత్య కేసుకు సంబంధించిన విచారణ సెప్టెంబర్ వరకు పొడిగించినందున శివశంకర్ రెడ్డి బెయిలు కోసం దరఖాస్తు చేసుకోవచ్చని గతంలో జస్టిస్ ఎంఆర్ షా నేతృత్వంలోని ధర్మాసనం ఇచ్చిన ఉత్తర్వులను శివశంకర్ రెడ్డి జైలులో సుప్రీం కోర్టులో సవాల్ చేయగా దీనిపై శుక్రవారం నాడు జస్టిస్ విక్రమ్‌నాథ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారించింది. దీనిపై షా ఇచ్చిన ఉత్తర్వులపై సుప్రీం కోర్టు స్పష్టతనిచ్చి ంది. బెయిలు కోసం జస్టిస్ షా ధర్మాసనం ఇచ్చిన ఉత్తర్వులు అడ్డురావని పేర్కొంది. భాగస్వామ్య పక్షాల అందరి వాదనలు విని మెరిట్స్ ఆధారంగా శివశంకర్ రెడ్డి బె యిల్ పిటిషన్‌పై తుది నిర్ణయం తీసకోవచ్చని సుప్రీం కోర్టు వెల్లడించింది. ఇదిలావుండగా వివేకానంద రెడ్డి హత్య కేసులో సహ నిందితుడుగా వున్న కడప ఎంపి అవినాష్ రెడ్డి ఈ నెల 14వ తేదీన నాంపల్లిలోని సిబిఐ కోర్టుకు రావాలని న్యాయస్థానం సమన్లు జారీ చేయడం తెలిసిందే.

## ప్రజలకు ఉపయోగపడేవి నిర్మించని సర్కార్

విద్యలో తెలంగాణ చివరి నుంచి ఆరోస్థానం

అసెంబ్లీలో సిఎల్పీ నేత భట్టి విక్రమార్క ఆరోపణ



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 4:** తెలంగాణ అసెంబ్లీ సమావేశంలో వైద్య రంగంపై శుక్రవారం వాడీవేడిగా చర్చ జరిగింది. సిఎల్పీ నేత భట్టి విక్రమార్క వైద్య విద్య, కొత్త ప్రభుత్వ ఆసుపత్రుల అంశం గురించి పలు ప్రశ్నలు లేవనెత్తారు. హైదరాబాద్ చుట్టూ ఐదు ఆసుపత్రులు కడతామని హామీ ఇచ్చిన బిఆర్ఎస్ ప్రభుత్వం... ఒక్కటైనా నిర్మించారా? భట్టి విక్రమార్క ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తొమ్మిదేళ్లలో కొత్తగా ఒక్క ఆసుపత్రి కూడా నిర్మించలేదని ఆరోపించారు. తెలంగాణ శాసనసభలో మాట్లాడిన ఆయన.... కెసిఆర్ సర్కార్... బిఆర్ఎస్ పార్టీకి ఉపయోగపడేవి నిర్మించి... ప్రజలకు ఉపయోగపడేవి నిర్మించట్లేదని విమర్శించారు. ఉస్మానియాల్లో కొత్త భవనం నిర్మించేందుకు ఇంకా ఖాళీ స్థలం ఉందని సూచించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ అందక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని భట్టి ఆరోపించారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం నామమాత్రంగా మిగిలిందని అభిప్రాయపడ్డారు. ఫీజు బకాయిల వల్ల విద్యార్థులు సర్టిఫికెట్లు తీసుకోలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వైద్య విద్య ఫీజులు భారీగా పెంచి పేదలకు భారంగా మార్చారని ధ్వజమెత్తారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలు అందించే సిబ్బంది లేరని విమర్శించారు. ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లే ఇల్లు, పొలం అమ్ముకునే పరిస్థితి వస్తోందని దుయ్యబట్టారు, అలాగే... విద్యలో తెలంగాణ చివరి నుంచి ఆరోస్థానంలో ఉందని, ఈశాన్య రాష్ట్రాలు మాత్రమే మనకంటే తక్కువ ర్యాంకుల్లో ఉన్నాయని భట్టి విక్రమార్క సభలో వ్యాఖ్యానించారు.

## పంచాయతీ కార్మికుల వేతనాలు చెల్లించండి

కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి డిమాండ్

**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతావార్త:** పంచాయతీ కార్మికులకు సుప్రీంకోర్టు తీర్పును అనుగుణంగా వేతనాలు చెల్లించాలని కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం అసెంబ్లీ మీడియాపాయింట్ వద్ద ఆయన మాట్లాడుతూ పంచాయితీ ట్రాక్టర్లను లైసెన్స్ లేని కార్మికులతో నడిపిస్తున్నారని ఆరోపించారు. పంచాయితీ కార్మికుల సమ్మెతో కార్యకలాపాలు నిలిచిపోయాయని కార్మికులందరికీ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మికుల్లో 90శాతం మంది దళితులే ఉన్నారని వారితో ప్రభుత్వం వెట్టిచారికి చేయిం చుకుంటుందని వ్యాఖ్యానించారు. గ్రామీణ ప్రాంతాల్లో పంచాయితీ కార్మిక సిబ్బందికి రూ.8500 , పట్టణ ప్రాంతాల్లో నెలకు రూ.15.900 జీతం ఇస్తు న్నారన్నారు. ఈ జీతాన్ని సైతం నలుగురు పంచుకునేలా చేస్తున్నారన్నారు. పంచాయితీ కార్మికుల సమస్యలపై శాసనమండలిలో వాయిదా తీర్మానం ఇచ్చిట్లు తెలిపారు. వాయిదా తీర్మాణంతోనైనా ప్రభుత్వం ఈఅంశంపై చర్చించి వేతనాలు చెల్లించాలని జీవన్‌రెడ్డి డిమాండ్ చేశారు.

## బిజెపి, బిఆర్ఎస్ లోపాయికారి మిత్రత్వంపై ప్రజలలో చర్చ కావాలి

ఎఐసిసి ఇన్‌చార్జి మాణిక్‌రావ్ ఠాక్రే

**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త :** బిజెపి బిఆర్ఎస్ లోపాయికారి మిత్రుత్వంతో కలిసి పనిచేస్తున్నాయి వాళిద్దరు ఒక్కటే అని ప్రజల్లో చర్చజరిగి వాస్తవాలు గుర్తించేలా కాంగ్రెస్ శ్రేణులు ప్రజలను చైతన్య పరచాలని ఏఐసిసి తెలంగాణ ఇంచార్జ్ మాణిక్‌రావ్ ఠాక్రే అన్నారు. శాసనసభ ఎన్నికల ప్రచారకమిటీచైర్మన్ మధుయాష్కి నాయకత్వంలో శుక్రవవారం గాంధీ భవన్‌లో జరిగిన ప్రచారకమిటీ ఎగ్జిక్యూటివ్ సమావేశంలో ఏఐసిసి కార్యదర్శులు రోహిత్ చౌదరి, మన్సూర్ అలీఖాన్, వర్కింగ్ ప్రసిడెంట్స్ మహేష్‌కుమార్‌గౌడ్, అంజన్ కుమార్ యాదవ్ అజారుద్దీన్ మాజీ పిసిసి అధ్యక్షుడు వి.హనుమంతరావు పొన్నాల లక్ష్మయ్య, షబ్బీర్ అలీ, మల్లు రవి, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అనీల్‌కుమార్‌యాదవ్, రోహిం రెడ్డి సమీరుల్లా ఈ సమావేశంలో మాణిక్‌ఠాక్రే మాట్లాడుతూ రాహూల్ గాంధీ ఖమ్మం సభతో రాష్ట్రంలో కాంగ్రెస్‌కు అనుకూల వాతావర్ణం ఏర్పడిందని అన్నారు.

బిఆర్ఎస్, బిజెపి తోడుదొంగలకు సిన్మా చూపిస్తా అంటూ మధు యాష్కి అన్నారు,

## మణిపూర్ ఘటనపై జెఎసిగా ఏర్పడి పోరాడుతాం

### జస్టిస్ చంద్రకుమార్

**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతావార్త:** మణిపూర్ సంఘటనపై జాయింట్ యాక్షన్‌గా ఏర్పడి పోరాడుతామని జస్టిస్ చంద్రకుమార్ అన్నారు. ఈమేరకు శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ప్రజాస్వామిక, సామాజిక,లౌకిక శక్తులు ఒక్కటై మతోన్మాద అవినీతికర శక్తులపై పోరాటం అనే అంశంపై రౌండ్‌టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారు. ప్రొఫెసర్ విశ్వేశ్వర్‌రావు అధ్యక్షతన జరిగిన ఈసమావేశానికి జస్టిస్ చంద్రకుమార్, మాజీ ఐఏఎస్ అకునూరి మురళి, కాంగ్రెస్ నేత మల్లురవి, మున్నారం నాగరాజు, ప్రొఫెసర్ అన్వర్ ఖాన్ తదితరులు హాజరై ప్రసంగించారు. ఈసందర్బంగా జస్టిస్ చంద్రకుమార్ మాట్లాడుతూ మోదీ మాన్‌కీ బాత్‌లో బేటీ బచావో భేటీ పడావో అనే నినాదం ఉంది కానీ ఇద్దరు మహిళలను నగ్నంగా రోడ్లపై విచక్షణ రహితంగా కొడితే పట్టించుకునే నాథుడే లేడన్నారు. భారత రెజ్లర్లు ఎంపిపై ఆరోపణలు చేస్తే ఆయనపై ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. మణిపూర్ సంఘటనపై దేశంలోని మేధావులంతా మోదీ ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ నేత మల్లు రవి మాట్లాడుతూ రూల్ ఆఫ్ లా, ప్రజాస్వామ్యం ఈరెండింటిలో ప్రజాస్వామ్యం ముఖ్యమని ప్రజాస్వామ్యం వల్లే చట్టప్రకారం పిఎం,



**సమావేశంలో మాట్లాడుతున్న జస్టిస్ చంద్రకుమార్, అకునూరి మురళి తదితరులు**

సిఎంలు పనిచేయాలన్నారు. ముఖ్యమంత్రి చెప్పినా కూడా రూల్‌ఆఫ్ లా ప్రకారంగానే ఛీఫ్ సెక్రటరీ డిజిపిలు నడుచుకోవాలన్నారు. మణిపూర్‌లో మానవత్వంపై దాడి జరిగిందని ఈఘటనలో ఆరాష్ట్ర పిఎం, డిజిపి, ఛీఫ్ సెక్రటరీలు ఫెయిల్ అయ్యారన్నారు. మణిపూర్ భారతదేశంలో భాగమైనప్పుడు ప్రెసిడెంట్ రూల్ ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు. అకునూరి మురళి మాట్లాడుతూ మణిపూర్ ఘటనపై ప్రధానమంత్రి, హోంమంత్రి ఎందుకు స్పందించడం లేదని ..వారిహస్తమేమైనా ఉందా అని ప్రశ్నించారు. బిజెపి ప్రభుత్వం ఎడ్యూకేషన్, హెల్త్‌పై ఫోకస్ చేయడం లేదని విమర్శించారు.

## ఫార్మాసిటీ భూసేకరణ నోటిఫికేషన్లు రద్దు: హైకోర్టు తీర్పు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 4:** తెలంగాణలో ఫార్మాసిటీ భూసేకరణపై హైకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. యాచారం మండలం మేడిపల్లిలో భూసేకరణ కోసం ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్లను రద్దు చేసింది.

మేడిపల్లి, కుర్మిద్దలో భూసేకరణ పరిహారం ఉత్తర్వులను ఉన్నత న్యాయస్థానం రద్దు చేసింది. భూసేకరణ విషయంలో అధికారుల తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. 'ఫార్మాసిటీ భూసేకరణలో అధికారుల తీరు ఆశ్చర్యంగా ఉంది.

రెవెన్యూ శాఖ ప్రత్యేక సిఎస్ ఇచ్చిన మెమోను పక్కన పెట్టారు. కోర్టులో కేసులు దాఖలయ్యాకైనా ఎందుకు తేరుకోవడం లేదు? తప్పులు కప్పిపుచ్చుకునే బదులు సవరించుకుంటే మంచిది.

అధికారు లు నిజంగా రాష్ట్ర ప్రయోజనాల కోసం పనిచేస్తున్నారా? ఉద్దేశపూర్వకంగానే ప్రభుత్వ విధానాలను కాలరాస్తున్నారా? అనిపిస్తోంది. పిటీషనర్లు లేవనెత్తిన లోపాలను సరిచేసి ఉంటే మూడేళ్లు వృథా అయ్యేది కాదు. అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకొని భూసేకరణ మళ్లీ ప్రారంభించాలి. నిర్వాసితులు రెండు వారాల్లో అభ్యంతరాలను తెలిపి భూసేకరణకు సహకరించాలి' అని హైకోర్టు తీర్పు వెలువరించింది.

## ఉపాధ్యాయుల బదలీలు, పదోన్నతుల చట్టబద్ధతకు ప్రతిపాదనలు

మంత్రి సబితా ఇంద్రారెడ్డికి పిఆర్‌టియు టిఎస్ ఎమ్మెల్సీల కృతజ్ఞతలు

**హైదరాబాద్, ఆగస్టు 4 , ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉపాధ్యాయుల బదలీలు, పదోన్నతుల ఉత్తర్వులు చట్టబద్ధత పొందేలా ప్రతిపాదనలను అసెంబ్లీలో ప్రతిపాదించిన విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి పీఆర్‌టీయూ టీఎస్ ఎమ్మెల్సీ, సంఘం రాష్ట్ర నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయుల బదలీలు, పదోన్నతుల ఉత్తర్వులు చట్టబద్ధత లేదనే కారణంతో స్టే విధించిన కారణంగా శుక్రవారం తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీలో చట్టబద్ధత పొందే విధంగా జీవో నంబర్ 5 అమలయ్యే విధంగా శాసనసభ ఆమోదం పొందే విధంగా ప్రతిపాదనలు సమర్పించిన విద్యా శాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డికి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రఘోత్తమ్‌రెడ్డి, పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పి శ్రీపాల్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భీరెల్లి కమాలాకర్, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ అసెంబ్లీలో మంత్రిని కలసి కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం సమర్పించిన ప్రతిపాదనల మూలంగా సోమవారం కోర్టులో స్టే వెకెట్ అయి ఉపాధ్యాయుల బదలీలు, పదోన్నతుల షెడ్యూల్ యథాతథంగా కొనసాగే అవకాశం ఉందని పీఆర్‌టీయూ సంఘం నేతలు తెలిపారు.

## కెప్టెన్సీ వదిలేస్తున్నా.. ఆటగాడిగా కొనసాగుతా!

బంగ్లాదేశ్ కెప్టెన్ తమీమ్ ఇక్బాల్



**ఢాకా, ఆగస్టు 4 :** అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు చెకప్పి మళ్లీ ఉపసం హరించుకున్న బంగ్లాదేశ్‌కెప్టెన్ తమీమ్ ఇక్బాల్‌మరో కీలక నిర్ణయం ప్రకటించాడు. తాను వన్డేజట్టు సారథ్య బాధ్యతలనుంచి తప్పుకుంటున్నట్లు చెప్పాడు. ఆటగాడిగామాత్రం కొనసాగుతానన్నాడు. ఈనెల చివరిలో ప్రారంభమం కానున్న ఆసియాకప్ మాత్రం ఆడటంలేదన్నాడు. ఆగస్టు 30నుంచి సెప్టెంబరు 17వ తేదీవరకూ ఆసియాకప్ జరుగుతుంది. పాకిస్థాన్ శ్రీలంక వేదికలుగా ఈ టోర్నీ జరగనుంది. ఆసియాకప్‌లో తమీమ్ ఇక్బాల్ లాంటి ప్లేయర్‌సేవలు కోల్పోవడం బంగ్లాకు ఇబ్బంది కలిగించేదే. కొన్ని రోజులుగా వెన్నునొప్పితో బాధపడుతున్న తమీమ్ మరికొన్ని రోజులు రెస్ట్‌కోసం చూస్తున్నాడు. భారత్ వేదికగా మరో రెండునెలల్లో వన్డే వరల్డ్‌కప్ జరగనుంది. ఈ టోర్నీలో సీనియర్‌ప్లేయర్ అయిన తమీమ్ ఆడటం బంగ్లాదేశ్‌కు ఎంతోకీలకం. అందుకే వరల్డ్‌కప్‌నాటికి ఫిట్‌గా తయారుకావాలని తమీమ్ భావిస్తున్నాడు. బంగ్లా క్రికెట్‌బోర్డు చీఫ్ నజ్ముల్ హాసన్‌తోకలిసి తమీమ్ మీడియాతో మాట్లాడుతూ తాను కెప్టెన్‌గా తప్పుకుంటున్నట్లు తెలిపాడు. మంచి ఆటగాడిగా ఆటపై పూర్తి దృష్టిపెడతానని, అవసరం అయినపుడు జట్టుకు సాయంచేసేందుకు సిద్ధంగా ఉంటానని తమీమ్ చెప్పాడు. ఆసియాకప్ తర్వాత న్యూజిలాండ్‌తోజరిగే వన్డే సిరీస్‌కు మాత్రం తమీమ్ అందుబాటులో ఉండనున్నాడు.

గతనెలలోనే తమీమ్ రిటైర్మెంట్‌ప్రకటించాడు. బంగ్లాప్రధాని షేక్ హసీనా కోరికమేరకు తన నిర్ణయం ఉపసంహరించుకున్న తమీమ్ ఇపుడు కెప్టెన్సీని వదిలేసి ఆటగాడిగా ఉంటానని చెప్పాడు.

## విండీస్, భారత్ జట్లకు ఐసిసి షాక్

**ట్రినిడాడ్, ఆగస్టు 4:** వెస్టిండీస్‌తో జరిగిన తొలిటి టి20లో చిత్తుగా ఓడిన భారత్‌కు ఐసిసి షాక్ ఇచ్చింది. స్లో ఓవర్ రేట్ ఉన్నందుకుగాను టీమిండియాకు ఐసిసి జరిమానా విధించింది. భారత జట్టు చివరివరకూ పోరాడినా నాలుగుపరుగుల తేడాతో ఓడింది. ఈమ్యాచ్‌లో నిర్ణీత సమయానికి తమ కోటా ఓవర్లు పూర్తిచేయడంలో టీమిండియా విఫలం అయింది. టైమ్ అయిపోయేసరికి టీమిండియా మరో ఓవర్‌వేయాల్సి ఉంది. దీనితో ఈ టీమ్ మ్యాచ్‌ఫీజులో ఐదుశాతం జరిమానా విధిస్తున్నట్లు ఐసిసి ప్రకటించింది. అదే సమయంలో విండీస్ రెండు ఓవర్లు లేట్‌గా వేసింది. దీనితో ఆ టీమ్‌కు కూడా పదిశాతం జరిమానా విధించారు. రిచీ రిచర్డ్‌సన్ నేతృత్వంలోనిఐసిసి ఎలైట్‌ప్యానెల్ జరిమానా నిర్ణయించింది. రెండు టీమ్స్‌కు కేటాయించిన టైమ్‌ను పరిగణనలోనికి తీసుకున్న తర్వాతనే ఈ నిర్ణయం ప్రకటించామని ఐసిసి కోడ్ ఆఫ్ కండక్ట్ అధికారణం 2.22 లోని నిబంధనలప్రకారమే జరిమానా విధించినట్లుచెప్పారు. కేటాయించిన టైమ్‌లో ఓవర్లు పూర్తిచేయలేకపోతే అప్పటినునంచి వేసే ప్రతి ఓవర్‌కు ఐదుశాతంచొప్పునప్లేయర్ల మ్యాచ్‌ఫీజులో కోత విధిస్తారు. గరిష్టంగా 50శాతంవరకూ ఇలా కోత విధించే అవకాశం ఉంది. నిబంధనలప్రకారం జరిమానాలను రెండు టీమ్స్ కెప్టెన్లు అంగీకరించారు.

## దళితులకు 23 శాతం నిధులు కేటాయించాం

బిసిలకు రూ. లక్ష ఆర్థిక సాయం నిరంతర ప్రక్రియ

నిరుపేదల సంక్షేమం- సాధించిన విజయాలపై మండలిలో స్వల్పకాలిక చర్చ

సమాధానం ఇచ్చిన వివిధ సంక్షేమ శాఖల మంత్రులు

**హైదరాబాద్, ఆగస్టు 4 , ప్రభాతవార్త:** రాష్ట్రంలోని దళితుల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం వారి జనాభా కంటే ఎక్కువ శాతం నిధులను ఖర్చు చేస్తోందని ఎస్సీ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ శాసనమండలిలో అన్నారు. అలాగే మైనారిటీల సంక్షేమానికి నిధులను ఖర్చు చేస్తోందన్నారు. రాష్ట్రంలోని బీసీలకు రూ. లక్ష ఆర్థికసాయం చేసే ప్రక్రియ నిరంతరం కొనసాగుతుంటుందని బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ తెలిపారు. వచ్చే ఏడాది నుంచి రాష్ట్రంలో ప్రీ స్కూల్స్‌ను ప్రారంభించాలని నిర్ణయించినట్టు మహిళా, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ తెలిపారు. శాసనమండలి సమావేశాలు శుక్రవారం ఉదయం ప్రారంభం అయిన తరువాత ప్రశ్నోత్తరాలు ముగియగానే నిరుపేద వర్గాల సంక్షేమం- సాధించిన విజయాలపై మండలిలో స్వల్పకాలిక చర్చ జరిగింది. చర్చలో సభ్యులు పాల్గొని వారు అడిగిన విషయాలకు మంత్రులు సమాధానమిచ్చారు.

నిరుపేదల సంక్షేమం- సాధించిన విజయాలపై మండలిలో జరిగిన స్వల్పకాలిక చర్చలో సభ్యులు ఎంఎస్ ప్రభాకర్, మీర్జా రహమత్ బేగ్, ఎల్ రమణ, టి జీవన్‌రెడ్డి, అలుగుబెల్లి నర్సిరెడ్డి, సురభి వాణిదేవి, మీర్జా అల్ అఫెండీ, బస్వరాజు సారయ్య మాట్లాడారు. చర్చకు మంత్రులు సమాధానం ఇచ్చారు. రాష్ట్రంలో 15.5 శాతమున్న ఎస్సీల అభివృద్ధికి 23 శాతం నిధులను కేటాయించిందని మంత్రి కొప్పుల ఈశ్వర్‌తెలిపారు. వారి జనాభా కంటే అధికంగా నిధులివ్వడమే ఎస్సీ కులాల అభివృద్ధి పట్ల తమ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. 2014కు ముందు గత ప్రభుత్వాలు 10 ఏళ్లల్లో రూ. 1.37 లక్షల కోట్లు దళితుల అభివృద్ధికి ఖర్చు చేయగా.. తమ ప్రభుత్వం 9 ఏళ్లల్లోనే రూ. 96వేల కోట్లను ఖర్చు చేసిందన్నారు. అందరికీ ఒకేసారి దళితబంధు ఇవ్వాలన్న వాదన అసంబద్ధమని మంత్రి అన్నారు. రాష్ట్రంలో 17 లక్షల దళిత కుటుంబాలున్నాయని.. వారందరికీ ఒకేసారి ఇవ్వడం సాధ్యపడుతుందా అని ప్రశ్నించారు. ఏడు సంవత్సగరలు ఓపికపడితే 17 లక్షల కుటుంబాలకు ఇవ్వడం సాధ్యమవుతుందన్నారు. మైనారిటీల సంక్షేమానికి పనిచేస్తుందన్నారు. మూడేండ్లు దాటిన చిన్నారులందరీ కోసం ఇంగ్లీష్ మీడియంలో ప్రీ స్కూల్ విద్యను త్వరలోనే ప్రవేశ పెట్టనున్నట్టు మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ సభకు తెలిపారు. ప్రీ స్కూల్ విద్య కోసం పుస్తకాలను రూపొందించామని, అదనంగా ఒక టీచర్‌ను నియమిస్తామన్నారు.

## అంతర్జాతీయ కెరీర్‌కు అలెక్స్‌హేల్స్ గుడ్‌బై

**లండన్, ఆగస్టు 4 :** టి20 వరల్డ్‌కప్ గెలిచిన టీమ్‌లో కీలక క్రికెటర్‌గా ఉన్న అలెక్స్ హేల్స్ తన అంతర్జాతీయ కెరీర్‌కు గుడ్‌బై చెప్పాడు. మంచి ఫామ్‌లో ఉన్న సమయంలో తన రిటైర్మెంట్‌నిర్ణయం ప్రకటించడంపై ఫ్యాన్స్‌కు నిరాశకలిగింది. టి20 పొట్టిప్రపంచకప్ గెలవడంలో హేల్స్ పాత్ర చాలా ఉంది. జోస్ బట్లర్‌తో కలిసి ఆ టీమ్‌కు ఎన్నో అద్భుతమైన ఆరంభాలు అందించాడు. ముఖ్యంగా సెమీఫైనల్‌లో భారత్‌పై ఆకాశమే హద్దుగా చెలరేగాడీ ఇంగ్లీష్ స్టార్,



ఆ టీమ్‌లో స్టార్ ప్లేయర్ జానీ బెయిర్‌స్టోకు రీప్లేస్‌మెంట్‌గా వచ్చి హేల్స్ టోర్నీ మొత్తం చెలరేగాడు. గత ఏడాది టి20 వరల్కడకప్ సమయంలోనే జానీ బెయిర్‌స్టోకు గాయం అయింది. ఆతడు మెగా టోర్నీకి దూరం అయ్యాడు. ఈ క్రమంలో ఆతనిస్థానంలో హేల్స్‌ను ఇంగ్లండ్‌బోర్డుఎంపికచేసింది. టీమ్ తరపున 11 టెస్టులు, 70 వన్డేలు, 75 టి20లు ఆడి నాటింగ్‌హాంషైర్ బ్యాటర్ కీలకంగానిలిచాడు. మూడు ఫార్మాట్లలో 156 మ్యాచ్‌లకు ఇంగ్లండ్‌కు ప్రాతినిధ్యం వహించానని, ఇది తనకు దక్కిన అరుదైన గౌరవంగా చెప్పాడు. జీవితాంతం గుర్తుంచుకునే జ్ఞాపకాలు, స్నేహాలు ఇక్కడ లభించాయని అన్నాడు. తనకెరీర్‌లో ఇంగ్లండ్‌తరపున ఆడి చివరి టి20 కప్‌ను గెలవడం తనకు సంతోషకరమని అన్నాడు. ప్రపంచ వ్యాప్తంగా అనేక లీగ్‌ల్లో హేల్స్ అద్భుత ప్రదర్శనలుచేసాడు. ఇపుడు అంతర్జాతీయ కెరీర్‌కు వీడ్కోలు తెలిపినా ఇలాంటి లీగ్‌ల్లోమాత్రం ఆడతానని చెప్పాడు. నాటింగ్‌హాంషైర్‌తరపున కూడా ఆడుతూనే ఉంటానన్నాడు.

## ఆర్సీబి హెడ్‌కోచ్‌గా ఆండీఫ్లవర్



**బెంగళూరు, ఆగస్టు 4:** ఐపిఎల్‌లో అత్యధిక ఫాన్ ఫాలోయింగ్ జట్టుగా ఉన్న రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు హెడ్‌కోచ్‌గా జింబాబ్వే మాజీ కెప్టెన్, ఇంగ్లండ్ మాజీ కోచ్ ఆండీ ఫ్లవర్‌ను నియమించింది. హెడ్‌కోచ్‌గా న్న సంజయ్‌బంగర్, జట్టు డైరెక్టర్‌గా ఉన్న మైక్ హస్సన్‌కు గుడ్‌బై చెప్పింది. కోచ్‌మార్పుపై సోషల్‌మీడియా వేదికగా ఆర్సీబీ అధికారిక ప్రకటన విడుదలచేసింది. ఐసిసి హాల్‌ఆఫ్ ఫేమర్ టి20 వరల్డ్‌కప్ విన్నింగ్‌కోచ్ ఆండీ ఫ్లవర్‌ను ఆర్సీబీ పురుషులజట్టు హెడ్‌కోచ్‌గా నియమించామని చెప్పేందుకు సంతోషిస్తున్నామని ఆర్సీబీ ట్వీట్‌చేసింది. ఆర్సీబీ కెప్టెన్ ఫాఫ్ డుప్లెసిస్ టీమిండియా స్టార్‌ప్లేయర్ విరాట్‌కోహ్లీలతోకలిసి ఆండీఫ్లవర్‌పనిచేస్తాడు. జింబాబ్వేకు చెందిన ఫ్లవర్‌కు పదేళ్లకుపైగా కోచ్‌గాచేసిన అనుభవం ఉంది. 2010లో టి20 ప్రపంచకప్‌ను సొంతంచేసుకున్న ఇంగ్లండ్‌జట్టుకు కోచ్‌గా ఫ్లవర్‌పనిచేసాడు. ఐపిఎల్‌లో రెండుసీజన్లకుగాను కోచ్‌గాపనిచేసాడు. లక్నోసూపర్‌ఘెయింట్స్ హెడ్‌కోచ్గఆ ఉన్నాడు. 16వ సీజన్‌తర్వాత ఎల్ఎస్జీ ఆతడిని వదిలేసింది. ఆతడిప్లేస్‌లో జస్టిన్ లాంగర్‌ను తీసుకుంది. ఇపుడు ఆండీఫ్లవర్‌ను ఆర్సీబీజట్టు హెడ్‌కోచ్‌గా నియమించుకుంది. ఇంగ్లండ్‌కోచ్‌గా ఆసట్టుకు 2010 టి20 ప్రపంచకప్ అందించాడు. యాషస్‌సిరీస్‌లోను విజేతగా తెచ్చాడు. కరీబియన్‌లీగ్; పాకిస్థాన్‌ప్రీమియర్‌లీగ్, ది హండ్రెడ్ 2022, ఇంటర్నేషనల్ లీగ్ 20, అబుదాబి టి20ల్లోను ఆండీఫ్లవర్‌కోచ్‌గా ఉన్న జట్లు విజేతలుగానిలిచాయి. ఆతడి అనుభవాన్ని వినియోగించుకోవాలనే ఆర్సీబీ ఆండీ ఫ్లవర్‌ను హెడ్‌కోచ్‌గా నియమించుకుంది.

## రాహూల్‌గాంధీకి సుప్రీం స్టే ఇవ్వడం ప్రజాస్వామ్య విజయం : మాణిక్‌రావు ఠాక్రే

న్యాయం గెలిచింది బిజెపి కుట్రలు చిత్తయ్యాయి : టిపిసిసి ఛీఫ్ రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త :** సూరత్ కోర్టు రాహూల్ గాంధీ వ్యతిరేకంగా ఇచ్చిన తీర్పుపై సుప్రీంకోర్టు స్టే ఇవ్వడం ప్రజాస్వామ్య విజయం అని ఏఐసిసి ఇంచార్జ్ మాణిక్‌రావ్ ఠాక్రే అభివర్ణించారు. రాహూల్ గాంధీ పై బిజెపి కుట్రపూరితంగా వేసిన కేసు అని ఆయన అన్నారు. రాహూల్ గాంధీని రాజకీయంగా దెబ్బతీయడానికి ఎనిమిది ఏళ్ళ పాటు పోటి చేయకుండా వుంచడానికి బిజెపి కుట్ర చేసిందనిఆయన వ్యాఖ్యానించారు. టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి మాట్లాడుతూ రాహూల్ స్టేతో దేశ ప్రజలకు చట్టంపై న్యాయం పట్ల మళ్ళీ విశ్వాసం పెరిగింది అని అన్నారు. కుట్రపూరితంగా రాహూల్‌గాంధీ ఎంపి పదవి నుంచి అనర్హత వేటు వేశారని దుయ్యబట్టారు. ఆయన ఎంపి క్వార్టర్ కూడా ఖాళీ చేయించారని దుర్మార్గం అని ఆయన అన్నారు. న్యాయం గెలిచింది బిజెపి కుట్రలు చిత్తయ్యాయి అని ఆయన చెప్పారు. దేశప్రజలలో హర్షం నిండినది అని ఆయన తెలిపారు. టిపిసిసి ఉపాధ్యక్షుడు నిరంజన్ మాట్లాడుతూ స్టే అంటేనే రాహూల్ నిర్దోశిగా సుప్రీంభావించింది అని భాష్యం చెప్పుకున్నారు. టిపిసిసి ఉపాధ్యక్షుడు మల్లురవి చట్టం న్యాయం కాంగ్రెస్ నమ్ముకొని పోరాటం చేసింది చివరికి న్యాయం గెలిచింది. బిజెపి అసత్య ప్రచారం ప్రజలు విశ్వసించరు. రాహూల్‌ను వెంటనే ఎంపిగా కొనసాగించాలి రవి అన్నారు. మాజీ పిసిసి అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య మాట్లాడుతూ సోమవారం నుంచి జరుగబోయే పార్లమెంటులో రాహూల్‌ను అనుమతించాలని డిమాండ్ చేశారు. సత్యమే గెలిచింది.

# రెజీనా 'నేనేనా' రిలీజ్ డేట్

2012లో రిలీజైన ఎస్ఎంఎస్ సినిమాతో తెలుగు సినీ రంగంలో అడుగుపెట్టారు రెజీనా కసాండ్రా. తన అందం, అభినయంతో అతి తక్కువ కాలంలోనే వరుస అవకాశాలను అందిపుచ్చుకుంటూ అభిమానులకు చేరువయ్యారు. ముఖ్యంగా రొటీన్ లవ్‌స్టోరీ, కొత్తజంట, పిల్లా నువ్వులేని జీవితం, సుబ్రహ్మణ్యం ఫర్ సేల్ వంటి చిత్రాలతో మంచి పేరు సాధించారు. రెజీనా ప్రస్తుతం




ఆపెల్ ట్రీ స్టూడియోస్ ప్రొడక్షన్‌లో సూర్పనగై అనే చిత్రాలో నటిస్తున్నారు. కార్తీక్‌రాజ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈసినిమాలో అక్షర గౌడ, ఆలీఖాన్, జైప్రకాష్ వంటి కీలక నటులు నటిస్తున్నారు. శ్యామ్ సిఎస్ సంగీతం అందిస్తున్నారు.. అన్ని పనులను పూర్తిచేసుకున్న ఈచిత్రం ఆగస్టు 18న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదలకానుంది.. నేనేనా సినిమా సెన్సార్ పూర్తిచేసుకుని యుబైఎ సర్టిఫికెట్ అందుకుంది.. సినిమా విభిన్నంగా ఉంటుందని, మంచి కంటెంట్‌తో రాబోతోందని తెలిపారు.

# వీజే సన్నీ 'సౌండ్ పార్టీ' పోస్టర్ లాంచ్

ఫుల్ మూన్ మీడియా ప్రొడక్షన్స్ పతాకంపై ప్రొడక్షన్ నెం1, విజెసన్నీ హీరోగా, హ్రితిక శ్రీనివాస్ హీరోయిన్‌గా నటిస్తున్న నూతన చిత్రం సౌండ్ పార్టీ.. రవి పోలిశెట్టి, మహేంద్ర గజేంద్ర, శ్రీశ్యామ్ గజేంద్ర నిర్మాతలు.. జయశంకర్ సమర్పరిస్తున్నారు. సంజయ్ శేరి దర్శకత్వం వహిస్తున్నారు.. ఈచిత్రం ఇటీవల షూటింగ్ కార్యక్రమాలు పూర్తిచేసుకుంది. ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి.. ఈ చిత్రానికి సంబంధించిన పోస్టర్‌ను శుక్రవారం ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆవిష్కరించారు.. అనంతరం మాట్లాడుతూ, సౌండ్ పార్టీ టైటిల్, పోస్టర్ ఎంతో ఆసక్తికరంగా



ఉన్నాయన్నారు. కాన్సెప్ట్ కూడ ఎంతో ఎంటర్‌టైనింగ్‌గా ఉండబోతున్నట్టు టైటిల్‌ను చూస్తే తెలుస్తోందన్నారు. ఈచిత్రం మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. నిర్మాత రవి పోలిశెట్టి మాట్లాడుతూ మా బ్యానర్‌లో వస్తున్న తొలిచిత్రమన్నారు.. టైటిల్‌కు మంచి స్పందన వచ్చిందన్నారు. పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయని తెలిపారు. మా యూనిట్ ఎంతో శ్రమించి అనుకున్నదానికంటే అద్భుతంగా చిత్రాన్ని తెరకెక్కించారని అన్నారు. త్వరలో విడుదల తేదీని ప్రకటిస్తామని చెప్పారు. కార్యక్రమంలో హీరో వీజే సన్నీ, దర్శకుడు సంజయ్ శేరి, చిత్ర సమర్పకుడు జయశంర్ తదితరులు మాట్లాడారు. శివన్నారాయణ, ఆలీ, సప్తగిరి, పృధ్వీ, ప్రియ, మాణిక్‌రెడ్డి, అశోక్‌కుమార్, కాదంబరి కిరణ్ జెమిని సురేష్ తదితరులు నటిస్తున్నారు.

# అనన్య నాగళ్ల కీలకపాత్రలో 'తంత్ర'



అనన్య నాగళ్ల ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం 'తంత్ర'. హారర్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈచిత్రం పోస్టర్‌ను నిర్మిణ సంస్థ విడుదలచేసింది.. భయంకరమైన క్షుద్రశక్తులు అనన్యని పీడిస్తున్నట్టుగా కనపడుతున్న పోస్టర్ ఆసక్తికరంగా ఉంది. మగధీరలో షేర్‌ఖాన్ లాంటి ఎన్నో వైవిధ్యమైన పాత్రలతో మెప్పించిన దివంగత నటుడు శ్రీహరి తమ్ముడు కొడుకు ధనుష్ ఈచిత్రంతో హీరోగా పరిచయం అవుతున్నారు. మరో కీలక పాత్రలో మర్యాదరామన్న ఫేం సలోని ఈసినిమా ద్వారా రీ ఎంట్రీ ఇస్తున్నారు.. మనతంత్ర శాస్త్రానికి చెందిన విస్తు గొలిపే రహస్యాలు ఈ మూవీ ద్వారా చెప్పబోతున్నట్టు యూనిట్ పేర్కొంది. ఫస్ట్‌కాపీ మూవీస్ , బి.ద.వే ఫిల్మ్స్ ఫ్యాక్టరీ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.. ఈచిత్రంతో శ్రీనివాస్ గోపిశెట్టి అనే కొత్త దర్శకుడు పరిచయం అవుతున్నారు.. ఫీమేల్ ఓరియెంటెడ్ లైన్‌తో రూపొందుతున్న హారర్ ఎంటర్‌టైనర్‌గా రాబోతోంది.. భారతీయ తాంత్రిక శాస్త్ర, పురాణగాధల నేపథ్యంలో ఆద్యంతం ఉత్కంఠగా సాగుతుందని మేకర్స్ తెలిపారు.

# తెలుగు టెలివిజన్ అండ్ డిజిటల్ మీడియా మ్యూజిషియన్స్ అసోసియేషన్

తెలుగు టెలివిజన్ అండ్ డిజిటల్ మీడియా మ్యూజిషియన్స్ అసోసియేషన్ ఎన్నికల్లో అధ్యక్షునిగా ఎస్.ఎ.ఖుద్దూస్, ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ జోశ్యభట్ల, కోశాధికారిగా బి.ఉదయ్‌కుమార్ తోపాటు నూతనకార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం తాజాగా ఫిల్మ్‌ఛాంబర్‌లో జరిగింది.. కార్యక్ర



మంలో టిఎస్ఎఫ్‌డిసి ఛైర్మన్ అనిల్ కూర్మాచలం, సినీనిర్మాతల మండలి కోశాధికారి టి.ప్రసన్న కుమార్, ప్రముఖ సినీ దర్శకులు వైవిఎస్ చౌదరి, టెలివిజన్ వర్కర్స్ ఫెడరేషన్ ఫౌండర్ ప్రెసిడెంట్ నాగబాల సురేష్‌తోపాటు టివి వర్కర్స్ ఫెడరేషన్ అన్ని సంఘాలు పిఎస్‌టిలు పాల్గొన్నారు.

# నా కల నెరవేరింది..

మెగాస్టార్ చిరంజీవి మోస్ట్ అవైటెడ్ మెగామాస్ ఎంటర్‌టైనర్ 'భోళాశంకర్'.. మెహర్ రమేష్ దర్శకత్వం వహిస్తున్నారు. రామబ్రహ్మం సుంకర నిర్మిస్తున్నారు. ఈచిత్రంలో తమన్నా హీరోయిన్‌గా నటించారు. అలాగే సూపర్‌స్టార్ రజనీకాంత్, దర్శకుడు నెల్సన్ క్రేజీప్రాజెక్టు జైలర్ లో కీలకపాత్రలో తమన్నా కన్పించనున్నారు. ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్న భోళాశంకర్ ఆగస్టు 11న, జైలర్ మూవీ ఆగస్టు 10న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానున్న నేపథ్యంలో ఈ రెండు చిత్రాల్లో నటించిన హీరోయిన్ తమన్నా భాటియా మీడియాతో మాట్లాడారు. ఆ విశేషాలు

**ఒక రోజు గ్యాప్‌లో మీరు నటించిన రెండు చిత్రాలు విడుదల అవుతున్నాయి కదా ఎలా అన్పిస్తోంది?**

చాలా ఆనందంగా ఉంది.. రెండు సినిమాలు అన్నీ భాషల్లో థియేట్రికల్ రిలీజ్ అవుతున్నాయి.. మెగాస్టార్ చిరంజీవిగారు, సూపర్‌స్టార్ రజనీకాంత్‌గారు ఇండస్ట్రీ బిగ్గెస్ట్ స్టార్స్.. వారితోకలిసి నటించటంతో నా కల నెరవేరినట్టయ్యింది.

**'సైరా' మూవీలో చిరంజీవితో డ్యాన్స్‌చేసే అవకాశం రాలేదు కదా.. భోళాశంకర్‌తో ఆ లోటు తీరిందా?**

అవును..పాట పేరు కూడా మిల్కీ బ్యూటీ అని పెట్టారు. రియల్లీ క్యూట్ .. చిరంజీవిగారితో డ్యాన్స్ చేసే అవకాశం రావటం చాలా అదృష్టం.. డ్యాన్స్‌లో ఇపుడు వాడుతున్న చాలా స్టయిల్స్ ఆయన దగ్గర నుంచే వచ్చాయి... భోళాశంకర్ నాకు చాలా ప్రత్యేకమైన సినిమా.

**మెగాస్టార్‌తో డ్యాన్స్ అంటే ఎలా రిహార్సల్స్ చేశారు?**

మిల్కీ బేబీ పాట రొమాంటిక్ మెలోడీ.. ఒక హుక్ స్టెప్ ఉంటుంది. అలాగే చాలా గ్రేస్‌ఫుల్ మూమెంట్స్ ఉంటాయి. స్విట్జర్లాండ్‌లో చాలా బ్యూటిఫుల్‌గాషూట్ చేశాం..

**భోళాశంకర్, జైలర్ చిత్రాల్లో మిమ్మల్ని ఆకర్షించిన అంశాలు?**

భోళాశంకర్ వేదాళంకు రీమేక్.. అయితే మెహర్ రమేష్‌గారు చాలా మార్పులు చేశారు. నాపాత్ర కొత్తగా ఉంటుంది..నిజానికి నా పాత్ర ఒరిజినల్‌లో అంత ఉండదు.. ఇందులో చాలా డిఫరెంట్‌గా క్యారెక్టరైజేషన్ ఉంటుంది.. జైలర్ విషయానికొస్తే, అందులో స్మాల్ పార్ట్‌లో కన్పిస్తా.. క్యారెక్టర్ పరంగా రెండూ డిఫరెంట్ సినిమాలు.. ఆడియో పరంగా జైలర్‌లో కావలయ్య పాట చాలా మందికి రీచ్ అయ్యింది.. భోళాశంకర్ లో నాది ఫుల్ లెంగ్త్ రోల్... ఈసినిమాతో చాలా అసోసియేషన్ ఉంది.

**మెహర్ రమేష్ వర్కింగ్ స్టైల్ ఎలా ఉంటుంది?**

మెహర్ రమేష్ గారు చాలా క్యాజువల్‌గా ఉంటారు. ఇందులో నా పాత్రకు హ్యూమర్ ఉంటుంది.. సెట్స్‌లో చాలా జాలీగా గడిచింది.. హ్యూమర్, కామెడీని చాలా ఎంజాయ్ చేస్తూ చేస్తాను.. మెహర్‌గారు హ్యూమర్‌ని చాలా అద్భుతంగా డిజైన్ చేశారు.

**కీర్తిసురేష్‌తో కాంబినేషన్‌న సీన్స్ చేయటం ఎలా అన్పించింది?**

కీర్తిసురేష్ అత్యుత్తమ నటి.. తను ఇంటెన్స్ సీన్స్‌తో పాటు అన్ని ఎమోషన్స్‌ను సెటిల్డ్ అండ్ బ్యాలెన్సింగ్‌గా చేస్తుంది. తనతో కలిసి పనిచేయటాన్ని చాలా ఎంజాయ్ చేశాను.. ఈ సినిమాతో మేం మంచి ఫ్రెండ్స్ అయ్యాం.

**భోళాశంకర్ సెట్స్‌లో గుర్తుండిపోయే జ్ఞాపకాలు ఏమైనా ఉన్నాయా?**

భోళాశంకర్‌లో అద్భుతమైన తారాగణంతో పనిచేశాం.. నాకు



చాలా మంచి అనుభవం . అన్ని ఎలిమెంట్స్ ఉండే కమర్షియల్ సినిమా చేశాను. ప్రేక్షకులకు నచ్చుతుందనే నమ్మకం ఉంది..

**ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్‌తో పనిచేయటం ఎలా అన్పించింది?**

ఇంతకుముందే వారితో పనిచేశాను. చాలా మంచి నిర్మాతలు. సినిమా అంటే వారికి చాలా ప్యాషన్.. ఈసినిమా ప్రయాణంలో ఎంతగానో సపోర్ట్‌చేశారు.. ఎక్కడా రాజీపడకుండా సినిమాకు కావాల్సినంత సమకూర్చారు. ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్‌తో పని చేయటం ఆనందాన్ని ఇచ్చింది.

**కొత్త సినిమాల గురించి?**

తమిళంలో 'అరణం' అనే సినిమా చేస్తున్నా.. మలయాళంలో 'బాంద్ర' సినిమా విడుదలకు రెడీ అవుతోంది.. అలాగే హాట్‌స్టార్‌లో ఓ వెబ్‌సిరీస్ చేస్తున్నా.




న్యూ ఫోటో షూట్: మలైకా అరోరా

# 'హ్యాపీ ఎండింగ్' నుంచి లవ్‌ఫీల్ సాంగ్



చెప్పాలని ఉంది, అలాంటి సిత్రాలు, శాకుంతలం వంటి సినిమాలతో టాలెంటెడ్ యంగ్ హీరోగా యష్ పూరి పేరు తెచ్చుకున్నారు ఆయన హీరోగా నటిస్తున్న కొత్తచిత్రం హ్యాపీ ఎండింగ్... ఈచిత్రంలో అపూర్వరావ్ హీరోయిన్‌గానటిస్తోంది.. ఈచిత్రా న్ని హమ్స్ టెక్ ఫిలింస్, సిల్లీ మాంక్స్ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.. యోగేష్ కుమార్, సంజయ్ రెడ్డి, అనిల్ పల్లాల నిర్మాతలు.. కౌశిక్ భీమిడి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రం నుంచి ఇప్పటికే విడుదలై రెండు పాటలకు మంచి స్పందన వచ్చింది. ఇపుడు మరో బ్యూటిఫుల్ మెలోడీ.. 'నగుమోము' లిరికల్ సాంగ్‌ను శుక్రవారం విడుదల చేశారు. లవ్‌ఫీలింగ్స్‌తో హృదయాలను తాకేలా నగుమోము.. సాంగ్‌ను చిత్రీకరించారు.. నిడమర్తి రవి సంగీతం అందించారు. ప్రస్తుతం రెగ్యులర్ షూటింగ్‌లో ఉంది.. త్వరలో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. అజయ్ ఘోష్, విష్ణు, ఝాన్సీ, అనిత చౌదరి, హర్ష రోషన్, జియ శర్మ, వంశీ నెక్కంటి, కేఎంఎం మణి, కమల్ తుము, శ్వేత ఇతర పాత్రల్లో నటిస్తున్నారు.

# తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ హర్షం

సినిమాటోగ్రఫీ సవరణ బిల్లు 2023ను పార్లమెంట్‌లో ఆమోదించటం పట్ల హర్షం వ్యక్తంచేస్తూ తెలుగు చలన చిత్ర పరిశ్రమ తరపున ప్రధాని మోడీ, కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్, డాక్టర్ ఎల్ఓ మురుగన్, కేంద్ర సమాచారశాఖ సహాయ మంత్రులకు తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ధన్యవాదాలు తెలిపింది. ఇది నిర్మాతలకు గణనీయంగా సహాయం చేస్తుందని, వారి చిత్రాలను కాపాడుకోవటానికి ,వారు ఆశించిన ఆదాయాలను అందుకోవటానికి వారికి అకాశం ఉంటుందని అసోసియేషన్ నేతలు పేర్కొన్నారు. ఈ విషయంలో సహకరించిన అపూర్వ చంద్ర కార్యదర్శి, కేంద్ర సమాచార శాఖ, రవీంద్ర భాకర్, సిఇఓ సెంట్రల్ బోర్డు ఆఫ్ ఫిలిం సర్టిఫికేషన్, షిపాలీ కుమార్, రీజనల్ ఆఫీసర్, సెంట్రల్ బోర్డు ఆఫ్ ఫిలిం సర్టిఫికేషన్, హైదరాబాద్‌లకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అధ్యక్షుడు వి.వెంకటరమణారెడ్డి, గౌరవ కార్యదర్శి కె.ఎల్.దామోదరప్రసాద్ ఒక ప్రకటన చేశారు.

# క్యూట్ లవ్‌స్టోరీగా 'ఆకాశం దాటి వస్తావా'

ప్రముఖ నిర్మాత శిరీష్ సమర్పణలో దిల్‌రాజు ప్రొడక్షన్ బ్యానర్ నుంచి ప్రొడక్షన్ నెం2గా రూపొందుతున్న సినిమా 'ఆకాశం దాటి వస్తావా'.. కొరియోగ్రాఫర్ యష్ ఈచిత్రంతో హీరోగా పరిచయం అవుతున్నారు. కార్తీక మురళీధరన్ హీరోయిన్.. శశికుమార్ ముతులూరి దర్శకత్వంలో హర్షిత్,హన్షిత ఈసినిమాను నిర్మిస్తున్నారు. తాజాగా ఈచిత్రం నుంచి టీజర్‌ను రిలీజ్ చేశారు..




72 సెకన్ల నిడివి ఉన్న ఈ టీజర్ ఆహ్లాదకరంగా సాగిదంది.. ఓ ఫీల్ గుడ్ లవ్‌స్టోరీని చూడబోతున్నట్టుగా అన్పించింది. ఓయ్ బాయ్ ఫ్రెండ్ మెటీరియల్.. ఎపుడూ ఇదే పనా? .. అంటూ హీరోయిన్ మాట్లాడే మాటలు.. ఎపుడూ ఇంతే అందంగా ఉంటావ్.. నీకు బోర్ కొట్టదా?..అంటూ హీరో చెప్పే సమాధానంతో టీజర్ మొదలవుతుంది.. ఈ టీజర్ ద్వారా సరికొత్త ప్రేమకథను చూపించబోతున్నట్టుగా దర్శక,నిర్మాతలు చెప్పకనే చెప్పేశారు.. ఈ టీజర్‌లోర్యాంపీ నందిగాం అందించిన విజువల్స్,సింగర్ కార్తీక్ ఇచ్చిన మ్యూజిక్, యష్ కార్తీక్ మురళీధర్ కెమిస్ట్రీ అద్భుతంగా ఉంది.. బలగం వంటి సెన్సేషనల్ బ్లాక్‌బస్టర్ తర్వాత దిల్‌రాజు ప్రొడక్షన్స్ నుంచి వస్తున్న రెండోచిత్రమిది.. కొత్త టీంతో ఈ సారి మళ్లీ ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. హీరో యష్, హీరోయిన్ కార్తీక మురళీధరన్‌లు కొత్తవారే.. ఈసినిమాతో సింగర్ కార్తీక్ మ్యూజిక్ డైరెక్టర్‌గా పరిచయం అవుతున్నారు.

# 'బాలుగాడి లవ్‌స్టోరీ' నుంచి సాంగ్

శ్రీ ఆకుల భాస్కర్ సమర్పణలో భాను క్రియేషన్స్ పతాకంపై ఆకుల అఖిల్ హీరోగా తెరకెక్కుతున్న చిత్రం బాలుగాడి లవ్‌స్టోరీ.. ఇప్పటికే విడుదలైన మోషన్ పోస్టర్, టీజర్ ఆకట్టుకున్నాయి.. తాజాగా బేగంపేట లిరికల్ సాంగ్ వచ్చేసింది.. కుర్రకారును ఊపేసే బీట్‌తో ఈ పాట



ఫుల్‌స్వింగ్‌లో సాగుతుంది.. టాలీవుడ్ నటుడు స్టార్ కమెడియన్ పృధ్వీరాజ్ చేతులమీదుగా ప్రముఖ మ్యూజిక్ సంస్థ ఆదిత్య మ్యూజిక్ వేదికగా విడుదల అయ్యింది.. ఘనశ్యామ్ సంగీతం అందించారు. ఎల్ శ్రీనివాస్ తేజ్ రాసిన ఈ పాటను మనసి అద్భుతంగా ఆలపించారు.. పాట విడుదలై శ్రోతల నుంచి మంచి స్పందన పొందుతోంది.. హైదరాబాద్‌లో ఉన్న ఫేమస్ ప్లేసులు బేగంపేట, మూసపేట, నిజాంపేట వంటి ప్రాంతాలను కలుపుతూ లిరిక్ రైటర్ శ్రీనివాస్ అద్భుతంగా రాశారు.. ఆకుల అఖిల్, దర్శక మీనన్ హీరోహీరోయిన్లుగా చిత్రం శ్రీను, జబర్దస్త్ గడ్డం నవీన్, చిట్టిబాలు, రేవతి నటీనటులుగా ఎల్.శ్రీనివాస్ తేజ్‌ను దర్శకునిగా పరిచయం చేస్తూ ఆకుల మంజుల నిర్మిస్తున్నారు.. శరవేగంగా షూటింగ్ పూర్తిచేసుకని పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోంది.. ఇదివరకే టీజర్‌ను తెలంగాణ మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ విడుదలచేశారు.. దీనికి సోషల్‌మీడియాలో మంచి స్పందన వచ్చింది.. తెలుగు రాష్ట్రాల్లో భారీస్థాయిలో విడుదల కానుంది.. అతిత్వరలో విడుదల తేదీనిప్రకటిస్తామని మేకర్స్ తెలిపారు.

# నిమిషం చీరతో.. లాభాల వ్యాపారం



చీరపై ప్రేమ ఉన్నా.. కట్టడానికి పడే శ్రమే చాలామంది సమస్య. సాషాకీ ఇది అనుభవమే. అసలే అమెరికాలో పెరిగిన భారతీయురాలు. అమెకి ఇంకా ఇబ్బంది అనిపించేది. అలాగని కట్టకుండా ఉండలేదు. దానికి ఆమె చేసిన ప్రయత్నం రూ.కోటి వ్యాపారమైంది.

కెమిస్ట్రీలో డిగ్రీ, ఆపై ఎంబిఎ పూర్తిచేశారు సాషా. పుట్టింది ముంబయి అయినా చిన్నతనంలోనే వాళ్ల కుటుంబం అమెరికాకు వెళ్లింది. ఆమె సెలవులన్నీ భారత్‌లోనే గడిపేవారు. సంప్రదాయ వస్త్రాలంటే మరీ మక్కువ. భారతీయ సంప్రదాయం, కళలను విదేశీయులకూ పరిచయం చేయాలనుకున్నారు. చదువయ్యాక ఐ2సి వరల్డ్ పేరుతో 2008లో అమెరికాలో ఓ ఈకామర్స్ సంస్థను ప్రారంభించారు. దీనిద్వారా భారతీయ వస్త్రాలు, హస్తకళలు, గృహాలంకరణ వస్తువులను అమ్ముతున్నారు. వాళ్ల నాన్నకి ముంబయిలో ఓ అంతర్జాతీయ బిపిఓ సంస్థ ఉంది. దాన్నీ తనే చూసుకుంటున్నారు.



ఓ సారి సెలవుల్లో భారత్ వచ్చారు. బంధువుల ఇంట్లో వేడుక. ఇద్దరు పిల్లలను రెడీ చేసి, తను సిద్ధమవుతోంటే ఎంతకీ చీర లొంగదే! సమయం మించి పోతోంది. ఇంతలో తన కజిన్ రెడీమేడ్ చీరను నిమిషాల్లో కట్టేసుకుంది. అది చూసి ఆశ్చర్యపోయా, అడిగితే వేడుకలప్పుడు ఇబ్బంది అవుతోందని నేనే డిజైన్ చేసుకున్నా అంది. కాస్త కృత్రిమంగా ఉన్నా.. ఆ ఆలోచన నచ్చి నేనూ ప్రయత్నిద్దామనుకున్నా. మార్కెట్‌లో ఆన్‌లైన్‌లో ఎంత వెతికినా అవేవీ నచ్చలేదు. అప్పుడే వీటిని తయారు చేయిస్తే డిమాండ్ ఉంటుందనిపించి 'వన్ మినట్ శారీ' ప్రారంభించా అంటారు సాషా రేవాంకర్. ఆలోచన 2020లోనే వచ్చినా పరిశోధన చేసి, అమల్లోకి తేవడానికి ఎండేళ్లు పట్టింది. త్వరగా పూర్తయితే సరిపోదు. అచ్చమైన చీర కట్టుకున్నట్టే అనిపించాలి. ఇంకా ఒక్కో రాష్ట్రంలో ఒక్కోలా కడుతుంటారు. అలానూ డిజైన్ చేయాలనుకున్నా. ప్రస్తుతానికి మా చీరలు మూడు విధాలుగా కట్టుకోవచ్చు. ఇంకా వీటిని అన్ని సైజుల వారికీ వీలుగా సిద్ధం చేస్తున్నాం అనే సాషా వీటిని భారత్‌తోపాటు అమెరికాలోని వారికీ అందుబాటు లోకి తెచ్చారు. ఏడాదిలో రూ.కోటికి పైగా వ్యాపారం చేసిన ఆమె ఇతర దేశాలకీ విస్తరించే పనిలో ఉన్నారు అంతేకాదు. చీరలకు రెడీమేడ్ బ్లవుజులనూ రూపొందిస్తున్నారు. ❑

# బిడ్డకు తల్లిపాలు ఎన్నాళ్లు, ఎలా పట్టాలి..



మొదటి ఆరు నెలలు బిడ్డకు తల్లిపాలే ఆధారం.. కాబట్టి ఆ సమయంలో కచ్చితంగా పాలిస్తుంటాం. అదే ఆరు నెలల దాటాక పాపాయికి ఘనాహారం అలవాటు చేస్తాం. ఆ సమయంలో వృత్తి ఉద్యోగాల రీత్యా కొంతమంది మహిళలకు తల్లిపాలు పట్టడం కుదరకపోవచ్చు. మరికొంతమంది మహా అయితే ఏడాదిపాటు చనుబాలు తాగిస్తారు. అతి తక్కువమంది తల్లులు తమ బుజ్జాయికి రెండుమూడేళ్లొచ్చే వరకు పాలు పట్టడం మంచిదంటుంటారు. ఇలా తల్లిపాల విషయంలో ఒక్కొక్కరు ఒక్కో మాట చెబుతుంటారు. దీంతో అసలు తల్లి తన బిడ్డకు ఎన్నాళ్లు చనుబాలివ్వాలి? అన్న విషయంలో చాలామందికి స్పష్టత కొరవడుతుంది. ఇదొక్కటనే కాదు.. తల్లికి అనారోగ్య సమస్యలున్నప్పుడు పాల్విచ్చా? తల్లిపాల బ్యాంక్ నుంచి సేకరించిన పాలు బిడ్డకు పట్టచ్చా? ఇలా కొత్తగా తల్లైన వారిలో బోలెడన్ని సందేహాలుంటాయి. వాటన్నింటినీ నివృత్తి చేసే ప్రయత్నం చేస్తున్నారు నిపుణులు.

**మిల్క్ బ్యాంక్ పాలు మంచివేనా ?.....**

తల్లిపాలు సరిపోకపోవడం, అసలు ఉత్పత్తి కాకపోవడం వల్ల కొంతమంది తల్లి పాల బ్యాంకుల్ని ఆశ్రయిస్తుంటారు. అలాగే కొంతమంది తల్లుల్లో అవసరానికి మించి పాల ఉత్పత్తి



ఉండడంతో వాటిని వృధా చేయడం ఇష్టం లేక దగ్గర్లోని మిల్క్ బ్యాంకులకు వాటిని అందిస్తుంటారు. అయితే ఇలాంటి పాలు పట్టడం సురక్షితమైనా అన్న సందేహం కొంత మంది తల్లుల్లో ఉంటుంది. ఏదేమైనా లైసెన్స్ పొందిన ఆరోగ్య సంరక్షణ కేంద్రం నుంచి తల్లి పాలు సేకరించడమే ఉత్తమం అని చెబుతున్నారు నిపుణులు. ఎందుకంటే ఇక్కడ దాతల నుంచి సేకరించిన పాలను ప్రాసెస్ చేసి, పరీక్షించి, భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా నిల్వ చేసి, అవసరార్థులకు అందుబాటులో ఉంచుతారు. కాబట్టి వీటిని తీసుకోవడం వల్ల పిల్లలపై ఎలాంటి దుష్ప్రభావాలూ ఉండవు. అలాగే కొన్ని అత్యవసర పరిస్థితుల్లో ఒక పాపాయికి తాగించగా మిగిలిన పాలను మరో పాపాయికి తాగించడం వల్ల దుష్ప్రభవావా లేమైనా ఉంటాయా? అంటే దీనివల్ల అత్యంత అరుదుగా కొన్ని రకాల ఆరోగ్య సమస్యలు సంక్రమించే అవకాశాలున్నాయంటున్నారు నిపుణులు. అందుకే ఈ పద్ధతికి పూర్తి దూరంగా ఉండడమే మేలంటున్నారు.

**పంప్ చేయడం వల్ల పాల ఉత్పత్తి తగ్గుతుంది?...** వృత్తి ఉద్యోగాల రీత్యా తిరిగి ఆఫీసులకు వెళ్లే తల్లులకు బ్రెస్ట్ పంప్ ఎంతగానే ఉపయోపడుతుంది. అయితే దీన్ని ఉపయోగించడం వల్ల బిడ్డ నేరుగా తాగినంత పాలు ఉత్పత్తి కావని, క్రమంగా పాల ఉత్పత్తి తగ్గిపోతుందని కొంతమంది అంటుంటారు. కానీ ఇది అపోహ మాత్రమే అంటున్నారు నిపుణులు. ఎందుకంటే రోజూ ఒక నిర్దిష్ట సమయం కేటాయించుకొని ఆ సమయంలోనే పంపింగ్ చేయడం వల్ల పాల ఉత్పత్తి క్రమంగా పెరుగతుందని



చెబుతున్నారు. ఈ క్రమంలో తిరిగి పనిలోకి వెళ్లడానికి 2-4 వారాల ముందు నుంచే పంపింగ్ ప్రారంభించడం వల్ల ఈ ప్రక్రియ తల్లులకు అలవాటవుతుందంటున్నారు. ఉదయాన్నే బిడ్డకు పాలు పట్టిన 10 నిమిషాల తర్వాత పంపింగ్ చేయడం మంచిదంటున్నారు. దానివల్ల మొదట్లో ఎక్కువగా పాలు ఉత్పత్తి కాకపోయినా.. క్రమంగా వీటి ఉత్పత్తి పెరుగుతుంది. రోజూ ఇదే సమయంలో పంప్‌తో పాలు తీయడం వల్ల పాల కొరత లేకుండా జాగ్రత్తపడచ్చు. అలాగే తల్లులు అందుబాటులో లేనప్పుడు పాపాయికి ఎన్ని పాలు సరిపోతాయో.. అంతే మోతాదులో తీయడం మంచిది. ఇలా తీసిన పాలను మిల్క్ బ్యాగ్స్, ఫీడింగ్ బాటిల్స్, గాజు జార్లలో భద్రపరిచి ఫ్రిజ్‌లో నిల్వ చేయాలి. పాపాయికి తాగించే నాలుగ్గంటల ముందు వీటిని గది ఉష్ణోగ్రత వద్ద ఉంచడం మర్చిపోవద్దు. ఇక వీటితోపాటు తల్లిపాలపై మీకు ఎలాంటి సందేహా లున్నా నిపుణులకు అడిగి నివృత్తి చేసుకోవడం మంచిది ఎందుకంటే మీరు టెన్షన్ పడుతూ,,సందేహిస్తూ పాపాయికి పాల్విడం కూడా మంచిదికాదు.

**మందులు వాడుతూ పాలు పట్టచ్చా?**

నెలలు నిండి ఆరోగ్యంగా జన్మించిన పిల్లలకే కాదు.. నవజాత శిశువులకు, ఇతర అనారోగ్యాలతో జన్మించిన చిన్నారులకూ తల్లిపాలు అమృతంలా పని చేస్తాయి. అయితే కొంతమంది తల్లులు తమకున్న అనారోగ్యాల కారణంగా ఆయా మందులు వాడుతుంటారు. దాంతో పిల్లలకు ఏవైనా దుష్ప్రభావాలు ఎదురవుతాయేమోనని సందేహిస్తుంటారు. అయితే చాలావరకు మందుల ప్రభావం పాల ఉత్పత్తిపై ఉండదని, అవి పాలలో కలిసినా పిల్లలపై ఎలాంటి దుష్ప్రభావాలు చూపవని సిడిసి (సెంటర్స్ ఫర్ డిజీజ్ కంట్రోల్) చెబుతోంది. అయినా తల్లులు తమ సొంత వైద్యం కాకుండా నిపుణుల సూచనల మేరకే ఆయా మందులు వాడాలని, వీటి వల్ల తల్లిపాలపై ఎలాంటి ప్రభావం ఉండదని తెల్చుకున్నాకే మందడుగు వేయడం శ్రేయస్కరమని అంటోంది. ❑

# వెలుగు.. ఆకులు, పూలు





గృహాలంకరణలో ప్రకృతికి ప్రాధాన్యమిస్తున్న రోజులివి. లైట్ల విషయంలోనూ వాటికి ప్రాధాన్యమిస్తే అన్న ప్రశ్నకు ఉదాహరణలే ఇవి. ఆకులు, పూల రూపంలో సహజత్వానికి దగ్గరగా ఆకట్టుకుంటున్నాయి కదూ! ఇంటిని ప్రకృతిమయం చేసే ఆలోచనలో ఉంటే వీటిపై ఓ లుక్కేయండి.



ఆరోగ్య భాగ్యం

# పిల్లల్లో నోటి సమస్యలు-2



డాక్టర్. కె.ఉమాదేవి, తిరుపతి

**రకాలు**

**బాక్టీరియల్ జింజినోస్టోమటైటిస్ :** స్ట్రెప్టోకాకస్ బాక్టీరియా వల్ల నోటి అపరిశుభ్రత వల్ల నోటి లోపం, చిగుళ్లపై పొక్కులు పుండ్లు ఏర్పడడం.

**వైరల్ జింజినోస్టోమటైటిస్ :** (కోల్డ్ సోర్స్'): హెర్పిస్ సిరప్లెక్స్,కాక్సకి వైరస్ వల్ల నీటి పొక్కులు, బొబ్బలు, నోటిలోపల, నోరు వెలుపల జ్వరం, గొంతునొప్పి, ఆకలిలేకపోవడంతో వస్తుంది.

**థ్రష్:** నాలుక, పెదవుల లోపల, బుగ్గల లోపల తెల్లటి పూత ఫంగల్ ఇన్ఫెక్షన్ వల్ల వస్తుంది.

**ఆప్మాస్ స్టోమటైటిస్ (కాంకర్ సోర్స్):** 20% మందిలో 10-19 సం.ల వారిలో ఒక దాని తర్వాత ఒకటి నోటి లోపల వస్తాయి.

**హ్యాండ్‌ఫుట్ డిసీజ్ :** నోటి ముందు భాగంలో నోటితో పాటు అరికాళ్ళు, అరిచేతుల్లో వస్తుంది.

**హెర్పింజినా :** వేసవికాలంలో,నోటివెనుక, గొంతులో పొక్కులతోపాటు జ్వరం, గొంతునొప్పి 5 సంవత్సరాల పిల్లల్లో కన్పిస్తుంది.

**ట్రమాటిక్ స్టోమటైటిస్ :** గాయాలు,గాట్లు,కోతలు,పగుళ్ళ వల్ల నోటి సమస్యలు వస్తాయి.

**రిస్క్ :** మెంటల్ రిటార్డేషన్, సెరిబ్రల్‌పాల్సీ, ఆటోఇమ్యూన్ వ్యాధులున్న వారిలో, ఇమ్యూనిటీ ఉన్నవారిలో, ఎయిడ్స్ ఉన్న వారిలో రిస్క్ ఎక్కువ.

**కాంప్లికేషన్స్ :** క్రానిక్ అల్సరేషన్, బిచాట్ అల్సర్, సెకండరీ ఆక్టీరియల్ ఇన్ఫెక్షన్, కార్సినోమా వంటి కాంప్లికేషన్స్ ఏర్పడతాయి.



**వ్యాధి లక్షణాలు :** నోటి ముందు భాగంలో ఎక్కువగా వస్తుంది. నోటిలో మండుతున్నట్లు, ఏదో గ్రుచ్చుకున్నట్లు ఏర్పడకముందు ఉంటుంది. పొక్కులు, పుండ్లు వచ్చిన తర్వాత జ్వరం అలసట, చిగుళ్లవాపు, లాలాజలం ఎక్కువగా ఊరడం, మ్రింగడంలో ఇబ్బంది. పండ్లతోపాటు కొద్దిగా రక్తస్రావం, నొప్పి, నోరు దుర్వాసన లింఫ్ గ్రంధుల వాపు, ఆకలి లేకపోవడం, నీరసం వంటి లక్షణాలు కల్గుతాయి.

**జాగ్రత్తలు-చికిత్స :** చిన్నవిగా ఉంటే మందులు అవసరం లేదు. పొక్కులు 3 వారాలుపైన, తరుచుగా ఉంటే డాక్టర్ని సంప్రదించాలి. ఉప్పునీరు, బేకింగ్ సోడాతో పుక్కిలించి నోటి శుభ్రత పాటించాలి. మృదువైన బ్రిస్టల్ టూత్ బ్రష్‌తో మృదువుగా తోముకోవాలి. తినకముందు, తిన్న తర్వాత నోరు శుభ్రంగా కడగాలి. సమతుల్య ఆహారం తీసుకోవాలి. సులభంగా జీర్ణమయ్యే ఆహారం, పండ్లు, కూరగాయలు, (జామ, బొప్పాయి, ద్రాక్ష, క్యారట్ క్యాప్సికం) తీసుకోవాలి. వేడి చేయకుండా కొబ్బరినీళ్ల, పెరుగు, 2-3 గ్లాసుల మజ్జిగ, పండ్ల రసాలు, సూప్‌లు, గంజి తీసుకోవచ్చు. అవసరాన్ని బట్టి బి కాంప్లెక్స్, జింక్, మల్టీవిటమిన్,ఆంటి బయాటిక్స్ కార్టికోస్టిరాయిడ్స్, ఆస్ట్రింజెట్స్, జెల్స్, వకాత్‌వాస్ వాడాల్సి ఉంటుంది. పడని పదార్థాలకి దూరంగా ఉండాలి. సోడా, కారం, జింక్‌ఫుడ్ పుల్లవి తినరాదు. నొప్పి ఉన్న పొక్కులు, పుండ్లపై నెయ్యి, తేనె, లవంగ నూనె, తులసిరసం, వెన్న ఆలోవెరా, గ్లిసరిన్ అప్లై చేయవచ్చు. దంత వైద్యుడి దగ్గర చెకప్‌అప్‌కి వెళ్ళి దంతసమస్యల్ని సరి చేసుకోవాలి.

**హోమియో చికిత్స :** ఆంటిమ్ క్రూడమ్ : కారం, పులుపుతినలేరు. నాలుక మీద తెల్లనిపూత, పొక్కులుంటాయి. సల్ఫర్: క్రానిక్‌గా, తరుచుగా వచ్చేవారికి నాలుక అంచులు ఎర్రగా పొక్కులుంటాయి. మెర్క్‌సాల్ : నోటి పుండ్లవల్ల నోరు దుర్వాసన పసుపు రంగు పూత ఇవేగాక అల్యుమినీ, నైట్రిన్ ఆసిడ్, ఆసిడ్ సల్ఫ్ వాడవచ్చు. ❑

# పెసర పొంగలి

**కావలసిన :** బియ్యం ఒక కప్పు, పెసరపప్పు-ఒక కప్పు, బెల్లం 2 కప్పులు, నీళ్లు:నాలుగున్నర కప్పులు, జీడిపప్పులు-10,కిస్‌మిస్-10, ఎండుకొబ్బరి ముక్కలు, అరకప్పు, ఏలకుల పొడి, అరకప్పు, నెయ్యి అర కప్పు.

**తయారు చేయువిధానం :** - ముందుగా స్టౌ మీద పాన్ పెట్టి దానిలో నెయ్యి వేసి కరిగాక, ఎండుకొబ్బరి ముక్కలు వేసి కొంచెం ఎర్రగా వేగి, సువాసన వచ్చే వరకు వేయించాక, జీడిపప్పు, కిస్‌మిస్ కూడా వేసి వేయించిన పక్కన పెట్టుకోవాలి. ◗ అడుగు మందంగా ఉన్న గిన్నె తీసుకొని బియ్యం, పెసరపప్పు కలిపి కడిగి నాలుగున్నర కప్పుల నీరు పోసి స్టౌమీద పెట్టుకోవాలి. ◗ అన్నం వండినట్లుగానే ఉడికించుకుంటూ (అన్నం మొత్తం పలుకు లేకుండా ఉడకాలి)

◗ అన్నం మొత్తం ఉడికిన తరువాత ఎసరు లేకపోతే కొంచెం నీరు పోసుకోవచ్చు) కొంచెం నీరు ఉన్నప్పుడే దానిలో బెల్లం తురుము వేసి కరిగే దాకా మధ్యమధ్యలో కలుపుతూ అడుగు అంకుండా చూసుకోవాలి. ◗ బెల్లం మొత్తం కరిగిన తరువాత, ముందుగా వేయించి పెట్టుకున్న కొబ్బరి ముక్కలు, జీడిపప్పు, కిస్‌మిస్‌లతో పాటుగా నెఇయ్య కూడా వేసి బాగా కలిపాలి.

◗ అంతే... ఎంతో రుచికరమైన తియ్యటి పెసర పప్పు పొంగలి సిద్ధమై నట్లే. నవరాత్రి సందర్భంగా కేరళ, తమిళ నాడు రాష్ట్రాలలో ఈ వంటకాన్ని ప్రత్యకంగా తయారు చేస్తారు. ❑



# దూత



భారత దేశ చరిత్రలో, మన ఇతిహాసాలలో దూతకు ప్రముఖమైన స్థానం ఉంది. దూత అంటే సమాచారం తీసుకువచ్చేవాడు. సాధ్యమైనంతవరకు వైరుద్యాలు రూపు మాపి శాంతి నెలకొల్పేవాడు. దూత, రాయబారి రెండూ ఒక్కటే. ఇప్పటికే వివిధ దేశాలతో మన రాయబారులు ఉన్నారు. అలాగే మన దేశంలోనూ ఉన్నారు. ఇక ఇతిహాసాల విషయానికి వస్తే రామాయణం, మహాభారతంలో దూత ఒక విశిష్టమైన పాత్ర పోషించాడు అని చెప్పక తప్పదు. రామ, రావణ యుద్ధంలో హనుమంతుడు దూతగా వచ్చి రావణునికి హిత బోధ చేస్తే, రావణుడు గర్వంతో తూలనాడాడు. హనుమ మాటలు ఏవీ అతని చెవిక్కెక్కలేదు. ఆ దూతను సంహారించండి. అని తన అనుచరులను ఆజ్ఞపిస్తే దూతగా వచ్చిన వారిని సంహారించరాదు అని చెప్పిన వాళ్ళల్లో వీభిషనుడు ఒకరు. ఇక దూతను ఏమి చేయక తోకకు నిప్పు పెట్టే వదులుతారు. దూతగా వచ్చిన వారికి ఏ హాని చేయరాదు. వారి మాటలు సావధానంగా వినాలి. ఆలోచించాలి. మహాభారత యుద్ధం జరగరాదు అని శ్రీ కృష్ణుడు పరిపరి విధాలుగా చెప్పినా కౌరవులు వినలేదు. శ్రీకృష్ణుని మాటలు హేళన చేశారు. దుర్యోధనుడు మీసం మెలేస్తూ పాండవులకు సూది మోపినంత స్థలం కూడా ఇవ్వనని ఖరాఖండిగా చెప్పాడు. ఒక దశలో బీష్ముడు ఎంత చెప్పినా దుర్యోధనుడు వినలేదు. శ్రీకృష్ణుడు చిరునవ్వు నవ్వి రారాజా! నీవన్నట్లే అగుగాక, యుద్ధమే జరుగుగాక అని చెప్పాడు. దూత మాటలు వినకపోగా అటు రావణుడు, ఇటు దుర్యోధనుడు విముఖత చూపడంతో యుద్ధం జరిగింది. ఫలితం దుష్టులు అంతం అవ్వడం. అందుకే దూత మాటలు వింటే చక్కటి ప్రయోజనం కలుగుతుంది. లేదంటే యుద్ధలే శరణ్యం.

- కనుమ ఎల్లారెడ్డి

ఆధ్యాత్మికం

# అందంలో నల్ల ఉప్ప



చర్మ సౌందర్యాన్ని పెంచే గుణాలు నల్ల ఉప్పులు బోలెడు.. అవేటంటే..

◗ నల్ల ఉప్పు చర్మాన్ని సూక్ష్మక్రిముల నుంచి, ఇన్‌ఫెక్షన్ల నుంచి కాపాడుతుంది. శిరోజాలకు నల్ల ఉప్పును పట్టిస్తే నల్లగా నిగ నిగలాడుతాయి. ఆరోగ్యంగా ఉంటాయి.

◗ పాదాల దగ్గరి చర్మం పగుళ్ల ఏర్పడి ఇన్‌ఫెక్షన్ బారిన పడ్డతాయి. దాంతో పాదాలు బాగా నొప్పి పెడుతుంటాయి. అలాంటప్పుడు సగం బకెట్ నీళ్లలో కాస్త నల్ల ఉప్పువేసి ఆ నీటిలో పాదాలను పదేహేను నిమిషాలు ఉంచాలి. తరువాత పాదాలను బయటకు తీసి సున్నితంగా స్క్రబ్ చేయాలి. ఇలా చేయడం వల్ల పాదాలు సాంత్వన పొందుతాయి.

◗. నల్ల ఉప్పు సహజసిద్ధమైన స్క్రబ్బర్, శీతాకాలంలో కొద్ది నల్ల ఉప్పును చర్మంపై సున్నితంగా రుద్ది నీటితో శుభ్రం చేసుకుంటే మొటిమలు, బ్లాక్‌హెడ్స్ రావడం, చర్మం పొడి బారడం వంటి సమస్యలు తలెత్తవు.

◗ చుండ్రు సమస్యకు నల్ల ఉప్పు బాగా పనిచేస్తుంది. జుట్టుకు నల్ల ఉప్పు రుద్దుకుని పది నిమిషాలయ్యాక కడుక్కుంటే చుండ్రు తగ్గిపోతుంది. ❑

# వానల్లో బ్యాగులు జాగ్రత్త !

దుస్తులకన్నా బ్యాగులను ప్రాణంగా చూసుకునే అమ్మాయిలెందరో! ఖరీదు ఎక్కువైనా దాచుకొని మరీ కొంటుంటారు. వాటిల్లో లెదర్‌వే ఎక్కువ మంది ఎంపిక. అసలే వానాకాలం తడిస్తే పాడ్వకపోవు? ఎక్కువ కాలం మన్నాలంటే ఒకిన జాగ్రత్తలు తప్పనిసరి.

**తడిస్తే..** లెదర్‌బ్యాగు తడిస్తే వెంటనే తుడవాలి. లేదంటే వాటిపై ఫుగస్ చేరి త్వరగా పాడవుతుంది. బయటి కాదు. .లోపలా తడిపోయేలా ఊసుకోవాలి. అప్పుడే ఎక్కువ కాలం మన్నుతుంది. న్యూస్‌పేపర్లు ఉడలుగా చుట్టి పెట్టుంచి, తొలగించినా తేమంతా పోతుంది.

**ప్రతిసారి..** కళ్లకు కనిపిస్తేనే కాదు. కనిపించకుండానూ దుమ్ము చేరుతుంది. దానికి తేమ కూడా తోడైతే బ్యాంగులు ఇంకా త్వరగా పాడవుతాయి. కాబట్టి బయటకు వెళ్లొచ్చిన ప్రతిసారి మెత్తటి వస్త్రం లేదా బ్రస్‌తో బ్యాగును శుభ్రపరచడం తప్పని సరి.

**వేడికి దూరంగా ..** తేమ చేటు అని ఎండరాగానే బయట పెట్టేస్తున్నారా? త్వర అరతాయని హెయిర్ డ్రయ్యర్ సాయం తీసుకుంటున్నారా? రెండూ ప్రమాదమే వీటి వేడి లెదర్ సహజత్వాన్ని కొల్పోయేలా చేస్తాయి. మన్నిక కూఆ తుగ్గతుంది. ఒకవేళ తప్పనిసరి అయితే హెయిర్ డ్రయ్యర్‌ని కూల్ మోడ్‌లో పెట్టి, దూరంగా ఉంచి ఆరబెట్టండి. లేదూ టేబుల్ ఫ్యాన్ ముందు ఉంచినా సరే.



**పాలిష్..** బయటికి వెళ్లే ముందు పాలిష్ చేయండి. వెజిటబుల్ ఆయిల్, వ్యాక్స్ ఉన్న రకాలు ఎంచుకుంటే మేలు ఇవి లెదర్‌ను మెరిసేలా చేయడమే కాదు. వాన నీరు బ్యాగుపై నిలవకుండానూ చూస్తాయి.

**మాయిశ్చరైజ్ చేయాలి..** చర్మం మాదిరిగానే లెదర్ వస్తువులను కూడా మాయిశ్చరైజ్ చేయాలి. ఇందుకు సహజసిద్ధ నూనెలు, క్రీములు, లెదర్ వ్యాక్స్‌లు ఉత్తమ ఎంపిక. శుభ్రం చేశాక భద్రపరిచే ముందు వీటిలో నచ్చినదాన్ని బ్యాగుపై పలుచని పూతలా వేస్తే సరిపోతుంది. ఇవి మెరిసేలా చేస్తూనే పాడవకుండా కాపాడతాయి. అలాగే ఈ బ్యాగులను నేరుగా అలమరాలో పెట్టేయొద్దు. కాటన్ వస్త్రంలో చుట్టి గానీ, క్లాత్ బ్యాగులో ఉంచిగానీ భద్రపరచాలి. ❑

# ఒప్పోకు సుప్రీం ఝలక్!

**న్యూఢిల్లీ, ఆగస్టు 4:** పేటెంట్ ఉల్లంఘన కేసులో చైనాకు చెందిన ప్రముఖ మొబైల్ తయారీ కంపెనీ ఒప్పోకు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. నోకియా దాఖలుచేసిన ఈ కేసులో గతంలో ఢిల్లీ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను సమర్థించింది. దేశీయంగా జరిపిన విక్రయాల ద్వారా వచ్చిన మొత్తంలో 23 శాతం నగదును డిపాజిట్ చేయాలని ఆదేశించింది. ఢిల్లీ కోర్టు ఆదేశాలు పాటించేందుకు ఒప్పోకు మూడు వారాలు గడువు ఇచ్చింది. పది రోజుల్లో అఫిడవిట్ దాఖలు చేయాలని సూచించింది. నోకియా పేటెంట్ టెక్నాలజీని వినియోగించుకునేందుకు ఒప్పో ఆ సంస్థతో 2018లో మూడేళ్ల ఒప్పందం కుదుర్చుకుంది. అయితే 5జి డివైజులకు టెక్నాలజీని వాడుకునేందుకు అనుమతి లేదు. దీనికి తోడు ఒప్పందం గడువు ముగిశాక కూడా టెక్నాలజీని ఒప్పో వినియోగించుకుందని నోకియా పేర్కొంది. ఇలా దాదాపు 7 కోట్ల డివైజులను దేశీయంగా విక్రయించినా, ఆ సంస్థ ఒక్క రూపాయి కూడా




తమకు రాయల్టీ రూపంలో చెల్లించలేదని పేర్కొంది. ఇదే విషయమై ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దేశీయంగా జరిపిన విక్రయాల ద్వారా వచ్చిన 23శాతం మొత్తాన్ని డిపాజిట్ చేయాలని కోర్టు ఒప్పోనుఆదేశించింది. దీనిపై ఒప్పో సుప్రీంకోర్టును ఆశ్రయించింది. నోకియా పేర్కొంటున్న మూడు పేటెంట్లలో రెండు పేటెంట్లు వేరే జురిడిక్షన్లలో రిజెక్ట్ అయ్యాయని పేర్కొంది. అయితే తమ టెక్నాలజీ ఆధారంగానే హార్డ్‌వేర్ ప్రొడక్షన్ చేపట్టిందంటూ నోకియా పేర్కొని ఒప్పో వాదనలను తిప్పికొట్టింది. ఇప్పటికే ఐటి శాఖ, డిఆర్ఐ పరిశీలనలో ఉన్న ఒప్పో సంస్థ సొమ్ము డిపాజిట్ చేయడం ముఖ్యమని అభిప్రాయపడింది. ఈ నేపథ్యంలో ఢిల్లీ హైకోర్టు వాదనలను సమర్థిస్తూ ఒప్పో పిటిషన్‌ను సుప్రీంకోర్టు తోసి పుచ్చింది.

## సహారా డిపాజిటర్లకు నిధులు విడుదల

**న్యూఢిల్లీ, ఆగస్టు 4:** సహారా గ్రూప్‌నకు చెందిన నాలుగు కోపరేటివ్ సొసైటీల్లో ప్రజలు దాచుకున్న సొమ్మును తిరిగి ఇచ్చే ప్రక్రియను కేంద్ర హోంమంత్రి అమిత్ షా శుక్రవారం ప్రారంభించారు. ఈ మేరకు కేంద్రం ఏర్పాటు చేసిన సహారా రిఫండ్ పోర్టల్ లో నమోదు చేసుకున్న వారిలో 112 మంది డిపాజిటర్లకు తొలి విడతలో భాగంగా రూ.10వేలను వారి ఖాతాల్లో జమ చేశారు. ఇప్పటి వరకు ఈ పోర్టల్ ద్వారా 18 లక్షల మంది రిఫండ్ కోసం నమోదు చేసుకున్నారు. సహారాకు చెందిన నాలుగు కోపరేటివ్ సొసైటీల్లో డబ్బు పోగొట్టుకున్న డిపాజిటర్లకు తిరిగి ఆ సొమ్ము ఇవ్వాలని ప్రధాని మోడీ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని ఈ సందర్భంగా అమిత్ షా తెలిపారు. కోపరేటివ్‌ల లక్ష్యాన్ని బలోపేతం చేయాలంటే, వాటిపై ప్రజలకు నమ్మకం కలిగించాలి. రాజ్యాంగం కల్పించిన హక్కుల ప్రకారం దేశ ప్రజలు కష్టపడి సంపాదించి దాచుకున్న సొమ్మును కాపాడడం ప్రభుత్వం బాధ్యత' అని షా పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో డిపాజిటర్లు క్లెయిమ్ చేసిన మొత్తం నగదును పొందుతారని తెలిపారు.




సహారా గ్రూప్ సంస్థ సెబి వద్ద డిపాజిట్ చేసిన రూ.24చ979 కోట్ల నుంచి రూ.5వేల కోట్లను సహారా గ్రూప్ కో-ఆపరేటివ్ సొసైటీస్ డిపాజిటర్లకు చెల్లించడానికిసుప్రీం కోర్టు ఈ యేడాది మార్చిలో అనుమతిచ్చింది. ఆ మొత్తం సెంట్రల్ రిజిస్ట్రార్ ఆఫ్ కోపరేటివ్ ఖాతాలో జమఅయ్యింది. ఈ మొత్తాన్ని రానున్న 9 నెలల్లో 10 కోట్ల మంది ఇన్వెస్టర్లకు తిరిగి చెల్లిస్తామని కేంద్రం అప్పట్లో తెలిపింది. ఇందులో భాగంగా గత నెల 18న అమిత్ షా రిఫండ్ పోర్టల్‌ను ప్రారంభించారు. రూ.10వేల వరకు డిపాజిట్లు చేసిన వారికి తొలుత చెల్లింపులు చేశాక క్రమంగా ఆ మొత్తాన్ని పెంచుకుంటూ వెళతామని అప్పట్లో అమిత్ షా చెప్పారు.

## ఎస్‌బిఐ లాభం రూ.16,884.29 కోట్లు

**ముంబై, ఆగస్టు 4:** ప్రభుత్వ యాజమాన్యంలోని స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా తన మొదటి త్రైమాసిక ఫలితాలను విడుదల చేసింది. ఈ క్రమంలో విశ్లేషకుల అంచనాలకు మించిన పనితీరును కనబరచింది. జూన్ త్రైమాసికంలో స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా రూ.16,884.29 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. గత యేడాది ఇదే త్రైమాసికంలో నమోదైన రూ.6,068.08 కోట్ల లాభం కంటే ఇది 178.24 శాతం అధికం. వరుసగా నాలుగో త్రైమాసికంలో ఇదే రికార్డు నికర లాభం. ఇది మార్కెట్ విశ్లేషకుల అంచనా కంటే అధికం. ఈ క్రమంలో నికర వడ్డీ ఆదాయం రూ.38,905 కోట్లుగా నమోదైంది. గత యేడాది కంటే ఇది 24.71 శాతం అధికం. ఇదే క్రమంలో నికర వడ్డీ మార్జిన్ (ఎన్ఐఎం) గత యేడాది త్రైమాసికంలో 3.23 శాతం నుంచి జూన్ త్రైమాసికంలో 24 బేసిస్ పాయింట్లు పెరిగి 3.47 శాతానికి మెరుగుపడింది. అయితే మార్చి త్రైమాసికంలో ఎన్ఐఎం 3.84 శాతం కంటే 37 బేసిస్ పాయింట్లు తగ్గింది. ఇదే క్రమంలో ఎసెట్ క్వాలిటీ మెరుగుపడింది. స్థూల నిరర్థక ఆస్తుల నిష్పత్తి 2.76 శాతంగా ఉంది. అలాగే ప్రభుత్వ రంగ బ్యాంకు ఈ త్రైమాసికానికి రూ.2,501.31 కోట్ల విలువైన కేటాయింపులు చేసింది. జూన్ 30, 2022 నాటికి రూ.29,00,636 కోట్లతో పోలిస్తే స్థూల అడ్వాన్సులు 13.90శాతం పెరిగి రూ.33,03,731 కోట్లకు చేరాయని బ్యాంకు నివేదించింది. అలాగే డిపాజిట్లు 45,31,237 కోట్ల రూపాయల నుంచి 45,31,237 కోట్ల రూపాయలకు పెరిగాయి. క్రెడిట్ ఖర్చు 0.32శాతం ఉండగా, గత యేడాది ఇదే సమయంలో 0.61 శాతంగా నమోదైంది.




## వాణిజ్యం

## చమురు ధరలపై సౌదీ, రష్యా కోతల ఎఫెక్ట్!

**న్యూఢిల్లీ, ఆగస్టు 4:** చమురు ధరలు మరోసారి మంటపుట్టిస్తున్నాయి. అంతర్జాతీయంగా నెలకొంటున్న పరిణామాలలో చమురు ధరలు వరుసగా పెరుగుతున్నాయి. ముఖ్యంగా సౌదీ అరేబియా, రష్యా విధిస్తున్న సరఫరా కోతలతో భారత్ సహా పలు దేశాల్లో చమురు ధరలు పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే అంతర్జాతీయ మార్కెట్లో చమురు ధరలు 2శాతం మేర పెరిగాయి. ఇదే పరిస్థితి కొనసాగితే చమురు మంట ప్రభావం భారత్‌పైనా తీవ్రంగా పడే పరిస్థితులు కనిపిస్తున్నాయి. వచ్చే నెల వరకూ చమురు సరఫరాలోకోతలు విధించాలని సౌదీ అరేబియా, రష్యా తీసుకుంటున్న నిర్ణయాలతో అంతర్జాతీయంగా వీటి ధరలు మండిపోతున్నాయి. ప్రస్తుతానికి సెప్టెంబరు వరకూ చమురు సరఫరా ఆంక్షలు కొనసాగించాలని ఇరు దేశాలు భావిస్తున్నాయి. అయితే ఆ తర్వాత కూడా ఇదే పరిస్థితి కొనసాగవచ్చని అంతర్జాతీయంగా పలు దేశాలు భావిస్తున్నాయి. దీంతో భారత్‌పైనా ఈ ప్రభావం పడేలా కనిపిస్తోంది. తాజాగా ఫ్యూచర్స్ మార్కెట్లో బ్యారెల్ క్రూడాయిల్ ధర 1.94 డాలర్లు పెరిగింది. యుఎస్ వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్ క్రూడాయిల్ ధర 2.06 డాలర్లు పెరిగింది. అయితే చివరికి 81.55 డాలర్ల వద్ద స్థిరపడింది. ఇటీవల పెద్దగా ధరల్లో మార్పు లేక పోవడం వల్ల బ్రెంట్ చారిత్రాత్మక లేదా వాస్తవమైన 30 రోజుల క్లోజ్-టు-క్లోజ్ ఫ్యూచర్స్




అస్థిరత ఫిబ్రవరి 2022 నాటి కనిష్ట స్థాయికి మరింత తగ్గించింది. ఇతర చమురు మార్కెట్లలో యుఎస్ డీజిల్ ఫ్యూచర్‌లు జనవరి 2023 నుంచి అత్యధికంగా 2శాతం పెరిగాయి. సౌదీ అరేబియా సెప్టెంబరు వరకూ రోజుకు ఒక మిలియన్ బ్యారెల్స్ స్వచ్ఛంద చమురు ఉత్పత్తి కోతను పొడిగించనున్నట్లు తెలిపింది. దానిని అంతకు మించి పొడిగించవచ్చు లేదా కొనసాగించవచ్చని తెలుస్తోంది. సెప్టెంబరులో సౌదీ ఉత్పత్తి సుమారు 9 మిలియన్ బిపిడి ఉంటుందని అంచనా వేస్తున్నారు. మరోవైపు సెప్టెంబర్‌లో రష్యా చమురు ఎగుమతులను 3,00,000పిడి తగ్గించనున్నట్లు ఉప ప్రధాని అలెగ్జాండర్ నోవాక్ వెల్లడించారు. అయితే సౌదీ, రష్యా ఇలాగే తమ చమురు సరఫరాల్లో కోతలు విధిస్తూ పోతే మాత్రం భారత్‌పై ఈ ప్రభావం తీవ్రంగా పడుతుందని అంచనా వేస్తున్నారు. అసలే వచ్చే యేడాది ఎన్నికలు ఉన్న నేపథ్యంలో చమురు ధరలు పెరిగితే మాత్రం కేంద్రంలో అధికార బిజెపితో పాటు రాష్ట్రాల్లోనూ అధికార పార్టీలపై ఒత్తిడి అంతకంతకూ పెరిగే అవకాశముంది.

## సుప్రీంలో రాణా కపూర్‌కు చుక్కెదురు

**న్యూఢిల్లీ, ఆగస్టు 4:** మనీలాండరింగ్ కేసులో అరెస్టైన ఎస్ బ్యాంకు సహ-వ్యవస్థాపకుడు రాణా కపూర్‌కు సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. ఆయన దాఖలుచేసిన బెయిల్ పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం కొట్టేసింది. దీంతో ఆయన తన బెయిల్ పిటిషన్‌ను సుప్రీంకోర్టు నుంచి ఉపసంహరించుకున్నారు. అంతకుముందు రాణా కపూర్ బెయిల్ పిటిషన్ విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ కేసు ఆర్థిక వ్యవస్థ మొత్తాన్ని కుదిపేసిందని న్యాయస్థానం పేర్కొంది. ఎస్ బ్యాంకు ఎటి1 బాండ్లను రిటైల్ ఇన్వెస్టర్లకు తప్పుగా విక్రయించిన కేసుకు సంబంధించి రూ.2.2 కోట్లు చెల్లించాలని గత నెలలో రాణా కపూర్‌ను సెబి ఆదేశించింది. ఆగస్టు 8లోపు ఈ మొత్తాన్ని చెల్లించని పక్షంలో ఆయనకు చెందిన స్థిర, చరాస్తుల ద్వారా ఆ మొత్తాన్ని రికవరీ చేస్తామని హెచ్చరించింది. డిహెచ్ఎఫ్ఎల్ మనీలాండరింగ్ కేసులో మార్చి 2020 నుంచి రాణా కపూర్ జైలులో ఉన్నారు. 2020లో హౌసింగ్ డెవలప్‌మెంట్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ ప్రమోటర్లు రాకేష్ వాధ్వన్, ఆయన కుమారుడు సారంగ్‌లకు జారీచేసిన రూ.900 కోట్ల రుణాలకు సంబంధించి అక్రమాలకు పాల్పడ్డారనే ఆరోపణలతో రాణా కపూర్‌ను ఈడీ అరెస్టు చేసింది. అనంతరం పలు మనీ లాండరింగ్‌కు సంబంధించిన పలు కేసులు ఆయనపై నమోదయ్యాయి.

## తండ్రిని మించిన తనయ ఇషా అంబానీ

**ముంబై, ఆగస్టు 4:** తండ్రికి తగ్గ తనయగా ఇషా అంబానీ సంచనాలు సృష్టిస్తోంది. పగ్గాలు చేపట్టిన తక్కువ కాలంలోనే రిలయన్స్ రిటైల్ వ్యాపారాన్ని శరవేగంగా ముందుకు తీసుకెళుతూ అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. దిగ్గజ వ్యాపారవేత్త ముఖేష్ అంబానీ తన వారసులకు కంపెనీల బాధ్యతలను అప్పగించిన విషయం విదితమే. ఈ క్రమంలో ముఖేష్ అంబానీ, ఇషా అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ రిటైల్ విలువను రూ.9,26,055 కోట్లుగా నివేదిక అంచనా వేసింది. ఇషా అంబానీ నడిపిస్తున్న రిలయన్స్ రిటైల్ విలువ రిలయన్స్ ఆయిల్ టు కెమికల్స్ వ్యాపారం రూ.4,71,295 కోట్ల కంటే విలువైనదని కూడా ఆ నివేదిక వెల్లడించింది. రిలయన్స్ రిటైల్‌లో కొత్త భాగస్వామ్యాలు, విస్తరణ విషయంలో అంబానీలు దూకుడుగా ముందుకు సాగుతున్నారు. కొన్నినెలలుగా రిలయన్స్ ఇండస్ట్రీస్ రిటైల్ విభాగం ఆఫ్‌లైన్‌స్టోర్లు, జియోమార్ట్,కొత్త కామర్స్ ప్లాట్‌ఫారమ్‌లపై భారీగా పెట్టుబడి పెట్టింది. రిలయన్స్ ఎబిటా భారీగా పెరుగుదలకు డిజిటల్ రిటైల్, న్యూ ఎనర్జీ వల్ల జరిగినట్లు బ్రోకరేజ్ వెల్లడించింది. 2027 నాటికి రిలయన్స్ రిటైల్ వ్యయం రూ.18,900 కోట్లకు చేరుకుంటుందని, ఇది రిలయన్స్ ఇండస్ట్రీస్ మొత్తం మూలధన వ్యయంలో 19శాతం వాటాను కలిగి ఉంటుందని కూడా అంచనా వేసింది. రిలయన్స్ రిటైల్‌తో పాటు కంపెనీ ఇ-కామర్స్ సెగ్మెంట్ అయిన జియోమార్ట్ ప్లాట్‌ఫారమ్‌లను 77 బిలియన్ డాలర్లు, వర్ధమాన పునరుత్పాదక ఇంధన వ్యాపారం 17 బిలియన్ డాలర్లుగా విలువ కట్టింది. ఆగస్టు 2022లో రిలయన్స్ రిటైల్ కొత్త లీడర్‌గా వారసురాలు ఇషా అంబానీని ముఖేష్ అంబానీ నియమించారు.

## మూడు రోజుల నష్టాలకు బ్రేక్

**ముంబై, ఆగస్టు 4:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం లాభాల్లో ముగిసాయి. దీంతో మూడు రోజుల నష్టాలకు బ్రేక్ పడింది. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాలతో శుక్రవారం సెన్సెక్స్ 65,453.55 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. లాభాల పరంపర రోజంతా కొనసాగిం ది. ఇంట్రాడేలో 65,799.27 వద్ద గరిష్టానికి చేరిన సెన్సెక్స్, చివరికి 480.57 పాయింట్లు లాభపడి 65,721.25 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ 135.35 పాయింట్లు పెరిగి 19,517 పాయింట్ల వద్ద నిలిచింది. ఇండస్ ఇండ్ బ్యాంకు, టెక్ మహీంద్రా, విప్రో, భారతీ ఎయిర్‌టెల్, హెచ్‌సిఎల్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఎస్‌బిఐ, ఎన్టీపిసి, మారుతి సుజుకి, టాటా మోటార్స్, బజాజ్ ఫిన్‌సర్వ్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.




E-book today at www.marutisuzuki.com or visit your nearest Maruti Suzuki dealership. | Maruti Suzuki vehicles are now available under CSD & CPC* | For bulk order, mail at: nishant.vijayvergia@maruti.co.in.

AUTHORISED DEALERS: TELANGANA STATE: ADARSHA: (KARIMNAGAR) CALL: 9133308022, (WARANGAL) CALL: 7799790501. VARUN: (NIZAMBAD) CALL: 8462236236, (KARIMNAGAR) CALL: 0878- 2950555. PAVAN: (NALGONDA) CALL: 8790902131. SRI JAYARAMA: (MEHABUBNAGAR) CALL: 8096998841. WIN MOTORS: (WARANGAL) CALL: 8688828002. E-OUTLETS: ADARSHA: (MANCHERIAL) CALL: 8886006633, (NIRMAL) CALL: 9133307720, (JAGITYAL) CALL: 8886776633, (GODAVARIKHANI) CALL: 8886556633, (ADILABAD) CALL: 7799784536, (JANGAON) CALL: 8886256633, (SIDDIPET) CALL: 9581656633. VARUN: (KAMAREDDY) CALL: 9966111132, (ARMUR) CALL: 9052022990, (KOTTAGUDEM) CALL: 9885260333. PAVAN: (MIRYALAGUDA) CALL: 8790902154, (KODADA) CALL: 8790902135. SRI JAYARAMA: (SHADNAGAR) CALL: 8096998841, (WANAPARTHY) CALL: 8096998841. MITHRA AUTO: (KHAMMAM) CALL: 8886063524. SAI SERVICE: (ZAHEERABAD) CALL: 7331168888. HYDERABAD: ADARSHA: (ATTAPUR) CALL: 8897973366, (KARMANGHAT) CALL: 8297576633. KALYANI MOTORS: (NACHARAM) CALL: 9100102157, (LB NAGAR) CALL: 9100102157. GEM MOTORS: (KONDAPUR) CALL: 9272506060. ACER: (TIRUMALGIRI) CALL: 9154073240. AUTOFIN: (BOWENPALLY) CALL: 040-67292222. JAYABHERI: (GACHIBOWLI) CALL: 8100823456. PAVAN: (SERILINGAMPALLY) CALL: 7093711199. VARUN: (BEGUMPET) CALL: 040-44607676, (BANJARA HILLS) CALL: 040-44887676, (KUKATPALLY) CALL: 040-44587676, (VANASTHALIPURAM) CALL: 040-24029979, (GACHIBOWLI) CALL: 040-49497676. RKS: (SOMAJIGUDA) CALL: 9848898488, (MALAKPET) CALL: 9848898488, (SECUNDERABAD) CALL: 9848898488, (KUSHAIGUDA) CALL: 9848898488. MITHRA: (HIMAYATHNAGAR) CALL: 040-27634444, (MEHDIPATNAM) CALL: 7799884949. SAI SERVICE: (ERRAGADDA) CALL: 7331168888, (MIYAPUR) CALL: 7331168888. E-OUTLETS: SAI SERVICE: (SANGAREDDY) CALL: 7331168888. ADARSHA: (SIDDIPET) CALL: 9581656633. VARUN: (MEDAK) CALL: 9703656111. AUTOFIN: (MEDCHAL) CALL: 8885040034. PAVAN: (IBRAHIMPATNAM) CALL: 7093711199.

**Offer includes consumer offer, retail support, exchange offer, and ISL/ Corporate offer (wherever applicable) on WagonR (Petrol & AGS 1.0L & 1.2L- all variants). **Terms & Conditions apply. The terms and conditions are subject to change without any prior notice. Creative Visualization. *Accessories and features shown in the pictures may not be a part of the standard equipment and may vary according to the variant. Images used are for illustration purposes only. Colors shown may vary from actual body colors due to printing on paper. #As certified by Test Agency Under Rule 115 (G) of CMVR 1989. ^1.0L VXI AGS Petrol Variants. All offers are brought to you by Maruti Suzuki dealers only. Offers may vary from variant to variant. All offers shown are valid for limited period & for limited stock only. Black Glass Shade on the vehicle is due to the lighting effect. For more details, please contact your nearest ARENA dealership. Maruti Suzuki India Limited reserves the right to discontinue offers without notice. Above offer is valid till 31st August 2023.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.